

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 10 జనవరి 2019 | హైదరాబాద్
సంపుటి 12 | సంచిక 72
| పేజీలు 12+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం


శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : చవితి మ.2.03 నక్షత్రం. శతభిషం తె.3.07 వర్జ్యం ఉ.8.33 నుంచి 10.19 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.44

ఇది ఆరంభమే

జిత్తులమారి చంద్రబాబుతో యుద్ధమే

ప్రజా సంకల్ప యాత్ర ముగిసినా, పోరాటం కొనసాగిస్తా

- మరి మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి
- పేదవాడి కష్టాన్ని కళ్లారా చూసా
- 14 నెలలు వారితో కలసినడిచా
- అన్ని సమస్యలూ పరిష్కరించే బాధ్యత నాది
- అవినీతిలో కూరుకుపోయిన బాబు సర్కారు
- పాదయాత్ర ముగింపు సభలో వైసిపి అధినేత వైఎస్ జగన్



ప్రజా సంకల్పయాత్ర నేటితో ముగిసింది. కానీ ఇకపోరాటం కొనసాగిస్తామని , మరో మూడు నెలల్లో ఎన్ని కలురాబోతున్నాయని, జుత్తులు మారి చంద్రబాబును ఎదుర్కొంనేందుకు మీ సహకారం అవసరం, నారా రాక్షసుడ్ని తరిమికొడదామని ప్రతిపక్ష నాయకుడు , వైకాపా అధినేత వై.యస్ .జగన్మోహన్‌రెడ్డి భావోద్వేగంగా మాట్లాడారు. బుధవారం ఇచ్ఛాపురంలో ప్రజా సంకల్పయ్రాత్ర ముగింపు కార్య క్రమంలో పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు.



(సూర్యబ్యూరో శ్రీకాకుళం): పేదవాడ్ని ఈ 14 నెలలు కళ్ళారా చూసానని , వారితో కలిసి నడిచానని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల్లో చంద్రబాబు బినామీ కాంట్రాక్టర్లు ఉన్నారన్నారు. కమీషన్‌లతోనే చంద్రబాబు కాలక్షేపం చేస్తూ పాలన చేస్తున్నారన్నారు. తనకు డబ్బు అంటే వ్యామోహం లేదన్నారు. నా ఆలోచనంతా ఒక్కటేనని ఒక్కసారి అధికారంలోకి వస్తే 30 సంవ త్సరాలుపాటు ప్రజలకు మంచి చేయడమే తన అభిమతమన్నారు. నవరత్నాల ఉన్న గ్రామాల్లో మంచి జరుగుతుందన్నారు. 3600 కిలోమీటర్లు 14 నెలల్లో చేసానని అన్ని సమస్యలు తనకు తెలుసునన్నారు. ఈ పర్యటనల వల్ల తనకెంతో అవగాహన పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇన్ని వేల కిలోమీటర్ల పాదయాత్రలో.. ప్రజల గుండె చప్పుడును.. నా గుండె చప్పుడుగా మార్చుకున్నానన్నారు. నడిచింది నేనైనా

మిగతా 6లో

అగ్ర పేదల రిజర్వేషన్‌కు రాజ్యసభలోనూ

ఆమోద ముద్ర

అనుకూలం-161, వ్యతిరేకం-7

- కోటా బిల్లుపై పెద్దల సభలో వాడి వేడి చర్చ
- ప్రతిపక్షాల అభ్యంతరం
- 95 శాతం మందికి ప్రయోజనం : బీజేపీ



న్యూఢిల్లీ : అగ్ర వర్ణాలలోని పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించే 124వ రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలియజేసింది. దీనితో ఈ బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర లభించినట్లు అయింది. లోక్‌సభ మంగళవారం బిల్లును ఆమోదించిన విషయం విదితమే. ఇబిసి బిల్లుపై బుధవారం రాజ్య సభలో సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ డివిజన్ పద్ధతిలో వోటింగ్ నిర్వహించారు. ఇబిసి బిల్లుకు అనుకూలంగా 149 మంది సభ్యులు, వ్యతిరేకంగా ఏడుగురు సభ్యులు వోటు వేశారు. బిల్లను సెలెక్ట్ కమిటీకి పంపాలన్న సవరణ ప్రతిపాదనకు అనుకూలంగా 18 మంది సభ్యులు, వ్యతిరేకంగా 155 మంది సభ్యులు వోటు వేశారు. బిల్లుకు ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు అన్నీ వీగిపోయాయి. అంతకు ముందు మాట్లాడిన కేంద్ర సామాజిక, న్యాయ శాఖ మంత్రి థావర్ చంద్ గెహ్లాట్ ఇబిసిలకు న్యాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రధాని బిల్లు తెస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన వారి చేయూతకు ఇంత కన్నా మంచి ఉపాయమేమైనా

మిగతా 6లో

అసత్య ప్రచారం

- 10 శాతం అగ్రవర్ణ పేదల రిజర్వేషన్‌ను కాదనగలరా?
- అవాస్తవాలు ఎందుకు చెబుతున్నారు
- పేదల సంక్షేమమే ఎన్‌డిఏ లక్ష్యం
- ప్రధాని నరేంద్ర మోడీ



6లో

31 నుంచి బడ్జెట్ సమావేశాలు

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 13 వరకు సమావేశాలు
- కేబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం
- ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్
- బడ్జెట్ సమావేశాలకు అందరూ సహకరించాలి
- కోరిన సుమిత్రా మహాజన్



వివరాలు 6లో



సోనియా, రాహుల్‌కు ఐటీ నోటీసులు

- 2011-12 ఆర్థిక సంవత్సరంలో ఆదాయాన్ని తక్కువ చేసి చూపించారు
- ఇద్దరూ కలసి జరిమానా సహా రూ. 100 కోట్లు చెల్లించాలి
- ఉద్దేశపూర్వకంగానే పన్ను ఎగవేశారు
- ఆరోపించిన ఆదాయపు పన్ను శాఖ
- ఇంకా స్పందించని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ

వివరాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

రఫేల్ డీల్‌కు

మిషెల్ అడ్డు



- రఫేల్ ప్రత్యర్థి కంపెనీకి క్రిస్టియన్ మిషెల్ లాబీయింగ్
- తెలిసి కూడా స్వలాభం చూసుకున్న కాంగ్రెస్
- ఆరోపించిన ప్రధాని నరేంద్ర మోడీ

ముంబయి : కాపలాదారు చీకట్లో అయినా సరే తప్పు చేసేవారిని పట్టుకోగలడని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. బుధవారం ఆయన సోలాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందంలో కుంభకోణం జరిగినట్లు ఆరోపిస్తున్న కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. అవినీతిని తుద ముట్టించే కార్యక్రమం చేపట్టిన కాపలాదారును ఎవరూ కొనలేరని, బెదరించలేరని హెచ్చరించారు. అటువంటి ప్రయత్నాలు ఎన్ని జరిగినప్పటికీ కాపలాదారు తన పనిని అవిశ్రాంతంగా నిర్వహిస్తారని చెప్పారు. అగస్టా

మిగతా 6లో

ఎమ్మెల్యేలకు సవాల్

- 'పంచాయతీ'పై ఉత్కంఠ
- రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మకం
- పార్టీ రహిత ఎన్నికలైనప్పటికీ
- పార్టీల మద్దతుతోనే బరిలోకి
- దూకుడుగా అధికార టీఆర్ఎస్ పార్టీ
- భారీ ఎత్తున బరిలోకి అధికార పార్టీ మద్దతుదారులు
- టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సవాల్
- పంచాయతీల్లో సత్తా చాటేందుకు కాంగ్రెస్ నిర్ణయం





హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధిః గ్రామ సంగ్రామం అన్ని పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. పంచాయితీ ఎన్నికలు పార్టీ రహితమయినప్పటికీ అన్ని పార్టీల మద్దతుతోనే సర్పంచ్ నుంచి వార్డుసభ్యుల వరకు రంగంలోకి దిగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి పట్టుమని నెలరోజులు గడువకముందే పంచాయితీ పోరు రావడంతో అన్ని పార్టీలు తమ సత్తా చాటేం దుకు నిర్ణయించుకున్నాయి. అందుకుగాను ధీటైన మద్దతుదారులను పంచాయితీ ఎన్నికల్లో దింపుతున్నారు. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో విజయఢంకా మోగించిన టీఆర్ఎస్‌పార్టీకి పంచాయితీ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారింది. పంచాయితీలన్నింటిని కైవసం చే సుకునేందుకు పావులు కదుపుతున్నది. ముఖ్యంగా ఇటీవల ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికి

మిగతా 6లో

అంతే ఇంతే



ఓటర్ల నమోదుకు 9 లక్షల దరఖాస్తులు



- గత నెల 26 నుంచి నమోదుకు శ్రీకారం
- 25 వరకు నమోదుకు అవకాశం
- గత ఎన్నికల్లో తొలగించబడిన వారంతా నమోదు చేసుకునేందుకు అవకాశం
- 18 సంవత్సరాలు దాటిన యువత నమోదు చేసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల గల్లంతు అయిన విషయంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో రాష్ట్రంలో ఓట్ల నమోదుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. గత నెల 26 నుంచి ఓటరు నమోదు ప్రారంభమైందని ఎన్నికల అధికారి రజత్‌కుమార్ చెప్పారు. మొత్తం 9 లక్షల 15 వేల దరఖాస్తులు వచ్చాయని, ఫిబ్రవరి 22న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామన్నారు. 95 శాతం అనర్హుల ఓట్లను తొలగించామని, ఓటు గల్లంతైనవారి కోసం స్పెషల్ టీమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏదైనా గుర్తింపు కార్డుతో ఓటు వేయవచ్చని రజత్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ఏటా జనవరి 1వ తేదీతో కొత్త ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం 10వేల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. జనవరి 25 వరకు ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందు కు సహకరించాలని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరినట్లు తెలిపారు. తొలి దశ పంచాయతీ ఎన్నికలు జరిగే చోట్లలో 23న ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) ఓటర్ల జాబితాతో అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులతో పాటు ము సాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారని వెల్లడించారు. ఓటర్ల నమోదు కార్యక్రమం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొం దించేందుకు కృషి చేయాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. 18-19 ఏళ్ల వయస్సున్న యువతీ యువకులతో పాటు మహిళలు, వికలాంగులు, పట్టణ ఓటర్లు, ట్రాన్స్‌జెండర్లు ఓటరు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధి లోని నియోజక వర్గాల్లో పెద్ద ఎత్తున ఓట్లు గల్లంతయ్యాయని విమర్శలొచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు

మిగతా 6లో

డిఫెన్స్‌లో పడ్డ మోడీ

- బ్యాక్ ఫుట్‌తో ఆడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ
- యువత ముందుకు వచ్చి సిక్సర్లతో సమాధానం చెప్పాలి
- క్రికెట్ పరిభాషలో విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ



జైపూర్ : నరేంద్ర మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ క్రికెట్ పరిభాషలో నిప్పులు చెరిగారు. జైపూర్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ బ్యాక్‌ఫుట్‌లో ఆడుతున్నారని విమర్శించారు. రైతులు, యువత ముందుకు వచ్చి సిక్సర్లు బాదాలని రాహుల్ పిలుపు ఇచ్చారు. రైతులకు వ్యవసాయ క్షేత్రం వద్దే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి వారి టమోటాలు, బంగాళాదుంపలను ఎగుమతి చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. భారత రైతులు ప్రపంచమంతటికీ ఆహారం సరఫరా చేస్తారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తాము కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగానే దేశవ్యాప్తంగా రైతు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రుణాల మాఫీ రైతులకు ఉపశమనం కలిగిస్తుందని, అయితే ఇది ఒక్కటే తుది పరిష్కారం కాదని అన్నారు.

కాంగ్రెస్ అన్యాయం చేస్తుంటే టీడీపీ సహకరిస్తోంది : జీవీఎల్ ఆగ్రహం



విజయవాడ, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల్లోని నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలన్న గొప్ప ఉద్దేశంతో ఈబీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిందని బీజేపీ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు తెలిపారు. అయితే ఈ బిల్లును అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు రాజ్యసభలో ఆందోళనలు చేస్తున్నాయని మండిపడ్డారు. పేదలకు లబ్ధి చేరకుండా ఉండేందుకు కాంగ్రెస్, టీడీపీ సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి గొడవ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల పేదలకు అన్యాయం చేస్తుంటే, టీడీపీ వారికి సహకరిస్తోందని మండిపడ్డారు. జీవీఎల్ మీడియాతో మాట్లాడారు. అసలు టీడీపీ సభ్యులు సీఎం రమేశ్, తోట విజయలక్ష్మీ, కనకమేడల రవీంద్ర కుమార్ వెల్ లోకి ఎందుకు వెళ్లారని జీవీఎల్ ప్రశ్నించారు. కాపులు, రెడ్లు, వైశ్యులు, బ్రాహ్మణ వర్గాల్లోని పేద విద్యార్థులకు, ఉద్యోగార్థులకు అవకాశాలు ఇవ్వాల్సి వచ్చేసరికి అడ్డుపడుతూ, కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు ఇస్తోందని విమర్శించారు. కాపులకు రిజర్వేషన్ విషయంలో టీడీపీకి చిత్తశుద్ధి లేదని అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. పేదల నోరు కొట్టవద్దని కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ముగింపు సంబరాలు

- జిల్లాలలో వైసీపీ నేతల పలు కార్యక్రమాలు • మోగిన గుడి గంటలు...పగిలిన వేల టెంకాయలు
- పలు జిల్లాలలో భారీ ర్యాలీలు • అంబరాన్నంటిన ప్రజా సంకల్పయాత్ర ముగింపు సంబరాలు

(ఏపీ–పొలిటికల్ బ్యూరో) : సుదీర్ఘ పాదయాత్ర, ప్రతి ఒక్కరితో మమేకమవుతూ వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర బుధవారంనాడు ముగియడంతో ఆ పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున్న సంబరాలు నిర్వహించారు. భారీ కేక్‌లు, సంఘీభావ ర్యాలీలతో జిల్లాలలో సంబరాలు నెలకొన్నాయి. వచ్చేది తమ ప్రభుత్వమేనన్న ధీమాను వైసీపీ శ్రేణులు ఈ సందర్భంగా వ్యక్తంచేశారు. తమ అధినేత వై.ఎస్.జగన్ పాదయాత్ర దిగ్విజయంగా ముగియడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు దేవాలయాలకు వెళ్లి తమ మొక్కులు తీర్చుకొన్నారు. మొక్కుల ప్రకారం ప్రతి నియోజకవర్గంలో వందల నుంచి వేల టెంకాయల సమర్పించుకొన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా బుధవారంనాడు వైసీపీ శ్రేణుల్లో సంబరాలలో మునిగి తేలారు.

తిరుపతి : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయవంతమైన సందర్భంగా యువజన విభాగం నేత భూమన అభినయ రెడ్డి నేతృత్వంలో తిరుపతిలోని అలిపిరి వద్ద పార్టీ శ్రేణులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కుసుమ కుమారి పాల్గొన్నారు.

కర్నూలు: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ముగింపు నేపథ్యంలో వైసీపీ నాయకులు ఆనందోత్సవాలు జరుపుకొన్నారు. వైఎస్ సర్కిల్లో దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంకల్పయాత్ర ముగింపు ఉత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరువుకున్నారు.

అనంతపురం: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా వైసీపీ శ్రేణులు రాయదుర్గం మండలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుంచి ఉడేగొళం మధ్యనేశ్వర స్వామి దేవాలయం వరకు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రరెడ్డి తనయుడు కాపు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూడేరు మండలం పి. నాగిరెడ్డిపల్లిలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. విడపనకల్లు మండలం డోనేకల్లులో ఈ పార్టీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

చిత్తూరు: ప్రజాసంకల్ప పాదయాత్ర ముగింపు సందర్భంగా వైసీపీ నేతలు, ఇతర కార్యకర్తలు గాంధీ సర్కిల్‌లో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ప్రజాసంకల్పయాత్ర ముగింపు సందర్భంగా, వైఎస్ జగన్‌కు సంఘీభావం తెలియచేస్తూ పీలేరు, కలికిరి, కలకడ, వైవి పాలెం,గుర్రంకొండ, వాల్మీకి పురం మండలాలలో ఆ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.

కడప: జిల్లాలోని ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర విజయవంతమైన సందర్భంగా సుండుపల్లి జెడ్పీటీసీ హకీం ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర విజయవంతమైన సందర్భంగా రాయచోటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరువుకున్నారు.

అనంతపురం: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా ఎస్ కే యూనివర్సిటీ సమీపంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు, ఆకుతోటపల్లి గ్రామస్థుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 టెంకాయలు కొట్టి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.

నెల్లూరు: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా రూరల్ వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు భారీ కేక్‌ను కట్ చేశారు. మూడు నెలల్లో రాజన్న రాజ్యం రాబోతోందని, జిల్లాలో కచ్చితంగా 10 సీట్లు గెలుస్తామని బొబ్బల శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు నాయుడుపేటలోని శ్రీ పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 101టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

విజయనగరం: ప్రజాసంకల్పయాత్ర ముగింపు సభకు విజయనగరం నుంచి భారీగా జనం తరలి వస్తున్నారు. ప్రజాసంకల్పయాత్ర ముగింపు సభకు నెల్లిమర్ల వైసీపీ సమన్వయకర్త బడుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి భారీగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వస్తున్నారు.

ఇచ్ఛాపురం: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రగా బయలుదేరి లొద్దపట్టి చేరుకున్నారు. అక్కడ వేదపండితులు ఆయనను ఆశీర్వదించారు. వైసీపీ నేతలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. జననేతతో కలిసి నడవటానికి పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు అక్కడకు చేరుకున్నారు. వైఎస్ జగన్ పాదయాత్ర చేస్తున్న దారులన్నీ జనసంద్రంగా మారాయి.



కడప: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర ముగింపు సందర్భంగా కడప జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు సురేష్ బాబు, ఎమ్మెల్యే అంజాద్ బాషా, నగర అధ్యక్షుడు పులి సునీల్ కుమార్‌లు పాల్గొన్నారు.

గుంటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయవంతం అయిన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 3648 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ప్రజాసంకల్పయాత్ర ప్రారంభమైన రోజు పాదయాత్ర విజయవంతం కావాలని స్వామివారికి మొక్కుకున్నారు. పాదయాత్ర విజయవంతం కావడంతో కార్యకర్తలు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కు చెల్లించుకున్నారు.

చిత్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

విశాఖపట్నం: పెందుర్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త అదీప్ రాజ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రజాసంకల్పయాత్ర ముగింపు సభకు కారు ర్యాలీ ద్వారా ఇచ్ఛాపురానికి వెళ్లారు.

ఈబీసీ బిల్లులో కొన్ని సవరణలు చేయాలి



టీఆర్ఎస్ ఎంపీ బండ ప్రకాశ్

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల తీర్మానాలను ఆమోదించాలని టీఆర్ఎస్ ఎంపీ బండా ప్రకాశ్ కేంద్రాన్ని కోరారు. బుధవారం ఆయన రాజ్యసభలో ఈబీసీ బిల్లుపై మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగులో బండ ప్రకాశ్ తమ డిమాండ్లను విన్నవించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం తెలంగాణే అని ఆయన చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈబీసీ స్కాలర్‌షిప్‌లను ఇస్తున్నామని తెలిపారు. ఈబీసీ విద్యార్థులకు 20 లక్షల ఫెల్లోషిప్ కూడా ఇస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలలో ఈబీసీ విద్యార్థులకు కోటా కల్పిస్తున్నామన్నారు. వెనుకబడిన తరుగతుల వారికి 33 రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన గుర్తు చేశారు. వెనుకబడిన తరుగుల కోసం ఇంత వరకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయలేదన్నారు. తెలంగాణలో నామినేటెడ్ పోస్టులకు కూడా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ల కోసం కోటా పాటిస్తున్నామన్నారు. జనాభాకు తగ్గట్లుగా ఇతర వర్గాలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసి పంపినా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈబీసీ బిల్లులో కొన్ని సవరణలు కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

తెలంగాణ పెండింగ్ బిల్లులను అప్రూవ్ చేయాలని ఆయన రాజ్యసభ వేదికగా కేంద్రాన్ని కోరారు. మహిళల బిల్లుపై తీర్మానం చేసి పంపామని, మరి కేంద్రం ఆ బిల్లును ఎందుకు ఆలస్యం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన ఈబీసీ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర సమితి మద్దతు తెలువుతున్నట్లు ఎంపీ ప్రకాశ్ వెల్లడించారు.

ఇలాంటి నాయకుడిని చూడలేదు



సినీ నటుడు భానుచందర్

శ్రీకాకుళం, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సినీ నటుడు భానుచందర్ వైసీపీలో చేరారు. వై.ఎస్.జగన్ పార్టీ కండువా కప్పి భానుచందర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరుగుతున్న ప్రజా సంకల్పయాత్ర ముగింపు ఘట్టంలో పాల్గొన్న భానుచందర్ మాట్లాడుతూ ప్రజల కోసం తపించే వైఎస్ జగన్ లాంటి నాయకుడిని ఇప్పటి వరకు చూడలేదని అన్నారు. జనంతో ఇంతగా కలిసిపోయే నాయకుడు వైఎస్ జగన్ ఒక్కరేనని, ఆయనకు ఎవరూ సాటి రారని పేర్కొన్నారు. 2019 నుంచి మరో 20 సంవత్సరాల పాటు వై.ఎస్.జగనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారంటూ వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కొన్నిరోజుల క్రితమే భానుచందర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. శ్రీకాకుళం జిల్లాలో సాగిన ప్రజాసంకల్పయాత్రలో భాగంగా గతేడాది డిసెంబర్‌లో వైఎస్ జగన్‌ను భానుచందర్ కలిశారు. ఆరోజే తాను పార్టీలో చేరే విషయంపై చర్చించారు.

ప్రభుత్వ వైఫల్యాల వల్లే యాత్ర సక్సెస్



ఇచ్ఛాపురం, మేజర్‌న్యూస్: వైఎస్ జగన్ పాదయాత్ర విజయవంతం కావడానికి ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యమే కారణమని సినీ నటుడు పృథ్వీ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాన్ని ఓటుతో సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మరో నటుడు కృష్ణుడుతో కలిసి ఆయన ఓ మీడియాతో మాట్లాడారు. ప్రజలు రెట్టించిన ఉత్సాహంతో వైఎస్ పాదయాత్రలో పాల్గొన్నారని తెలిపారు. సమస్యలు తీర్చే ప్రజా నాయకుడు తమ ముందుకు వచ్చాడన్న నమ్మకం ప్రజల్లో వచ్చిందన్నారు. మహానేత వైఎస్సార్ లేని లోటు తీరుస్తారన్న భరోసా జనానికి కలిగిందన్నారు. ప్రజాసంకల్పయాత్రలో లక్షలాది మంది స్వచ్ఛందంగా ప్రతిరోజు జగన్ వెంట నడిచారని వెల్లడించారు. దేశ చరిత్రలో ఏ కుటుంబం కూడా వైఎస్సార్ కుటుంబంలా పాదయాత్ర చేయలేదని ఆయన గుర్తు చేశారు.

చంద్రబాబు విఫలం–కృష్ణుడు

టీడీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారని నటుడు కృష్ణుడు అన్నారు. ప్రజలంతా జగన్ వెంటే ఉన్నారని అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో భాగంగా వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా ప్రజలు పెద్ద ఎత్తున తమ సమస్యల గురించి చెప్పుకున్నారని తెలిపారు. ప్రజాసంకల్పయాత్రతో వైఎస్ జగన్ పరిపూర్ణమైన నాయకుడిగా ఎదిగారని ప్రశంసించారు. ప్రజల కోసం వైఎస్సార్ కుటుంబం ఎంతో చేసిందన్నారు.

ఆసరా ఫింఛన్ల లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు

- ఏప్రిల్ 1 తేదీ నుంచి ఫింఛన్ల అందజేత
- 57 ఏళ్లు నిండినవారందరికీ ఆసరా ఫింఛన్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆసరా పింఛన్లకు సంబంధించి ఇచ్చిన హామీ మేరకు 57 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికీ వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీనుంచి కొత్తగా పెన్షన్ అందించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. కొత్తగా అందించే పెన్షన్‌కు అర్హులను గుర్తించడంతోపాటు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అమలుకు చర్యలు తీసుకోవాలని ఇటీవల ముఖ్యమంత్రికేసీఆర్ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే . ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇటీవల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్కేజోషీ, వారికి అవసరమైన సూచనలు చేశారు. 57 ఏళ్లకు పైబడిన వృద్ధులకు ఆసరా పెన్షన్ల మంజూరుకు సంబంధించి విధివిధానాలను కలెక్టర్లకు తెలియజేయడంతో, వారు 57 నుంచి 64 ఏళ్ల వయస్సున్న వారిని ఆయా జిల్లాల్లో గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ఇప్పటివరకు 20 లక్షల మంది అర్హులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆసరా పెన్షన్‌ను రూ.వెయ్యి నుంచి రూ.2,016కు, వికలాంగుల పెన్షన్‌ను రూ.1,500 నుంచి రూ.3,016కు పెంచాలని ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులకు ఆసరా పెన్షన్లను పెంచి అందజేయనున్నారు.

ఓటరు జాబితానే ప్రమాణీకం

కొత్తగా పెన్షన్లకు అర్హులను గుర్తించేందుకు 19-11-2018 తేదీన ప్రకటించిన ఓటరు జాబితాను వినియోగించుకోనున్నారు, ఓటరు జాబితాలో 57 నుంచి 64 ఏళ్ల వరకు ఉన్నవారి వివరాలు సేకరించి ఎస్‌కేఎఫ్ డాటాలో సరిచేసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్కే జోషీ, అధికారులకు సూచించారు. కలెక్టర్లు ఈ జాబితాలను పంచాయతీ కార్యదర్శులకు, పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లకు అందజేసి పరిశీలించేందుకు ఆదేశించారు. అర్హులైనవారి జాబితాలో లబ్ధిదారుని యూఐడీ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఫొటోతో సహా సేకరించి, గ్రామస్థాయిలో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు పరిపాలన అనుమతి కోసం కలెక్టర్లకు అందజేయనున్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకున్న తర్వాత అర్హుల జాబితాను సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు. గ్రామాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షల ఆదాయ పరిమితి విధించారు. అలాగే మూడెకరాల తరి, 7.5 ఎకరాల మెట్ట భూములు ఉన్నవారు కూడా అర్హులేనని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో



ఒకరికే అర్హత ఉంటుందని అధికారులు విస్పష్టం చేస్తున్నారు. అర్హత ఉన్న పేదవారికి పెన్షన్ అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎస్ సూచించారు.

జగన్‌పై హత్యాయత్నం కేసు : విజయవాడకు బదిలీ



విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద జరిగిన హత్యాయత్నం కేసును విశాఖపట్నం నుంచి విజయవాడకు బదిలీ చేయాలంటూ మెట్రోపాలిటన్ కోర్టు తీర్పునిచ్చింది. జగన్‌పై హత్యాయత్నం కేసులో ప్రభుత్వం తమకు సహకరించడం లేదని, ఈ కేసును విజవాడకు బదిలీ చేయాలంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయ మూర్తి, ఈ కేసును విశాఖపట్నం నుంచి విజయవాడకు బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను ఎన్ఐఏకు అప్పగించాలంటూ కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.


కర్నూలు విమానాశ్రయానికి కోట్ల పేరు పెట్టాలి

ఏపీ పీసీసీ నేత ఏలూరి రామచంద్రారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్ః కర్నూలు జిల్లాలో నిర్మాణమవుతున్న విమానాశ్రయానికి మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కోట్ల విజయభాస్కర్‌రెడ్డి పేరు పెట్టాలని ఏపీ ప్రభుత్వానికి ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తిచేశారు. మచ్చ లేని మహా నాయకుడు కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని ఆయన కొనియాడ్డారు. ఆయన రెండు సార్లు ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రి గా, రాష్ట్ర మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవలందించారని పేర్కొన్నారు. రాష్ట్రాని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించి, కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా నిఖార్సయిన ముఖ్యమంత్రిగా ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు.ఆరు సార్లు లోక్ సభకు, ఐదు సార్లు శాసనసభకు ఎన్నికైన ప్రజా నాయకుడని, అలాంటి మహానేత పుట్టిన కర్నూలు జిల్లాలో ఏర్పాటయ్యే విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టాలని ఏలూరి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

‘క్షేత్ర ఫర్ జనసేన’ ఏర్పాటు చేశాం



విజయవాడ, మేజర్‌న్యూస్ః ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో జనసేన పార్టీ దూకుడు పెంచుతోంది. గత కొన్ని రోజులుగా జిల్లాలవారీగా సమీక్షలు నిర్వహించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడు గ్రామస్థా యిలో పార్టీని బలోపేతం చేసే దిశగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్ర ఫర్ జనసేన టీమ్‌లను ఏర్పాటు చేయబోతున్నట్టు పవన్ తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలను కలిసి, పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయడమే ఈ టీమ్‌ల లక్ష్యమని చెప్పారు. గ్రామస్తులతో ఆత్మీయ సమావేశాలను కూడా క్షేత్ర ఫర్ జనసేన సభ్యులు నిర్వహిస్తారని తెలిపారు

ఎన్టీఆర్ కుటుంబంతో నాకు విభేదాలు లేవు



విజయవాడ, మేజర్‌న్యూస్ః బాలకృష్ణ చాలా మంచి వ్యక్తి అని వైసీపీ నాయకురాలు లక్షీపార్వతి కితాబిచ్చారు. ఎన్టీఆర్ కుటుం బంతో వ్యక్తిగతంగా తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆమె తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆమె దర్శించుకున్నారు. అనం తరం మీడియాతో ఆమె మాట్లాడుతూ దివం గత ఎన్టీఆర్‌పై బాలయ్య ఎన్ని సినిమాలు తీసి నా అది సగభాగమే అవుతుందని అన్నారు. రామ్ గోపాల్ వర్మ తీసే ’లక్ష్మీస్ ఎన్టీఆర్’ చిత్రంతోనే ఎన్టీఆర్ జీవితం పూర్తవుతుందని చెప్పారు. వర్మ విడుదల చేసిన రెండో పాట తనకు బాధను కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్మ మనసులో ఏముందో తనకు తెలియదని చెప్పారు.

‘పోజులు కొడుతున్నారు’



విజయవాడ, మేజర్‌న్యూస్ః జగన్ పాద యాత్ర ఏదో చారిత్రక ఘట్టమైనట్టు వైసీపీ నేతలు పోజు కొడుతున్నారని ఏపీ పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి విమర్శలు గుప్పిం చారు. 341 రోజుల పాటు కొనసాగిన జగన్ పాదయాత్ర వల్ల జనాలకు ఏం ఒరిగిందని ప్రశ్నించారు. జగన్ ది ప్రజాసంకల్ప యాత్ర కాదని, ప్రజావంచన యాత్ర అని అన్నారు. లోక్ సభలో రాజీనామాలు చేసి, అసెంబ్లీకి వెళ్లకుండా ఉన్న వైసీపీ నేతలకు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. ఏపీలో పొత్తులపై త్వరలోనే క్లారిటీ వస్తుందని, కాంగ్రెస్, టీడీపీ పొత్తును అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ల బిల్లుకు కాంగ్రెస్ మద్దతు పలుకుతుందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఒక మిథ్య అని అన్నారు.

ముద్దులు, సెల్ఫీలు తప్పా ఒరిగిందేమీ లేదు



విజయవాడ, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత జగన్ పాదయాత్రతో ఒరిగింది ఏమీలేదని, ముద్దులు, సెల్ఫీలు తప్పా అని ఏపీ పీసీసీ చీఫ్ ఎన్.రఘువీరారెడ్డి విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ జగన్ పాదయాత్రపై వైసీపీ గొప్పలు చెబుతోంద న్నారు. జగన్ పాదయాత్రలో ఏముంది రోజుకు రూ.2 కోట్ల ఖర్చు తప్ప అని వ్యాఖ్యానించారు. జగన్ పాదయాత్రలో సెల్ఫీలు, నెత్తి మీద ముద్దులు తప్ప ఏమీలేదని ఎద్దేవా చేశారు. టీడీపీతో పొత్తుపై త్వరగా తేల్చాలని అధిష్ఠానాన్ని కోరామన్నారు. కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఒక మిథ్య అని రఘువీరారెడ్డి అన్నారు.



సీఎం కేసీఆర్‌తో మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి భేటీ

సివిల్ సప్లై చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారంప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిశారు. సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్ రెడ్డి , తనని పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేట మండలం ఇర్కోడు గ్రామానికి చెందిన మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈమేరకు సీఎం కేసీఆర్ మంగళవారం ఉత్తర్వులపై సంతకం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంనుంచి సీఎం కేసీఆర్‌తో ఉన్న మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించడంపై ఉద్యమకారులు హర్షం వ్యక్తంచేశారు. కేసీఆర్ అంతరంగికులలో ఒకరిగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి ఉద్యమం లో కీలకపాత్ర పోషించారు. ఇర్కోడు సర్పంచ్‌గా 1987 రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన, కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 1994 నుంచి సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వరుసగా మూడుసార్లు పనిచేశారు. కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తర్వాత 2001లో జరిగిన ఉపఎన్నికలో శ్రీనివాస్‌రెడ్డి టీడీపీ తరుపు సిద్దిపేట అసెంబ్లీ స్థానంనుంచి పోటీచేసి కేసీఆర్ చేతిలో ఓడిపోయారు. ప్రత్యేక రాష్ట్ర సాధ న కోసం శ్రీనివాస్‌రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి ఉద్యమ పార్టీ టీఆర్ఎస్‌లో చేరారు. నాటి నుంచి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కేసీఆర్ వెన్నంటే ఉండి అంచలంచెలుగా ఎదిగారు. నాటినుంచి దాదాపు పార్టీకి సంబంధించిన ప్రతి బహిరం గసభ ఏర్పాట్లలో శ్రీనివాస్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగానూ పనిచేసిన ఆయన, సీఎం కేసీఆర్ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేశారు.





వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ముగింపు రోజు దృశ్య మలిక

సుప్రీం తీర్పు మోడీకి చెంపపెట్టు: నారాయణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మపైన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రధాని నరేంద్ర మోడీకి చెంప పెట్టులాంటిదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మోదీ నేరుగా సీబీఐలో ప్రవేశించి తనకి అనుకూలంగా ఉన్న వారిని తీసుకొచ్చి పెట్టుకున్నారని, అందులో భాగంగానే అవినీతి అధికారిని తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. సీబీఐపై సీబీఐయే దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ నారాయణ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. సీబీఐలో ఏర్పడిన సంక్షోభంతో ఆ సంస్థ అప్రతిష్టపాలైందని.. దీనికి కారణమైన ప్రధాని మోదీ దేశ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

'ఏపీ సీఎం చంద్రబాబు వైఖరి సరికాదు'



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ కాంగ్రెస్ పార్టీతో తెలుగుదేశంపార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జట్టుకట్టారని, కూటమిలో కలిసిన చంద్రబాబు, తానే నాయకుడిని అనడం సరికాదని ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. కూటమితో కలిసిన చంద్రబాబు తానే ఏర్పాటు చేశానని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం పలు సవరణలు చేయాలన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో గిరిజనుల, బీసీల శాతం పెరిగిందన్న ఆయన, అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి నివేదించిందని పేర్కొన్నారు. అయితే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 50శాతం రిజర్వేషన్లు దాటుతున్నాయన్న సాకును చూపెట్టి దాటవేత ధోరణి అవలంభించారని విమర్శించారు. అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్లు మంచిదేనన్న వినోద్‌కుమార్, ఇది హడావుడిగా తీసుకున్న నిర్ణయమని వ్యాఖ్యానించారు. అగ్రవర్ణాల్లోనూ రిజర్వేషన్లు ఉండటంతో అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించినట్లవుతుందని అన్నారు.

గణతంత్ర వేడుకలకు భారీ ఏర్పాట్లు

- నగరమంతా జిగేల్ మనాలి
- హెరిటేజ్ బిల్డింగ్‌లపై లైటింగ్
- బందోబస్తు, ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈ నెల 26న గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

జనవరి 26న ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని, గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని సీఎస్ జోషి చెప్పారు. వేడుకలకు అవసరమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. రహదారులు, భవనాల శాఖ ద్వారా అవసరమైన బారికేడింగ్, సీటింగ్, సైనేజ్‌లతో పాటు రాజ్ భవన్, సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, చార్మినార్ లతో పాటు చారిత్రక ప్రాధాన్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని తెలిపారు.

విద్యుత్ శాఖ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, మెట్రో వాటర్ వర్క్స్ ద్వారా మంచినీటి సరఫరా, సమాచార శాఖ ద్వారా మీడియాకు ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల్ఈడీ టీవీలు, కామెంటేటర్‌ల్ నియామకం, వేడుకల ప్రత్యక్ష ప్రసారానికి తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా పరేడ్ గ్రౌండ్‌లో పుష్పాలతో అలంకరణ వినూత్నంగా ఉండాలన్నారు. వేడుకకు హాజరయ్యే పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక ఏర్పాట్లు ఉండాలన్నారు. అమర వీరుల సైనిక స్మారక్ వద్ద ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నివాళులు అర్పించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జీఏడీ ముఖ్యకార్యదర్శి అధర్ సిన్హా, రహదారులు, భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, జీహెచ్ఎంసి కమిషనర్ దానకిశోర్, వింగ్ కమాండర్, కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్ ఫేర్ శ్రీనివాస్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్, అడిషనల్ డీజీ జితేంద్ర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ గోపికృష్ణ, హైదరాబాద్ కలెక్టర్ రఘునందన్



రావు, ప్రోటోకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్, టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కిషోర్ బాబు, మిలిటరీ, కంటోన్మెంట్ బోర్డ్, అగ్నిమాపక, స్కౌట్ అండ్ గైడ్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని నేలమట్టం చేస్తాం : రాచమల్లు



ఇచ్చాపురం, మేజర్‌న్యూస్: నిన్నటి దినం ప్రజాసంకల్ప యాత్ర, రేపు వైఎస్ జగన్ పట్టాభిషేక యాత్ర. ఈ ప్రజాసంకల్పయాత్ర ఇంత పెద్దఎత్తున విజయవంతం కావడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, దివంగత నేత వైఎస్సార్ కుటుంబాన్ని ప్రేమించే ప్రతీ అభిమానీ ఆశీస్సులే అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇచ్చాపురంలో ఏర్పాటు చేసిన ప్రజాసంకల్పయాత్ర ముగింపు సభలో పాల్గొన్న ఆయన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై, టీడీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "పేద రైతు కుటుంబానికి చెందిన నాలాంటి వాడిని ఎమ్మెల్యే చేసిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డిది. అయితే సంతలో పశువులను కొన్నట్టు 23 మంది ఎమ్మెల్యేలను కొన్న నీచ చరిత్ర చంద్రబాబుది. మరోసారి గెలవడానికి చంద్రబాబు తన అక్రమ సంపాదనతో ఓట్లను కొనడానికి ప్రయత్నిస్తాడు. కానీ జగన్ సునామీలో చంద్రబాబు అక్రమ సంపాదన కొట్టుకపోవడం ఖాయం. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను గెలిపించడానికి మా ధన మాన ప్రాణాలను లెక్క చేయం. అక్రమ సంపాదనతో చంద్రబాబు అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు, పార్టీ కార్యకర్తల సహాయంతో నేలమట్టం చేద్దాం." అంటూ రాచమల్లు ఉద్ఘాటించారు.

తొలి విడత నామినేషన్ల ఘట్టం పూర్తి

- నేడు నామినేషన్ల పరిశీలన
- పలు పంచాయతీల్లో బహిరంగ వేలం
- ఏకగ్రీవాలకు రూ. లక్షల్లో పలుకుతున్న ధరలు
- ఊపందుకున్న ప్రచారం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నికలకు గ్రామస్థులు మొగ్గుచూపుతున్నారు. ఆదాయం ఉన్న పంచాయితీలతో పాటు చిన్నా, చితక పంచాయితీల్లో సర్పంచ్ పదవులను బహిరంగ వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో ఎక్కువ పాడిన వారిని సర్పంచ్‌గా గ్రామస్థులు నిర్ణయిస్తున్నారు. గ తంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి తొలివిడత ఎన్నికలు జరిగే పంచాయితీల్లో సర్పంచ్ పదవులకు అక్షరాలా లక్షలు పలికింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచి స్థానాన్ని దక్కించుకునేందుకు కొందరు ఆశావహులు ఇలా వేలం పాటలకు దిగుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత ఎన్నికల నామినేషన్లకు నేటితో గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో అసలు పోటీకే రాకుండా ఉండేందుకు కొన్నిచోట్ల కొందరు రూ.లక్షలు సమర్పిస్తున్నారు. మరికొన్నిచోట్ల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం వరకు వేచిచూసి వేలం పాటలకు దిగాలని మరికొందరు ఎదురుచూస్తున్నారు.

ఆదాయం ఉన్నచోట్ల ఏకగ్రీవాలకు పట్టు : పంచాయతీలకు ఆదాయ వనరులు ఉన్నచోట ఏకగ్రీవంగా కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. స్థిరాస్తి వ్యాపారం జోరుగా ఉన్న ప్రాంతాలు, జాతీయ రహదారుల వెంబడి ఉన్న పంచాయతీల్లో పాలకవర్గాలకు మంచి డిమాండ్ కనిపిస్తోంది. పట్టణాలను ఆనుకుని ఉన్న పంచాయతీలకు కూడా ధర బాగా పలుకుతోంది. అనేక చోట్ల ఇప్పటికే వేలం పాటలు, లోపాయికారిగా




ఒప్పందాలు పూర్తయినా ఎన్నికల నిబంధనలతో అవి వెలుగు చూడటం లేదు.

ఏకగ్రీవానికి వక్రభాష్యం : గ్రామాభివృద్ధికి పాటుపడే ఓ మంచి వ్యక్తిని సర్పంచ్‌గా నియమిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఒకప్పుడు ఏకగ్రీవాలు జరిగేయి. ప్రస్తుతం ఏకగ్రీవానికి వక్రభాష్యం పలుకుతున్నారు. ధన ప్రభావంతో ఏకగ్రీవం అంటే ప్రజలకు ఏమీ ఇవ్వకపోయినా కనీసం పంచాయతీ అభివృద్ధికైనా కొంత డిపాజిట్ చేయాలన్న డిమాండ్ అన్నిచోట్లా వినిపిస్తోంది. కొన్నిచోట్ల మాత్రం నిజాయతీ ఉన్న నాయకులను ఏకగ్రీవంగా నిలబెడుతున్న పంచాయతీలు కూడా ఉన్నాయి. ఇలా ఏకగ్రీవమైన పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వం రూ.10 లక్షలు నజరానాగా ఇవ్వనుంది.

భారీగా పోటీ : మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు బుధవారం సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడత పంచాయితీఎన్నికల్లో సర్పంచ్ పదవికి భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, తండాలలో మాత్రం ఏకగ్రీవాలు అధికంగా ఉంటాయని అధికారులు తెలుపుతున్నారు. ప్రతి పంచాయతీలో ముగ్గురు నుంచి అధికంగా 10మంది వరకు నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం. మొత్తం 4,480 గ్రామ పంచాయతీలు, 39,832 వార్డులకు నామినేషన్ల దాఖలు పూర్తి అయ్యింది. 10వ తేదీన నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితాలు రూపొందనున్నాయి. నామినేషన్ల తిరస్కరణలో ఏవైనా అనుమానాలు ఉంటే 11వ తేదీన ఆర్డీవోకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది.

శ్రీనివాస్‌కు భద్రత కల్పించాలి

జాతీయ ఎస్సీ కమిషన్



విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసులో విశాఖ పట్నం ఏసీపీ నాగేశ్వరరావు బుధవారం జాతీయ ఎస్సీ కమిషన్ ఎదుట హాజర య్యారు. ఈ కేసుకు సంబంధించి కమిషన్ గతంలోనే ఆంధ్రప్రదేశ్ డీజీపీని తమ ఎదుట హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. అయితే డీజీపీ బదులు సిట్ అధికారి నాగేశ్వరరావు కమిషన్ ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఈ కేసును ఇప్పటికే ఎన్ఐఏకు బదిలీ చేశామని కమిషన్‌కు తెలిపారు. అంతేకాక ఈ కేసులో నిందుతుడైన శ్రీనివాసరావు ప్రస్తుతం విశాఖ జైల్లో ఉన్నాడని చెప్పారు. ఈ నెల 11 శ్రీనివాస రావును మరోసారి కోర్టు ముందు హాజరుపర్చుతామని నాగేశ్వర రావు కమిషన్‌కు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషన్ ఈ కేసుతో సంబంధమున్న మిగతా పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించింది. అంతేకాక ఈ విషయమై విశాఖ కమిషనర్‌కు నోటీసులు కూడా జారీ చేసింది. అనంతరం ఈ కేసులో నిందుతుడైన శ్రీనివాస్‌కు, అతని కుటుంబ సభ్యులకు భద్రత కల్పించాలంటూ జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్ర పోలీసులను ఆదేశించింది.

ఓట్ ఆన్ బడ్జెట్ ఎలా ?

కేసీఆర్‌ను సూటిగా ప్రశ్నించిన నిజాముద్దీన్



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః తెలంగాణ ధనికరాష్ట్రం అంటూనే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎలా పెడతారని సీఎం కేసీఆర్‌ను టీపీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, కేబినెట్ లేకుండా బడ్జెట్ ఎలా పెడతారని నిలదీశారు.

టీఆర్ఎస్ హామీలు నెరవేరాలంటే రూ. 2.50 లక్షల కోట్ల బడ్జెట్ కావాలని, ఇప్పటికే రూ. 2.20 లక్షల కోట్లు అప్పుల్లో తెలంగాణ కూరుకుపోయిందని ఆయన తెలిపారు. రైతుబంధుకు రూ. 15వేల కోట్లు, రుణమాఫీకి రూ. 24వేల కోట్లు అవసరమని, పెన్షన్లకు రూ. 25వేల కోట్లు కావాలని, జీతభత్యాలకు రూ. 40వేల కోట్లు కావాలన్నారు. అప్పులు ఎలా తీరుస్తారో కేసీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని నిజాముద్దీన్ డిమాండ్ చేశారు.

కొడంగల్‌లో కలకలం

కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కిడ్నాప్

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రేవంత్ రెడ్డి
- ఎస్పీకి ఫిర్యాదు
- విచారణ చేస్తున్న పోలీసులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కొడంగల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కిడ్నాప్ కలకలం రేగుతోంది. పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా త్వరలో జరుగనున్న సంగతి తెలిసిందే. తొలి విడత నామినేషన్ల దాఖలుకు బుధవారంతో గడువు పూర్తి కానున్న నేపథ్యంలో నిటూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి విశ్వనాథ్‌ను మంగళవారం రాత్రి 2 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. జనవరి 09వ తేదీన నామినేషన్ దాఖలు చేయాల్సి ఉండగా విశ్వనాథ్ కిడ్నాప్‌కు గురికావడంతో ఉద్రిక్తత నెలకొంది.నామినేషన్ అడ్డుకొనేందుకే కిడ్నాప్ చేసినట్లు సమాచారం. విశ్వనాథ్ 9గంటలుగా కనిపించకపోవడంతో ఆయన కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కిడ్నాప్ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొడంగల్ నియోజకవర్గంలో టి.కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి కీలక వ్యక్తిగా విశ్వనాథ్ ఉన్నారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నిటూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి విశ్వనాథ్‌కు కాంగ్రెస్ మద్దతు తెలియచేసింది. నామినేషన్ ఆఖరి రోజున విశ్వనాథ్ కిడ్నాప్‌కు గురి కావడం..దీని వెనుక టీఆర్ఎస్ హస్తం ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.



ఎస్పీకి రేవంత్ రెడ్డి ఫిర్యాదు

తన నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కిడ్నాప్ అయ్యారన్న సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి హుటాహుటిన నిటూరు గ్రామానికి చేరుకున్నారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యుల నుంచి సమాచారం తెలుసుకుని, కిడ్నాప్ వ్యవహారంపై వికారాబాద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. రేవంత్ ఫిర్యాదుతో పోలీసులు గ్రామానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.


ఇదెక్కడి న్యాయం ?

ఓటరు షెడ్యూల్ పూర్తి కాకుండానే ఎన్నికలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రం లో మరోసారి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుకు తూట్లు పొడుస్తున్నారంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి జి.నిరంజన్ ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఎత్తున ఓట్లగల్లంతు దేశవ్యాప్తంగా ఆందోళన చెలరేగిం దన్నారు. దీంతో స్పెషల్ రివిజన్ కింద ప్రత్యేకం గా ఓటరు నమోదు కార్యక్రమానికి ఎన్నికల కమిషన్10 డిసెంబర్ నాడు ఒక షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం ఈనెల 25 వరకు ఓటరు నమోదు కు అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అయితే టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కొత్త ఓటర్ల నమో దును పరిగణలోకి తీసుకోకుండా ఈనెల 21,25,30తేదీలలో పంచాయితీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధమైందని, ఇది ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఇంత తక్కువ సమయంలో వారం వారం పార్టీలతో సమీక్షలు జరిపి నివేదికలు ఇవ్వగల్గుతారా అంటూ ప్రశ్నించారు.

ఎన్నికల కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం 100శాతం ఓటర్ల నమోదు పూర్తి చేసినట్లు చెబుతున్నారని, 30లక్షల ఓటర్లను గతంలో తొలగించేశార న్నారు. ఇప్పుడు వారిని కూడా అప్ లోడ్ చేశామంటున్నారని తెలిపారు. కావాలని కొందరు ఓటర్లను తీసివేస్తున్నారని ఆరోపించారు. బూత్ లెవెల్ ఏజెంట్స్ నియమకంలో పొలిటికల్ పార్టీలకు ఫిబ్రవరి1 వరకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఉప సర్పంచ్ పదవికి పెరిగిన పోటీ

- జాయింట్ చెక్ పవరే కారణం
- రిజర్వ్ స్థానాల్లో ఉప సర్పంచ్‌పై కన్నేసిన స్థానిక నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సర్పంచ్‌తో కలిసి ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్‌పవర్ కల్పించాలని పంచాయితీరాజ్ చట్టంలో నిర్ణయించడంతో ఈసారి ఉపసర్పంచ్ పదవి దక్కించుకునేందుకు గ్రామస్థాయి నేతలు పోటీపడుతున్నారు. కొన్ని గ్రామాల్లో రిజర్వేషన్ కారణంగా సర్పంచ్ స్థానానికి పోటీ చేయలేని నాయకులు ఉప సర్పంచ్ పదవిపై కన్నేశారు. ఉప సర్పంచ్ పదవి దక్కించుకుని గ్రామంలో చక్రం తిప్పాలని చూస్తున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం–2018లో సర్పంచ్‌తోపాటు ఉప సర్పంచ్‌తో జాయింట్ చెక్‌పవర్ అధికారాలను కల్పించారు. పలు స్టాండింగ్ కమిటీలు కూడా ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్నాయి. గ్రామాభివృద్ధికి నిధులు సక్రమంగా వినియోగించేందుకు ఈ జాయింట్ చెక్‌పవర్ నిబంధన విధించింది. ఇప్పటి వరకు ఉపసర్పంచ్‌కు పెద్దగా బాధ్యతలేమీ లేవు. కేవలం సర్పంచ్ లేనప్పుడు మాత్రమే గ్రామసభల్లో ఉపసర్పంచ్ ప్రాతినిధ్యం వహించేవారు. ఇకపై పంచాయతీలకు విడుదల చేసే నిధుల వ్యయంపై సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఉపసర్పంచ్ అంటే నామమాత్రంగా తీసుకున్న నేతలంతా బాధ్యతలు పెరుగడంతో ఉపసర్పంచ్ పదవైనా సరే అనే ధోరణిలో బరిలోకి నిలుస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో కొన్ని వార్డు స్థానాల్లో తమ టీం అంటూ ప్యానెల్‌గా పోటీచేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్యానెల్‌గా వార్డు స్థానాలకు పోటీ చేయడం ఇదే ప్రథమమని పరిశీలకులంటున్నారు. ఎన్నికల ఖర్చు, సదరు వార్డు స్థానాలను గెలిపించుకునే బాధ్యతలను కూడా ఉప సర్పంచ్ పదవిని ఆశిస్తున్న నేతలే తీసుకుంటున్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ అయిన గ్రామాల్లో ఉపసర్పంచ్ పదవులకు డిమాండ్ పెరిగింది. మహిళలకు కేటాయించిన గ్రామాల్లో కూడా ఉపసర్పంచ్‌లుగా గ్రామ, మండలస్థాయి నేతలు పోటీ పడుతున్నారు. ఎందుకంటే మరో పదేండ్ల వరకూ రిజర్వేషన్లు ఇవే ఉండటంతో సర్పంచ్‌గా తమకు అవకాశం రాదని తెలిపోవడంతో ఉపసర్పంచ్ పదవులైనా సరే అంటూ పోటీకి దిగుతున్నారు. ఇప్పటి వరకు కేవలం సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తామన్న నేతలు ఇప్పుడు వార్డుస్థానాలకు నామినేషన్లు దాఖలుచేస్తున్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

హృదయాన్ని ఓ అమ్మాయి దొంగిలించిందని ఫిర్యాదు

నాగపూర్ : ఓ యువకుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఉన్నతాధికారులతో చర్చించి తమ వల్ల కాదని చేతులెత్తేశారు. ఇంతకీ ఆ యువకుడు ఇచ్చిన ఫిర్యాదు ఏమిటో తెలుసా? తన హృదయం కనిపించడం లేదని! దానిని ఓ అమ్మాయి దొంగిలించిందని చెప్పి, వెతికి పెట్టవలసిందని కోరుతూ నాగ్‌పూర్ పోలీసులను ఆశ్రయించాడు. యువకుడి ఫిర్యాదుతో బిత్తరపోయిన పోలీసులు కాసేపటికి తేరుకున్నారు. అతడిని అక్కడే కూర్చోబెట్టి ఉన్నతాధికారులతో యువకుడి ఫిర్యాదుపై చర్చలు జరిపారు. అతడి ఫిర్యాదును స్వీకరించలేమని వారు చెప్పడంతో తమ వల్ల కాదని యువకుడిని తిప్పిపంపారు. ఇటీవల ఓ కార్యక్రమంలో నాగ్‌పూర్ పోలీస్ కమిషనర్ భూషణ్ కుమార్ ఉపాధ్యాయ్ ఈ విషయాన్ని వెల్లడించారు. తమ వస్తువులు పోయాయని, వెతికి పెట్టాలని కోరుతూ తమకు రోజూ చాలా ఫిర్యాదులు వస్తాయని తెలిపారు. వాటిని వెతికి వాటి యజమానులకు అప్పగిస్తామని పేర్కొన్న సీపీ యువకుడి ఫిర్యాదు గురించి చెప్పారు. తమకు అప్పుడప్పుడు ఇటువంటి ఫిర్యాదులు కూడా వస్తుంటాయన్నారు.

అలోక్ వర్మ.. సిబిఐ డైరెక్టర్ తన పంతం నెగ్గించుకున్నారు. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం-సిబిఐ మధ్య జరిగిన పోరాటంలో కేంద్రం ఓడిపోయిందా.. అలోక్ వర్మ గెలిచారా అన్నది ప్రధానాంశం కాదు. సిబిఐ స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ. దాని వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు తొలినుంచీ కేంద్రం ప్రయత్నిస్తూనే ఉందనేది అలోక్ వర్మ ఆరోపణ. ఈ నెలాఖరుకు రిటైరైపోతున్న ఆయనకు వాస్తవానికి తన పదవి కోసం పోరాడాల్సిన అవసరం లేదు. కానీ, ఆధిపత్య ధోరణి బహుశా ఆయనను రెచ్చగొట్టి ఉంటుంది. అందుకే సుప్రీం తలుపు తట్టారు. ఇటీవలి కాలంలో అనేక సంచలనాత్మకమైన తీర్పులిచ్చిన అత్యున్నత న్యాయస్థానం ఈ అంశంలో ఎలా స్పందిస్తుందా అని దేశం యావత్తూ ఆసక్తిగా ఎదురుచూసింది. ఫలితం అనుకున్నట్టే వచ్చింది. రాత్రికి రాత్రి డైరెక్టర్‌ను మార్చేయాల్సిన అవసరమేమొచ్చిందనే ప్రశ్న వేయకుండానే ముందు అలోక్ వర్మను తిరిగి తన స్థానంలో కూర్చోపెట్టాలని ఆదేశించింది. ఆదేశాలను జారీ చేసే సమయంలో కోర్టు తనవంతు జాగ్రత్తలనూ తీసుకుంది. విధానపరంగా ముఖ్యమైన నిర్ణయాలు ఏమీ తీసుకోరాదని కోర్టు వర్మను ఆదేశించింది. అత్యున్నత స్థాయి కమిటీ నుంచి ముందస్తు అనుమతి లేకుండా సిబిఐ డైరెక్టర్ అధికారాలనూ, విధులనూ ఉపసంహరించుకునే హక్కు గానీ, అధికారం గానీ ప్రభుత్వానికి చట్ట ప్రకారంగా లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం స్వతంత్ర సంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలనే తపనను తెలియజేస్తోంది. అత్యున్నత స్థాయి కమిటీ నిర్ణయం తీసుకునేవరకూ అలోక్ వర్మ ప్రస్తుతం కొనసాగుతున్న రోజువారీ విధులను మాత్రమే నిర్వహించాలని.. విధానపరమైన అంశాల్లోనూ లేదా సంస్థాగతంగా ప్రభావం చూపే నిర్ణయాలు లేదా కొత్త చర్యలను తీసుకోరాదని సుప్రీం ముక్తాయింపునిచ్చింది. సహజంగానే ప్రభుత్వం తన చర్యను సమర్ధించుకుంది. సీబీఐ నిబద్ధతను పరిరక్షించడానికే ఇద్దరు అత్యున్నత అధికారులను సెలవుపై పంపాలని నిర్ణయం తీసుకుందని జైట్లీ చెప్పడం దీనికి రుజువు. తను తీసుకున్న నిర్ణయం చట్టబద్ధమైనదేనని చెప్పారాయన. సంస్థలోని ఇద్దరు ఉన్నతాధికారులు విధులను మరిచి, హుందాతనం విడిచి పరస్పర ఆరోపణలు చేసుకుంటుంటే ప్రైవేటు సంస్థలోనైనా సరే వేటు వేస్తారు. సిబిఐ విశ్వసనీయత పరిరక్షణకు ఇంతకు మించి ఏ ప్రభుత్వానికైనా ఇలాంటి చర్య తీసుకోవడం తప్పని సరి. లేకుంటే ఆ వివాదం

వర్మ ఉదంతంలో ఎవరిది పైచేయి

సంస్థకంతటికీ పాకే ప్రమాదముంటుందనేది ప్రభుత్వ వాదన. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులను ఆమోదించామని చెప్పింది. తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సమతుల్యంగా ఉందని పేర్కొనడం కోర్టును కూడా ప్రభుత్వం గౌరవించినట్లయ్యింది. ఇంత జరిగినా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం అంశాన్ని విడిచిపెట్టలేదు. దీని నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఏ శక్తి కాపాడలేదంటూ పాత పాటే పాడారు. 30వేల కోట్ల మేర ప్రజా ధనాన్ని ఆయన తన స్నేహితుడు అనిల్ అంబానికి కట్టబెట్టారనే ఆరోపణను పునరుద్ఘాటించారు. ఆ ఒప్పందంపై దర్యాప్తును ప్రారంభించాల్సిన క్రమంలోనే కేంద్రం అలోక్ వర్మకు ఉద్వాసన పలికిందని ఆరోపించడం ప్రతిపక్ష నేతగా ఆయన ధర్మం. తాజాగా వర్మను తిరిగి ఆ పదవిలో కోర్టు కూర్చోబెట్టింది కాబట్టి ప్రధాని తప్పించుకోలేరనేది రాహుల్ అభిప్రాయం. సుప్రీం తీర్పు మాత్రం అలోక్ వర్మకు తాత్కాలిక ఊరటే. హైపవర్ కమిటీ వర్మ భవితవ్యంపై ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరమైన అంశం. తీర్పు మాత్రం కేంద్రానికి ఎదురుదెబ్బనే ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. గత ఏడాది అక్టోబరు 23న అలోక్ వర్మను ప్రభుత్వం ఇంటికి పంపింది. తన డిప్యూటీ రాకేశ్ ఆస్థానాతో ఏర్పడిన వివాదమే ఇంతటి దారితీసింది. ఇప్పుడు ఆయనపై వచ్చిన ఆరోపణలపై నివేదిక విచారణ చేస్తోంది. కమిటీ నిర్ణయం తీసుకునే వరకూ ముఖ్య నిర్ణయాలేవీ తీసుకోవడానికి వీలులేదని సుప్రీం ఆదేశం వెనుక వర్మను అదుపులో ఉంచమని చెప్పే ఆలోచన ఉంది. ఈ కేసులో ఎవరు గెలిచారు.. ఎవరు ఓడారు అనే విషయం కంటే న్యాయ వ్యవస్థ పరిపక్వత వెల్లడైంది. డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ మధ్య విభేదాల నేపథ్యంలో మళ్లీ తాము పదవిలో కూర్చుండబెట్టిన వర్మ ఎలాంటి దుందుడుకు నిర్ణయాలూ తీసుకోకుండా అదుపు చేసే స్థితప్రజ్ఞతను కనబరిచింది. చర్యనేది తీసుకోవాలంటే సంబంధిత ఉద్యోగి తప్పు చేసినట్టు రుజువు కావాలనేది సర్వే సర్వత్రా ఆమోదించే అంశం. రాహుల్ ఆరోపించినట్టు రాఫెల్‌పై దర్యాప్తునకు వర్మ నడుంకడతారనేదే కేంద్రం అనుమానమైతే దానిని అడ్డుకునే శక్తి తనకు ఉంటుందనే అంశాన్ని మరిచిపోయిందా? అసలు అంత భయమెందుకు? అనే ప్రశ్నలు ఇక్కడ ఉద్భవించక మానవు. ఈ ఉదంతం మొత్తాన్ని గమనిస్తే అత్యున్నత స్థాయి సంస్థలో కూడా అధికారులు పార్టీలకు కొమ్ము కాస్తున్నారనే అనుమానం రాక తప్పదు. ఇదే నిజమైతే ప్రభుత్వ శాఖలలో అంతర్యుద్ధాలు తప్పవు. ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్యానికి ఎంత మాత్రం మంచివి కావు.

సైన్స్ పరిశోధనలపై దృష్టి సారించాలి

ఆర్థికసర్వే 2017-18 అంచనా ప్రకారం గత 20 సంవత్సరాలలో మనదేశం తన జి.డి.పి. లో కేవలం 0.7% మాత్రమే శాస్త్ర పరిశోధన అభివృద్ధి రంగంలో నిధులు ఖర్చు పెట్టినట్లు వెల్లడవుతోంది. ఒకవెపు అమెరికా 2.8 శాతం, చైనా 2.1 శాతం, ఇజ్రాయిల్ 4.3 శాతం, దక్షిణ కొరియా 4.2 శాతం నిధులను తమ తమ జి.డి.పి. లలో ఖర్చుపెడుతున్నాయి. ఫలితంగా అవి సైన్స్ పరిశోధనా రంగంలో ముందుండి సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నాయి. ఆ దేశాలు విద్యారంగంపై కూడా అత్యధికంగా ఖర్చుపెడుతున్నాయి.

1930లో సి.వి. రామన్‌కు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చిన తరువాత ఇప్పటి వరకు మన దేశంలో జన్మించి, మన దేశంలోనే నివసిస్తున్న ఏ ఒక్క శాస్త్రవేత్తకు నోబుల్ బహుమతి లభించకపోవడం దురదృష్టకరం. మన దేశంలో జన్మించి, విదేశాలలో స్థిరపడ్డ హరగోవింద్ ఖురానా (1968), సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ (1983), వెంకామన్ రామకృష్ణన్ (2009) లకు మాత్రమే శాస్త్రీయ రంగంలో నోబుల్ బహుమతులు లభించాయి. సత్యేంద్రనాథ్ బోస్, జి.యం. రాంచందర్, ఉత్పల్, మాణిక్యాల్ భద్ర, మేఘనాథ్ సాహా, శంభునాథ్ డే, హోమీ బాబా, జగదీష్ చంద్రబోస్, సి.ఎన్.ఆర్.రావు భారతీయ శాస్త్రవేత్తలు సైన్స్ పరిశోధనా రంగంలో అంతర్జాతీయంగా ఖ్యాతిగడించినప్పటికీ నోబుల్ బహుమతులు పొందలేకపోయారు. ఒక దేశం సాధించిన సైన్స్ ప్రగతికి నోబుల్ బహుమతే గీటు రాయి కానప్పటికీ, భారత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కాలంలో సాధించిన సైన్స్ ప్రగతి ఇప్పుడు మనదేశంలో కనిపించడం లేదు.

నాగ్, పృధ్వీ, ఆకాశ్, అర్జున్, అగ్ని, బ్రహ్మోస్ క్షిపణులను, యుద్ధ ట్యాంకులను తయారుచేసుకొని రక్షణ రంగంలో, ఎస్.ఎల్.వి., ఎ.ఎస్.ఎల్.వి., పి.ఎస్.ఎల్.వి., జి.ఎస్.ఎల్.వి.ల ద్వారా పలు ఉప గ్రహాలను ఇస్రో విజయవంతంగా రోదసిలోకి పంపించడం ద్వారా అంతరిక్షంలో మనం స్వయం సమృద్ధి సాధించి, అమెరికా, రష్యా వంటి అగ్రదేశాల సరసన మనం చేరిన మాట వాస్తవమే. అయితే సైన్స్ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, సైన్స్ అనువర్తనాల విషయంలో మనం చాలా వెనుకబడి వున్నాం. ఫోర్బ్స్ పత్రిక 2017లో తెలిపిన నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 2500 కంపెనీలు సైన్స్ పరిశోధనా రంగంలో వుండగా, భారత్ నుండి కేవలం 26 కంపెనీలు మాత్రమే అంతర్జాతీయంగా నాణ్యత కలిగివున్నాయని తేలింది. 1960వ దశకంలో మన దేశంలో విశ్వవిద్యాలయాలకు, జాతీయ సైన్స్ పరిశోధనా సంస్థలకు మధ్య సమన్వయం వుండేది. రాను రానూ, విశ్వవిద్యాలయాల్లో రాజకీయ నాయకుల జోక్యం పెరగడం, బోధనా సిబ్బందిని సకాలంలో నియమించకపోవడం, సంప్రదాయక కోర్సులకు డిమాండ్ తగ్గడం వంటి కారణాల వల్ల విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు తగ్గిపోతున్నాయి. ఫలితంగా సైన్స్ పరిశోధనా సంస్థలకు, విశ్వవిద్యాలయాలకు మధ్య సంబంధాలు సన్నగిల్లాయి. విద్యార్థుల డిమాండ్ అనుగుణంగా మన దేశంలో ఐ.ఐ.. ల సంఖ్య పెంచాలి. 'భారతరత్న' వంటి అత్యుత్తమ పౌర పురస్కారాన్ని కేవలం సి.వి. రామన్ వంటి ఇద్దరు ముగ్గురు శాస్త్రవేత్తలకు ఇప్పటి వరకు ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు సమర్పించే పరిశోధనా పత్రాలు నాసిరకంగా వుంటున్నాయని స్వయంగా యు.జి.సి. వెల్లడించింది. మన దేశంలో స్వాతంత్ర్య సమరయోధులకు, సంఘ సంస్కర్తలకు పాలకులు ఘనంగా జయంతులను, వర్ధంతులను నిర్వహిస్తున్నట్లే, సుప్రసిద్ధ శాస్త్రవేత్తల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలి. ఇన్‌స్పైర్ వంటి పథకాలకు నిధులు పెంచాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక నవోదయ పాఠశాలను స్థాపించాలి. ప్రజలలో పెరుగుతున్న మూఢ నమ్మకాలను నియంత్రించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంచేలా పాఠ్యాంశాలు రూపొందించాలి. అప్పుడే మనదేశం నుండి సైన్స్ రంగంలో నోబుల్ బహుమతి అందుకొనే స్థాయికి విద్యార్థులు చేరగలుగుతారు.

-యం. రాంప్రదీప్, 9492712836

ఈబీసీ కోటా మోడీ మంత్రమా!



శంకర్ రాజ్
పాలక్కాడ్ (కేరళ)

- రాజకీయాల్లో ఆరెస్సెస్-బీజేపీ రచించిన పద్మ వ్యూహమా
- ఆర్థికంగా వెనుకబడిన వారికి అందిస్తున్న చక్కెర గుళికా
- మూడు రాష్ట్రాల్లో ఓటమితో కాషాయ దళం పథకం
- ఇది అమలైతే దేశంలో అందరికీ రిజర్వేషన్ ఉన్నట్లే

ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు పదిశాతం కోటా ఇవ్వాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీజేపీ-ఆరెస్సెస్ బృందం ఇచ్చిన మాస్టర్ స్ట్రోకా లేక ఒక పాచికా అన్నది తేలడానికి రాజకీయాలెలా రూపుదిద్దుకుంటాయన్న దానిపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాలనేది ఒక భ్రమలా పరిణమించిన ప్రస్తుత తరుణంలో అవెలా మారతాయన్నది ఊహించడం అంత సులభసాధ్యం కాదు. కానీ ఒక్క విషయం మాత్రం సుస్పష్టం. ఈబీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరించాలన్న నిర్ణయం రాజకీయంలో ముంచి తేల్చారు. రానున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. వంద రోజులకు కొంచెం ఎక్కువ మాత్రమే ఈ ఎన్నికలకు వ్యవధి ఉంది. ఈబీసీ కోటా నిర్ణయానికి ఎంచుకున్న సమయం ప్రశ్నించదగిందే.. అదే సమయంలో అత్యంత సూటిగా లక్ష్యాన్ని ఛేదించేదే. మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఓటమి అనంతరం భారతీయ జనతా పార్టీ ఆందోళన చెందింది. ఒక రకంగా చెప్పాలంటే భయవిహ్వలమైంది. రైతు రుణమాఫీ హామీ కాంగ్రెస్‌కు మేలు చేసింది. ఆ మూడు రాష్ట్రాలలో గద్దెనెక్కించింది. అందుకే మోడీ-బీజేపీలు అంతకంటే పెద్ద కానుకతో రావాల్సి వచ్చింది. అందుకే చాలా తెలివిగా రిజర్వేషన్ల కార్డును ప్రయోగపెట్టారు. నిజానికి రిజర్వేషన్ల కల్పన నిర్ణయాన్ని చాలా కాలం క్రితమే తీసుకున్నారు. ఇటీవలి ఎన్నికల్లో అగ్రవర్ణాల అసంతృప్తి పెల్లుబుకడంతో దీనిని ప్రకటించారు. ఎస్సీఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్‌ను సరళతరం చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాన్ని తోసిరాజనడానికి పార్లమెంటులో సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దళితులు, గిరిజనులను వేధించేవారి అరెస్టును తప్పనిసరిచేస్తూ, నిబంధనలను ఆ బిల్లు కఠినం చేసింది. ఇది మధ్య ప్రదేశ్‌లో అగ్రవర్ణాల ఆగ్రహానికి కారణమైంది. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. మధ్య ప్రదేశ్‌లో బీజేపీని కూకటి వేళ్ళతో పెకలించి వేయడం అగ్ర వర్ణాల ఆగ్రహ ఫలితమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బీజేపీకి అగ్రవర్ణాలే సంప్రదాయ ఓటు బ్యాంకు. ఎస్సీ,ఎస్టీ యాక్ట్‌పై కేంద్ర నిర్ణయానికి అవి ఆగ్రహోదగ్రమయ్యాయి. ఈ వర్గాలు బీజేపీకి దూరంగా జరిగైనా ఉండాలి లేదా వేరే పార్టీలో చేరిపోయయినా ఉండాలి. అందుకే బీజేపీ ఎంతో ఆందోళన చెందింది. అందుకే అగ్రవర్ణాలలో పేదలపై చర్చించింది. కొంతమంది బీజేపీ, కొంతమంది ఆరెస్సెస్ నేతలతో ఈ అంశాన్ని చర్చించింది. అప్పటికి దాన్ని రహస్యంగా ఉంచి ఈ నెల 7వ తేదీన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో బహిర్గతం చేసింది. అగ్ర కులాల్లో పేదలకు రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయం ప్రభుత్వం నాటకీయంగానూ, హఠాత్తుగానూ ప్రకటించింది. ఇది దశాబ్దాలుగా ఉన్న రిజర్వేషన్ విధానాన్నే ఇది సవాలు చేస్తోంది. అగ్రవర్ణాల ఆగ్రహాన్ని చల్లార్చడానికి దీనిని ఉద్దేశించారని ప్రత్యేకంగా చెపాల్సిన అవసరం లేదు. 2019లో పార్టీ పూర్తిగా దెబ్బతినకుండా ఈబీసీలకు కోటా నిర్ణయం ఏమేరకు ఆదుకుంటుందో చూడాల్సిందే. అగ్ర వర్ణాలలో ఆగ్రహం పెల్లుబుకుతున్నది ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే కాదు. అదే సమయంలో కోటాపై నిరసన కూడా అక్కడక్కడా కనిపిస్తోంది. గుజరాత్‌లో పటేల్స్, మహారాష్ట్రలో మరాఠాలు, హర్యానాలో ఝాట్‌లు, ఆంధ్ర ప్రదేశ్‌లో కాపులు, కేరళలో నాయర్లు దీనిపై ఆగ్రహంగా ఉన్నారు. పటేల్స్, మరాఠాలు, జాట్లు బీజేపీకి బలమైన పునాదిగా ఉన్నారు. వారే ఆ పార్టీకి ప్రధానమైన బలం. సానుభూతిపరులకు సైతం కులం సెంటిమెంటు సోకింది. వీరంతా పార్టీని కూకటివేళ్ళతో పెకలించివేసేందుకు సిద్ధమయ్యారు. ఈబీసీ కోటా నిర్ణయం ఈ కులాలన్నింటినీ సంతృప్తి పరిచేలా మంచి సంకేతాలను పంపుతోంది. బ్రాహ్మణులు, ఠాకూర్లు, వైశ్యులు ఈ కోటా వల్ల ప్రయోజనం పొందుతారు. ప్రజలలో నెలకొన్న ఆగ్రహం కారణంగానే, బీజేపీ మూడు రాష్ట్రాలలో మట్టి కరిచిందని ప్రచారంలో ఉంది. ఉద్యోగాలు రాని యువత ఇందులో ప్రధాన పాత్ర వహించిందంటున్నారు. అందుకే ఉద్యోగాలు రాలేదనే నిస్పృహలో ఉన్న యువతను ఆకట్టుకోవడానికి ఈబీసీ కోటా ప్రవేశపెట్టారంటున్నారు. ఈ నిర్ణయం



మాత్రమే బీజేపీ రహదారిని సులభసాధ్యం చేయలేదు. ఈ అంశం జ్యుడిషియల్ వ్యవస్థలో తీవ్రమైన పరిశీలనను ఎదుర్కొనాల్సి ఉంటుంది. మొదటిది రిజర్వేషన్లు 50శాతం మించకూడదని గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఒకటి కాగా, రెండోది రాజ్యాంగపరమైనది. ఆర్థికపరంగా వెనుకబాటుతనాన్ని ఎలా నిర్వచిస్తామనేది రాజ్యాంగానికి అందదు. ఈ అడుగు రాజ్యాంగపరంగా చెల్లుబాటుకాకపోవచ్చు. సామాజిక బహిష్కరణ, ఉద్యోగ రంగంలో ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలు దీనిని ప్రభావితం చేయవచ్చు. న్యాయపరంగా సవాలు చేసినప్పటికీ సుప్రీం కోర్టు సైతం దీనిని చూసీచూడనట్లు వ్యవహరించవచ్చు. ఏ రకంగా చూసుకున్నా ఈబీసీల కోటా అంశం న్యాయవ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఇదే నిజమైతే, కోర్టుపైనా వత్తిడి తప్పకపోవచ్చు. రాజ్యాంగపరమైన పరిష్కారాన్ని సైతం కోర్టు తోసిపుచ్చవచ్చు. అది చేయకపోతే, భారత న్యాయవ్యవస్థపై బురద జల్లినట్లే కాగలదు. ఇది సామాజిక న్యాయానికి అడ్డుగోడగా నిలిచే అవకాశముంది. ఇలాంటి అంశాలను సంప్రదాయ విధానాలలో చర్చించలేరు. ఎందుకంటే సుప్రీం కోర్టుకు అంత స్వేచ్ఛా స్వతంత్రాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ న్యాయ ప్రక్రియను ఒక జూదంలా మార్చి, తన పని కానిచ్చుకునేందుకు ఏమాత్రం వెనకాడదు. రాజకీయాలు ఎంతగా సిగ్గుమాలినవై పోయాయో ఈ ఒక్క అంశమే చెబుతోంది. అగ్ర వర్ణాలలో పేదలకు రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయం చరిత్రలో మొట్టమొదటిసారే అయినప్పటికీ కోటా మాదిరిగా ఇది కడా చాలా పాతదే. మండల్ రిజర్వేషన్ ఆదేశంలో పివి నరసింహారావు ప్రభుత్వం ఆర్థికంగా బలహీన వర్గాలకు పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అభిప్రాయపడింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, బీఎస్పీ అధినేత్రి మాయావతి అనేక పర్యాయాలు కేంద్రానికి అనేకమార్లు ఇదే అంశంపై లేఖలు రాశారు. 1980 లోక్‌సభ ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ సైతం ఈ హామీని ఇచ్చింది. ప్రభుత్వాలు విశ్వాసరహితంగా ప్రవర్తిస్తే, కోర్టులలో అవి క్లిష్టతరమైన పరిస్థితులను ఎదుర్కొనే అవకాశముంది. అంతేకాకుండా రిజర్వుడు తరగతుల వ్యతిరేకతను కూడా చవిచూడాల్సి రావచ్చు. అంటే బీజేపీ కచ్చితంగా గణించుకుని మరీ రిస్క్ తీసుకోవడానికి సాహసించిందనే చెప్పాలి. ఇంతవరకూ పాటించిన నియమాన్ని బీజేపీ ఉల్లంఘించి నిర్ణయం తీసుకున్నట్లే లెక్క. కేంద్ర నిర్ణయం కారణంగా సుప్రీం నిర్దేశించిన 50శాతం కోటా గాలికి కొట్టుకుపోయినట్లే. 50శాతమే రిజర్వేషన్లుండాలని మండల్ కమిషన్ కేసులో ఇందిరా సాహ్నీ తీర్పు తెలియజేస్తోంది. ఆదాయాన్ని ఆధారంగా చేసుకుని రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగాన్ని పరీక్షకు గురిచేయడమే కాగలదు. కానీ, ఈబీసీలకు పది శాతం కోటా ఇవ్వాలన్న కేంద్ర నిర్ణయం ఒక సాంకేతికమైన చర్యగా మిగిలిపోతుంది తప్ప రాజ్యాంగపరంగా నిర్వహణీయమైనదిగా ఉండదు. ఉద్యోగాల సృష్టిలో మోడీ ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్టగా ఇది మిగిలిపోతుంది.

రిజర్వేషన్లలో ఇంతవరకూ లబ్ధి పొందని అందరూ కేంద్ర నిర్ణయం వల్ల ప్రయోజనం పొందగలగడం ఆసక్తికరమైన అంశం. అంటే భారత దేశంలోని జనాభా ఒక కోటానో మరోటో అందిపుచ్చుకోవడానికి అర్హత సాధించారన్న మాట. ఎనిమిది లక్షల రూపాయల లోపు ఆదాయమున్న వారు ఈ పరిధిలోకి వస్తారన్న నిబంధన కారణంగా 95శాతం మంది ఈబీసీ కోటాకు అర్హత పొందుతారు. ఆదాయ పన్ను శాఖ, ఇతర సామాజిక సంస్థల సమాచారం దీనిని తెలియజేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు లేని అందరూ ఈబీసీ కోటా పరిధిలోకి వస్తారు. ఎస్సీ, ఎస్టీలు దేశ జనాభాలో దాదాపు 23శాతం ఉన్నారు. ఓబీసీలు 40 నుంచి 50శాతం ఉంటారు. ఇది అధికారికంగా అందుబాటులో ఉన్న గణాంకాలు. అంటే 27 నుంచి 37 శాతం జనాభాకు ఎటువంటి రిజర్వేషన్ సౌకర్యం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ క్యాటగిరిలో ఉన్న అన్ని ఉద్యోగాలు, విద్యా సంస్థల సీట్లు అగ్రవర్ణాల వారికి కేటాయించినట్లన్నమాట. ఇక్కడ అర్థం కాని విషయం ఒక్కటే ఈ కోటా క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఏ రకంగా మారుస్తుందనేది? ఈ దశలో ఏ రాజకీయ పార్టీకైనా నిజాలను మాట్లాడే సత్తా ఉందా అనేది ఆసక్తికరం. ప్రజలు దీనికోసమే ఎదురుచూస్తున్నారు. ఇది అన్ని పార్టీల వ్యూహమా? ప్రస్తుతం మనం రాజకీయాలు సృష్టించే భ్రాంతిలో మునిగితేలడానికి సిద్ధంగా ఉండాలని మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది. క్షుద్రమైన సామాజిక వ్యవస్థ నిర్వచించిన రాజ్యాంగ సంస్కృతిని చూడబోతున్నాం. అంతే తప్ప నైతికతకు కట్టుబడిన సిద్ధాంతాలకూ, కచ్చితమైన విధానాలకూ సంబంధించింది మాత్రం కాదు కాబోదు.

సంకల్ప యాత్ర చారిత్రాత్మకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ తలపెట్టి పూర్తి చేసిన ప్రజా సంకల్ప పాద యాత్ర ఆయన బలమైన సంకల్పానికి గుర్తుగా చరిత్రలో నిలుస్తుంది. 341రోజుల పాటు 3648 కిలోమీటర్లు సాగిన ఈ యాత్ర బహుశా దేశంలో ఎవరూ చేసి ఉండనిది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్ని స్పృశిస్తూ, కోట్లాది ప్రజల్ని నేరుగా కలవడం ద్వారా జగన్ ఒక మంచి సంప్రదాయాన్ని బలంగా ముందుకు తీసుకువెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాయకుల పాదయాత్రలకు, ప్రజాయాత్రలకు కొత్త అర్థాన్నిచ్చింది. గతంలో ఎన్నడో మహాత్మా గాంధీ తర్వాత వినోబా భావే, చంద్రశేఖర్ చేపట్టిన పాదయాత్రల్ని ఆధునిక కాలానికి పరిచయం చేసింది కీ.శే. రాజశేఖర్ రెడ్డి. తర్వాత చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా ఆ సంప్రదాయాన్నే కొనసాగించారు. తద్వారా ప్రజాస్వామ్యంలో ప్రభువులైన ప్రజల వద్దకే వెళ్లడం,రోజుల తరబడీ, నెలల తరబడీ వారితో నడవడం ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకోవడం మన రాష్ట్రానికి వన్నె తెచ్చింది. ఇప్పుడు జగన్ ఏకంగా సంవత్సరం రెండునెలల దాటి, ఏకబిగిగా ఎండావానలకు, శరీరశ్రమకు లోనైనా ప్రజలతో నడవడం అభినందనీయం. మధ్యలో తనపై దాడి జరిగినప్పటికీ కోలుకున్న వెంటనే నడక కొనసాగించడం స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజల సమస్యలు, ఆకాంక్షలు, ప్రాంతాల వెనుకబాటుతనం, జరగాల్సిన అభివృద్ధి తదితర విషయాల్ని నేరుగా తెలుసుకున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడగలరని భావించవచ్చు. పార్టీల మ్యానిఫెస్టోలైనా, అభివృద్ధికై ప్రణాళికలైనా అత్యున్నత స్థానం నుండి తయారై క్రిందికి రావడం కన్నా,క్షేత్ర స్థాయిలో తయారై అధినేత ద్వారా వస్తే వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. ప్రజాసంకల్ప యాత్ర ద్వారా అమూల్యమైన అనుభవాన్ని స్వంతం చేసుకున్న జగన్ దాన్ని ప్రజాశ్రేయస్సుకై వినియోగించడంలో విజయవంతం కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, మాజీఎంపి, పార్వతీపురం. 9440836931

ఈబీసీ కోటా మౌలిక ఆశయాలకే విరుద్ధం



-ఆర్. కృష్ణయ్య, అధ్యక్షుడు
జాతీయ బి.సి సంక్షేమ సంఘం
9000009164

- ఆదాయం లెక్కింపునకు శాస్త్రీయత కరవు
- నిజమైన పేదవారికి అన్యాయం
- వెనుకబాటుతనానికి ఆర్థిక ప్రాతిపదికను ఏ బీసీ కమిషన్ ఉదహరించలేదు
- రిజర్వేషన్ల సిద్ధాంతానికి పునాది సామాజిక వివక్షత మాత్రమే

(నిన్నటి సంచిక తరువాయి)

పేద వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని కోరడం చూడడానికి చాలా మంచిగా కనిపిస్తుంది. ఇది మౌలిక ఆశయాలకే విరుద్ధమైనది. పైగా ఆదాయం మొత్తాన్ని లెక్కించడానికి ఒక హేతుబద్ధమైన, శాస్త్రీయమైన విధానం లేదు. రెవెన్యూ అధికారులు మొత్తాన్ని లెక్కించడంలో అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడే అవకాశాలు ఉంటాయి. ఇందులో రాగద్వేషాలు పనిచేస్తాయి. వ్యాపారస్తుల, వ్యవసాయదారుల నికరాదాయాన్ని లెక్కించేందుకు శాస్త్రీయమైన విధానం లేదు. దీనివలన నిజమైన పేదవారు అన్యాయానికి లోనవుతారు. చివరకు సంపన్నులు, డబ్బున్న వాళ్లు తమ పలుకుబడి ఉపయోగించి ఆదాయం సర్టిఫికెట్లు పొందుతారు అనడంలో సందేహం లేదు. ఈ బీసీ స్కాలర్షిప్ల లో ఈ అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

రాజ్యాంగం ఏం చెబుతోంది

రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం వెనుకబడినతనం గుర్తించి రిజర్వేషన్లు పెట్టడానికి విద్యా,. ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లేని కులాలను గుర్తించి సాంఘిక విద్య వెనుకబాటుతనాన్ని ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టంగా పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 15 (4) మరియు 16 (4) ఆర్టికల్లో కూడా ఇదే అంశం స్పష్టం గా ఉంది. ఆర్థిక / వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఎక్కడా లేదు.

బీసీ కమిషన్స్ సిఫార్సులు ఎలా ఉన్నాయి

రిజర్వేషన్ల సిద్ధాంతానికి పునాది సామాజిక వివక్షత, సాంఘిక వెనుకబాటుతనం విద్యారంగంలో వెనుకబాటుతనమే కానీ ఆర్థికంగా వెనుక బాటుతనం మాత్రం కాదు ఈ విషయాన్ని రాజ్యాంగం ప్రకారం నియమించిన రెండు జాతీయ కమిషన్లు 1 మండల కమిషన్ రెండు కాక కలేల్కర్ కమిషన్ రిపోర్టు లలో స్పష్టంగా పేర్కొన్నాయి. ఇవే కాకుండా వివిధ రాష్ట్రాలలో 84 బీసీ కమిషన్‌లను నియమించారు ఈ ఒక్క కమిషన్ కూడా ఆర్థిక వెనుకబాటుతనం ప్రతిపాదికగా రిజర్వేషన్లు చెప్ప లేదు. రాష్ట్రంలోని మురళీధర్ కమిషన్ 1982 అనంతరామన్ కమిషన్ 1969 కర్ణాటకలోని మహా నూర్ కమిషన్, వెంకటస్వామి కమిషన్ చిన్నపరెడ్డి కమిషన్ ఇంకా ఇతర రాష్ట్రాలలోని కమిషన్లో కులం-కులం యొక్క సాంఘిక వెనకబాటుతనం, వారి ప్రాతినిధ్యాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని సిఫార్సు చేశారు.

సామాజిక శాస్త్రవేత్తల దృక్పథం ఏమిటి?

రాజ్యాంగ రచయితల దక్పథంలో గాని సామాజిక శాస్త్రవేత్తల దృక్పథంలో గాని కేవలం సామాజిక వివక్షత కారణంగానే రిజర్వేషన్లు పెట్టాలని స్పష్టంగా పేర్కొన్నారు. రిజర్వేషన్లపై అనేక సిద్ధాంతపరమైన చర్చలు చోటుచేసుకున్నాయి. తాత్విక, హేతుబద్ధ శాస్త్రీయ కోణంలో చర్చించారు. సమాజాన్ని సమాజ నిర్మాణాన్ని లోతుగా అధ్యయనం చేసిన సామాజిక శాస్త్రవేత్తలు కూడా కులపరమైన వెనుకబాటుతనాన్ని ఆధారంగా చేసుకొని రిజర్వేషన్లు పెట్టాలని సూచించారు. శతాబ్దాల తరబడి కుల వృత్తులు చేస్తూ విద్య, విజ్ఞానం, అధికారం, హోదా లకు ఈ కులాలను దూరంగా ఉంచబడింది. అందుకే కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు పెట్టాలని సూచించారు.

కోర్టు తీర్పులు ఎలా ఉన్నాయి.

రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికపై పెట్టాలనే విషయంపై కోర్టు లో సుప్రీం కోర్టు హైకోర్టులు ఇప్పటికీ గత 71 సంవత్సరాలుగా కొన్ని వందలసార్లు చర్చించారు. వందలాది తీర్పులు వచ్చాయి. అయితే మండల కమిషన్ తీర్పు తో సహా అన్ని తీర్పులు సామాజిక వెనుకబాటుతనం కులాల జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం ఆధారంగా తీసుకోవాలని తీర్పులు వచ్చాయి. మండల్ కమిషన్ కు ముందు అనేక సుప్రీంకోర్టు - హైకోర్టు తీర్పులు కూడా సామాజిక వెనుకబాటుతనమే ప్రాతిపదిక కులాన్ని సామాజిక వెనుకబాలుతనాన్ని పరామితిగా చేసుకొని రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పారు.

ఇక అసలు విషయానికి వస్తే ఈ దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టులు అధికారం ఎవరి చేతుల్లో ఉన్నాయి. 20 శాతం జనాభా ఉన్న అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వేఅయ్యి ఉంది. మరి వీటిని కూడా అన్ని కులాల జనాభా ప్రకారం రిజర్వ్ చేస్తే మన దేశంలో మన దేశంలో ప్రజలందరి ఆకలి, పేదరికం, నుంచి విముక్తులు అవుతారు కదా. వీటిని కూడా అన్ని సామాజిక గ్రూపులుగా ఎందుకు విభజించరాదు.? ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి 71 సంవత్సరాల వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ సిఫార్సులను 13 సంవత్సరాల సంవత్సరాలు చెత్త బుట్టలో వేశారు. చివరకు ఎన్ని అవాంతరాలు, అవరోధాలు, పోరాటాల తర్వాత 1993 నుంచి ప్రారంభమయ్యాయి. 56 శాతం జనాభా కలిగిన బి.సిలకు ఉన్నత ఉద్యోగాలలో ఈ నాటికి 14 శాతం దాటలేదు. జిల్లా కలెక్టర్లలో ఏ ఒక్క బీసీ కనిపించరు. అలాగే జిల్లా పోలీస్ సూపరింటెండెంట్. ప్రభుత్వ కార్యదర్శిగానో, అతి తక్కువగా కనిపిస్తారు. ఇంత అన్యాయానికి గురైన వారి గురించి బిజెపి పార్టీ నాయకులకు కనిపించదు. 20 శాతం జనాభా ఉండి 80% పదవులు 71 సంవత్సరాలుగా అనుభవిస్తున్న అగ్రకులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని జ్ఞానోదయం కలగడం లో ఉన్న హేతుబద్ధత ఏమిటి? అగ్రకులాల రిజర్వేషన్లకు బీసీలు స్వాగతం పలుకుతారు. ఎప్పుడు బి.సిల జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు అన్ని రంగాలలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో కల్పిస్తే అప్పుడే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

బీసీలకు ఇంతవరకు అన్యాయం జరిగిన రంగాలలో వాటా కావాలి. బీసీలకు ఏ రంగంలో న్యాయం జరిగింది. ఏ రంగం చరిత్ర చెప్పిన అన్యాయాల కనిపిస్తుంది. స్వాతంత్రం లభించి 71 సంవత్సరాలు గడిచిన నడుస్తున్న 54 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీయ రంగాల్లో 12% ప్రాతినిధ్యం లేదు. దేశంలోని 2600 బీసీ కులాల్లో 2550 బిసి కులాల వారు ఇంత వరకు కులాల వారు ఇంత వరకు అసెంబ్లీ పార్లమెంటులో అడుగు పెట్టలేదు. దేశంలోని 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలకు ఇంత వరకు పార్లమెంటులో ప్రాతినిధ్యం లేదు. అలాగే 29 గవర్నర్ పదవులలో ఒక్క గవర్నర్ పదవి కూడా బీసీలకు ఇవ్వలేదు. 245 ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ పదవులలో, ఇరవైఒక్క జాతీయ బ్యాంకుల చైర్మన్ పదవులలో బీసీలకు ఇవ్వలేదు. ఇలా రాజకీయ పదవులలో బీసీలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుంది. మెజారిటీ ప్రజలు ఉన్నప్పటికీ ఇంతవరకు ప్రధానమంత్రి పదవి ఒక్క మోడీ తప్ప భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, స్పీకర్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లాంటి పదవులు బి.సిలకు అవకాశం ఇవ్వలేదు. ఇలా అన్ని రాజకీయ అధికార పదవులలో 50% కోటా ఇవ్వవలసిన అవసరాన్ని ఈ రోజు బి.జె.పి పరోక్షంగా బీసీలకు గుర్తు చేస్తోంది. అగ్రకులాల్లో పేదవారి పేదరికం 10 శాతం రిజర్వేషన్లు పెడితే పేదరికం పోదు. వారి పేదరిక నిర్మూలన జరుగాలంటే ఆర్థిక పరమైన ప్యాకేజీలు సబ్సిడీ రుణాలు, స్వయం ఉపాధి పథకాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్ లాంటి పథకాల ద్వారా ఈ కులాలకు న్యాయ జరుగుతుంది.





టిమ్ కుక్ జీతం రూ. 110 కోట్లు

వాషింగ్టన్: యాపిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టిమ్‌కుక్ 2018లో అందుకున్న మొత్తం వేతనం ఎంతో తెలుసా..? 15.7 మిలియన్ డాలర్లు.. అంటే భారత కరెన్సీలో దాదావు రూ. 110కోట్ల పైమాటే. కాగా.. ఇందులో రూ. 84కోట్లు బోనస్ రూపంలోనే తీసుకున్నారట. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్ సందర్భంగా యాపిల్ ఈ వివరాలను పేర్కొంది.

గతేడాది టిమ్ అందుకున్న వేతనంలో 3 మిలియన్ డాలర్లు మూల వేతనం కాగా.. 12 మిలియన్ డాలర్ల బోనస్, 6,80,000 డాలర్లు ఇతర పరిహారాల కింద చెల్లించినట్లు యాపిల్ తెలిపింది. గతేడాది యాపిల్ ఉత్పత్తుల విక్రయాలు భారీగా పెరిగినందువల్లే బోనస్ కూడా ఎక్కువగా ఇచ్చినట్లు వెల్లడించింది.

2018లో 265.6 బిలియన్ డాలర్ల మేర విక్రయాలు జరిపాం. కార్యకలాపాల ద్వారా కంపెనీకి 70.9 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఇది 16శాతం ఎక్కువ. అందుకే మా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల వేతనం, బోనస్‌లను పెంచాం అని యాపిల్ ఫైలింగ్స్‌లో పేర్కొంది. 2011లో టిమ్‌కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఇంత భారీ వేతనం తీసుకోవడం ఇదే తొలిసారి. 2016లో టిమ్‌కుక్ వేతనం 8.7 మిలియన్ డాలర్లు కాగా.. గతేడాది 12.8 మిలియన్ డాలర్ల జీతం అందుకున్నారు.

బిజినెస్

9-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,198.13
గరిష్ఠం	36,236.70
కనిష్ఠం	35,734.01
ముగింపు	**36,212.91**
మార్పు (పా)	231.98
మార్పు (శా)	0.64

&

నిఫ్టీ	
ఆరంభం	10,862.40
గరిష్ఠం	10,863.45
కనిష్ఠం	10,757.15
ముగింపు	**10,855.15**
మార్పు (పా)	53.00
మార్పు (శా)	0.49

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,350.89	+56.58	+0.50
S&P BSE SENSEX Next 50	32,611.62	-8.56	-0.03
S&P BSE 100	11,128.57	+47.21	+0.43
S&P BSE Bharat 22 Index	3,494.48	+9.96	+0.29

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DBCORP	182.65	+12.95	+7.63
SOBHA	479.60	+25.90	+5.71
GMRINFRA	16.85	+0.80	+4.98
SBILIFE	642.20	+29.30	+4.78
NOCIL	168.80	+7.25	+4.49

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TATASTEELPP	59.55	-6.60	-9.98
GRUH	234.30	-21.70	-8.48
LAKSHVILAS	77.15	-5.80	-6.99
DBL	391.30	-20.15	-4.90
SAIL	52.25	-2.15	-3.95

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PRAJIND	144.80	155.44	11584226
SUPREMEIND	1047.25	129.2	1248885
YESBANK	186.40	114.3	6069275
GRUH	234.30	97.12	4054951
EDELWEISS	178.15	96.6	5320707

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**70.4418**	యూరో	**80.7099**
యన్	**64.71**	పౌండ్	**89.7231**

క్యూ-3పై సానుకూల అంచనాలు

● లాభాల్లో ముగిసిన మార్కెట్లు ● తగ్గుతున్న అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధ భయాలు ● 232 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 53 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● రూ. 33 వేలకు చేరువలో బంగారం ధర



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాడు లాభాల్లో ముగిశాయి. అమెరికా-చైనాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు తగ్గుముఖం పడుతుండటంతో పాటు కార్పొరేట్ కంపెనీల మూడో త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు ఉండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్ను బలపరిచింది. చివరి గంటలో కొనుగోళ్లు మార్కెట్లకు కలిసొచ్చాయి. బ్యాంకులు, ఆటోమొబైల్, వినియోగ రంగ షేర్లు రాణించగా.. లోహ, విద్యుత్, పీఎస్‌యూ బ్యాంకులు నష్టాలను మూటగట్టుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 232 పాయింట్లు పెరిగి 36,213కు పెరిగింది. నిఫ్టీ 53 పాయింట్లు లాభపడి 10,855కు చేరుకుంది. నిఫ్టీలోని 50 స్టాకుల్లో 24 స్టాకులు లాభాల్లో ముగిశాయి. యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, టాటా మోటార్స్, హెచ్డీఎఫ్సీ, యూపీఎల్ తదితర సంస్థలు లాభాలను చవిచూశాయి. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, భారత్ పెట్రోలియం, భారతి ఇన్ఫ్రాటెల్, సిప్లా తదితర సంస్థలు నష్టాలను మూటగట్టుకున్నాయి. ఎన్ఎస్ఈలో యాక్సిస్ బ్యాంకు, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా మోటార్స్, యూపీఎల్ తదితర కంపెనీల షేర్లు లాభపడ్డాయి. గెయిల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, యస్ బ్యాంకు, భారతి ఇన్‌ఫ్రాటెల్ తదితర కంపెనీల షేర్లు నష్టపోయాయి. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.70.60 వద్ద కొనసాగుతోంది.

రూ. 33 వేలకు చేరువలో బంగారం: పసిడి ధరకు రెక్కలొచ్చాయి. వరుసగా మూడో రోజు ధర పెరగడంతో దేశీయ మార్కెట్లో బంగారం ధర రూ. 33వేలకు చేరువైంది. బుధవారం 10 గ్రాముల పసిడి ధర రూ. 110 పెరిగి రూ. 32,800లకు చేరింది. పెళ్లిళ్ల సీజన్ దగ్గరపడుతుండటంతో స్థానిక నగల వ్యాపారుల నుంచి బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయి. దీంతో ధర పెరిగిందని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ మూడు రోజుల్లో పసిడి ధర రూ. 300 పెరిగింది.

ఇక వెండి ధర కూడా బంగారం దారిలోనే పయనించింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో బుధవారం ఒక్కరోజే రూ. 300 పెరిగింది. దీంతో బులియన్ మార్కెట్లో కేజీ వెండి ధర రూ. 40,100 పలికింది. కాగా.. అంతర్జాతీయంగా ఈ లోహాల ధరలు కాస్త తగ్గాయి. న్యూయార్క్ మార్కెట్లో పసిడి స్వల్పంగా తగ్గి ఔన్సు ధర 1,283.10 డాలర్లుగా ఉంది. వెండి ధర కూడా 0.26శాతం తగ్గి ఔన్సు ధర 15.67డాలర్లు పలికింది.

కెనడా వైపు చూస్తున్న యువత

ట్రంప్ నిర్ణయాలతో మారుతున్న భారత యువత మనసు



● ఇతర దేశాల్లో ఉపాధి కోసం ప్రయత్నాలు ● సులువైన వలస విధానాన్ని అమలు చేస్తున్న కెనడా ● బ్రిటన్, ఫ్రాన్స్ తదితర దేశాలు కూడా

ముంబయి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలసీల కారణంగా విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే వారిలో కెనడా, బ్రిటన్‌ల పట్ల పాపులారిటీ బాగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. భారతీయులు సహా విదేశాల్లో ఉద్యోగం చేసేందుకు వెళ్లాలనుకునే వారు కెనడా, బ్రిటన్‌లపై ఎక్కువ ఆసక్తి చూవుతున్నారని తెలిపింది. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిలోకి వచ్చిన తర్వాత ఆ దేశ వలస పాలసీలను, హెచ్1-బీ వీసా విధానాలను కఠినం చేస్తున్న నేపథ్యంలో చాలా మంది వేరే దేశాల్లో అవకాశాల కోసం చూస్తున్నారు.

కెనడా సులువైన వలస్ విధానాలతో విదేశీయులను ఆహ్వానిస్తుండటం, బ్రిటన్ వలసవిధానాల్లోనూ వస్తున్న మార్పుల నేపథ్యంలో విదేశీయులు ఉద్యోగాల కోసం ఈ దేశాలను ఎంపిక చేసుకుంటున్నారని నివేదిక స్పష్టంచేసింది. భారతీయులకు, లాటిన్ దేశాల ప్రజలకు కెనడా ప్రత్యామ్నాయ ఎంపికగా మారిందని పేర్కొంది. టెక్నాలజీ, పరిశోదన, ఆర్థిక రంగాల్లో ఎక్కువ జీతం లభించే ఉద్యోగాల కోసం ఎక్కువగా వెతుకుతున్నారని ఇన్‌డీడ్ అనే వెబ్‌సైట్ తన నివేదికలో వెల్లడించింది.

అత్యంత నిపుణులైన భారతీయులు అమెరికాలో ఉద్యోగం కోసం కలలు కంటుంటారని, అయితే ట్రంప్ వీసా పాలసీల ప్రభావం అలాంటి వారిపై పడుతోందని తెలిపింది. దీంతో వారు కెనడా, బ్రిటన్ దేశాల వైపు చూస్తున్నారని పేర్కొంది. 2017 మధ్య నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమైందని వెల్లడించింది. హెచ్1-బీపై కఠిన నిబంధనలు, వీసా ప్రాసెసింగ్‌లో తీవ్ర జాప్యం జరిగిన సమయంలో ఉద్యోగార్థులు ఇతర దేశాలపై బాగా ఆసక్తి కనబరిచినట్లు నివేదిక తెలిపింది. 2016 ఆగస్టు నుంచి 2018 జులై మధ్య భారతీయులు అమెరికాలో ఉద్యోగం కోసం వెతకడం 60 శాతం నుంచి 50శాతానికి తగ్గిందని, అదే సమయంలో కెనడాలో 6శాతం నుంచి 13శాతానికి పెరిగిందని వెల్లడించింది.

ముందుండేది ఇండియానే

● 2019-20 ఆర్థిక వృద్ధి రేటు 7.5 శాతం ● మరికొన్ని సంవత్సరాలు ఇదే వృద్ధి రేటు ● రాజకీయ అనిశ్చితి ఏర్పడే అవకాశాలు ● హెచ్చరించిన వరల్డ్ బ్యాంక్



న్యూఢిల్లీ: ప్రపంచంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, 2019-20లోనూ తన స్థానాన్ని నిలువుకోనుందని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. 2017-18లో నమోదైన వృద్ధి రేటు 6.7 శాతం కాగా, అది ఈ ఆర్థిక సంవత్సరం 7.3 శాతానికి చేరవచ్చని అంచనా వేసిన ప్రపంచ బ్యాంక్, వచ్చే సంవత్సరం 7.5 శాతం వృద్ధి రేటు నమోదు కావచ్చని పేర్కొంది. గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్టస్ (జీఈపీ)ని విడుదల చేసిన వరల్డ్ బ్యాంక్, మరికొన్ని సంవత్సరాల పాటు ఇండియా ఇదే విధమైన వృద్ధి రేటును కొనసాగిస్తుందని తెలిపింది.

ఇదే సమయంలో దక్షిణాసియాలో పలు దేశాల్లో ఎన్నికలు జరగనున్నాయని గుర్తు చేసిన వరల్డ్ బ్యాంక్, రాజకీయ అనిశ్చితి ఏర్పడవచ్చని తెలిపింది. ఈ కారణంతో వృద్ధి రేటు మందగించే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఇక ప్రపంచ సగటు వృద్ధి 2.9 శాతానికి తగ్గనుందని, వచ్చే రెండేళ్లూ 2.8 శాతంగా ఉండవచ్చని అంచనా వేసింది. ఉత్పత్తి రంగం నెమ్మదించడమే ఇందుకు కారణమని అభిప్రాయపడింది.

సోనియా, రాహుల్‌లకు నోటీసులు జారీ చేసిన ఐటీ శాఖ

● 2011-12 ఆర్థిక సంవత్సరంలో ఆదాయాన్ని తక్కువ చేసి చూపించారు ● ఇద్దరూ కలసి జరిమానా సహా రూ. 100 కోట్లు చెల్లించాలి ● ఉద్దేశపూర్వకంగానే పన్ను ఎగవేశారు



న్యూఢిల్లీ: యూపీఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీలకు ఆదాయవు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఉద్దేశ పూర్వకంగా పన్ను ఎగవేశారని నోటీసులో పేర్కొంది. 2011-12 ఆర్థిక సంవత్సరానికి గాను వీరిద్దరూ రూ. 300 కోట్ల ఆదాయాన్ని తక్కువ చేసి చూపించారని తెలిపింది. ఆ సంవత్సరం రాహుల్ ఆదాయం రూ. 155 కోట్లు అయినప్పటికీ... రూ. 68 లక్షల ఆదాయాన్ని మాత్రమే చూపించి, ఆ మొత్తానికే పన్ను చెల్లించారని పేర్కొంది. రూ. 155.41 కోట్లకు సంబంధించి సోనియాగాంధీ... రూ. 155 కోట్లకు సంబంధించి రాహుల్ గాంధీలు జరిమానాతో కలిపి రూ. 100 కోట్లు చెల్లించాలని సూచించింది.

మహిళా శిశు శాఖతో కలిసి ట్విట్టర్ 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు'

న్యూఢిల్లీ: కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, సామాజిక మాధ్యమ సంస్థ ట్విట్టర్, హ్యూమన్ రైట్స్ సంస్థ 'బ్రేక్ త్రూ' కలిసి సంయుక్తంగా 'వెబ్ వండర్ ఉమెన్'ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా, రైజింగ్ ఇండియన్ ఉమెన్ అచీవర్‌ను ఎంపిక చేస్తామని, ఈ నెల 31 వరకూ నామినేషన్లను పంపించవచ్చని ట్విట్టర్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ కోలిన్ క్రోవెల్ వెల్లడించారు. షార్ట్‌లిస్ట్ అయిన వారు ఇచ్చే ప్రజెంటేషన్లను కేంద్ర మంత్రి మేనకాగాంధీ స్వయంగా పరిశీలించి, విజేతలను ఎంపిక చేస్తారని తెలిపారు. భారత ప్రజలు ఎవరైనా తమకు నచ్చిన మహిళలను నామినేట్ చేయవచ్చని అన్నారు.

ఎఫ్ఐఏపీఓ చాలెంజ్‌కి సదా మద్దతు



హైదరాబాద్: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ శాకాహారం తీసుకునేలా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యనిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఏపీఓ) చేపట్టిన 21 కంపాసియన్ చాలెంజ్‌కి సినీ నటి సదా సయీద్ మద్దతు పలికింది. శాకాహారం తీసుకునేవారు క్రూరత్వం లేకుండా ఉంటారని, తాను ఎన్నో ఏళ్లుగా శాకాహారినని పేర్కొంది. డెయిరీ పరిశ్రమలో ఆవులు తదితరాలను ఎంతగా హింసిస్తున్నారో ఇటీవలే తెలుసుకుందని, జంతు సంరక్షణ పోరాటం ఒక్కక పులులు, ఏనుగులకు మాత్రమే పరిమితం కారాదని అభిప్రాయపడింది. ఈ నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ కనీసం 21 రోజుల పాటన్నా పూర్తి జంతుప్రియులుగా, శాకాహారులుగా ఉండాలని కోరింది.

ఏఐ టెక్నాలజీతో అప్పో ఆర్ 15 ప్రో



న్యూఢిల్లీ: ఆర్టిఫీషియల్ టెక్నాలజీతో కూడిన సరికొత్త స్మార్ట్‌ఫోన్ ఆర్ 15 ప్రోను అప్పో భారత మార్కెట్లోకి విడుదల చేసింది. 6.28 అంగుళాల స్క్రీన్‌తో లభించే దీని ధర రూ. 25,999లుగా నిర్ణయించినట్టు సంస్థ ప్రకటించింది. ఫోటోలు అద్భుతంగా సరికొత్త సెన్సార్, ఐఎమ్ఎక్స్519 టెక్నాలజీ ఇందులో ఉన్నాయని, ఫ్రంట్ కెమెరా 20 మెగాపిక్సెల్తో మరియు 3డీ లైటింగ్ టెక్నిక్తో ఉంటుందని సంస్థ భారత డిజైన్ బ్రాండ్ డైరెక్టర్ విల్ యాంగ్ వ్యాఖ్యానించారు. ఈ ఫోన్ అమెజాన్ డాట్ ఇన్ ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుందని అన్నారు.

హీరో ఎలక్ట్రానిక్స్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్

న్యూఢిల్లీ: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన కనెక్టెడ్ డివైస్‌ను అందించనున్నట్టు హీరో ఎలక్ట్రానిక్స్ వెల్లడించింది. క్లౌడ్ కంప్యూటింగ్ తదితర విభాగాల్లో తక్కువ ఖర్చుతో అనుకున్న పని జరగాలంటే ఏఐ ఎంతో అవసరమని నమ్మే తమ రీసెర్చ్ టీమ్ ఈ ప్రొడక్టులను రూపొందించిందని సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఉజ్వల్ ముంజాల్ తెలిపారు. ఇటీవల జరిగిన సీఈఎస్ 2019లో ఈ ప్రొడక్టులను తొలిసారిగా ప్రదర్శించినప్పుడు మంచి స్పందన వచ్చిందని అన్నారు.

వాట్సాప్‌లో మరో ఆకర్షణీయ ఫీచర్: ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌లో మరో అద్భుతమైన ఫీచర్ రాబోతోంది. సోషల్ మీడియాలో డేటా చోరీ వార్తలు భయపెడుతున్న తరుణంలో వాట్సాప్ ఒక సరికొత్త ఫీచర్‌ను త్వరలోనే లాంచ్ చేయనుంది. వాట్సాప్ వినియోగదారుల సంభాషణలు ఇతరులు చూడకుండా కాపాడేందుకు ఆండ్రాయిడ్ వెర్షన్లో వాట్సాప్‌కు ఫింగర్ ప్రింట్ అథెంటికేషన్ ఆప్షన్ తీసుకరానుంది. ఇకపై వాట్సాప్ యాప్‌ను ఓపెన్ చేయాలంటే వేలిముద్ర అవసరమని మంగళవారం వెల్లడైన ఒక నివేదిక తెలిపింది.

రెండో రోజు భారత్ బంద్ పాక్షికం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్ రెండో రోజు పాక్షికంగా జరిగింది. చాలా ప్రాంతాల్లో బంద్ ప్రభావం కనిపించకపోగా, కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. కార్మిక సంఘాల నాయకుల చేపట్టిన బంద్ బెంగాల్‌లో కొంత హింసాత్మకంగా మారింది. బెంగాల్‌లో రోడ్డుపైకి వచ్చిన వాహనాలపై ఆందోళన కారులు రాళ్లు రువ్వడంతో వాహనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలువున్న సీపీఎం నేత సుజన్ చౌదరీను పోలీసులు అరెస్ట్ చేయడంతో అక్కడ కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. దేశ వ్యాప్తంగా వామపక్షాలు, కార్మిక సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. మహారాష్ట్ర వ్యాప్తంగా 32వేల మంది కార్మికులు బంద్‌ను పాటిస్తున్నారు. కార్మికుల హక్కులకై వారు డిమాండ్ చేస్తున్నారు. కేరళలో కూడా రెండో రోజు బంద్ కొనసాగుతోంది. తిరువనంతపురంలో రైలు పట్టాలపై కార్మికులు బైఠాయించడంతో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లోనూ కార్మికులు తెల్లవారుజాము నుంచే రోడ్లమీదకు వచ్చి నిరసనలు తెలువుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ముందు కార్మిక సంఘాలు 12 డిమాండ్‌లను ఉంచిన విషయం తెలిసిందే. రెండు రోజుల బంద్‌కు పది ట్రేడ్ యూనియన్లు మద్దుతు ప్రకటించాయి.

భవిష్యత్తు 'బ్రీజ్' రైళ్లదే



● హైడ్రోజన్, ఆక్సిజన్‌లే ఇంధనం ● అభివృద్ధి చేస్తున్న ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టం ● బ్రిటన్‌లో ప్రక్రియ ప్రారంభం ● 2021 నాటికి వంద ఇంజన్ల అభివృద్ధి లక్ష్యం

న్యూఢిల్లీ: సుదూర ప్రాంతాలకు చౌకగా, సౌకర్యవంతంగా వెళ్లాలంటే రైలు ప్రయాణం ఉత్తమం. కానీ వీటిని నడపాలంటే బోలెడంత డీజిల్ లేదా విద్యుత్ ఖర్చు చేయాలి. డీజిల్ లోకోతో పర్యావరణానికి జరిగే నష్టం అంతా ఇంతా కాదు. మరోపక్క, అవసరమైన విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియవల్ల పర్యావరణానికి ఇబ్బందులే. అందుకే భవిష్యత్తు బ్రీజ్ రైళ్లదే అంటున్నారు నిపుణులు.


విశేషం ఏమిటంటే, వీటికి డీజిల్ అక్కర్లేదు, కరెంటు అవసరం ఉండదు. హైడ్రోజన్, ఆక్సిజన్ మిశ్రమమే ఇంధనం. పైగా శబ్దకాలుష్యం కూడా లేకపోవడం అదనవు ప్రయోజనం. విద్యుత్ ఇంజన్ల కోసం ప్రస్తుతం పట్టాల వెంబడి విద్యుద్దీకరణకు చేస్తున్న కోట్ల ఖర్చు కూడా మిగులుతుంది. ప్రస్తుతం బ్రిటన్‌లో ఈ కొత్త తరహా లోకోమోటివ్‌కు సంబంధించిన పనులు జోరుగా సాగుతున్నాయి. ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టం ఈ ఇంజన్ ను అభివృద్ధి చేస్తోంది.

అన్నీ అనుకున్నట్లు సాగితే 2021 నాటికి 100 ఇంజన్లు తయారు చేయాన్నది ఈ కంపెనీ లక్ష్యం. ఈ ఇంజన్లకు ప్రధాన ఇంధనం హైడ్రోజన్. ఇందుకోసం భారీ ఇంధన ట్యాంక్‌ను నెలకొల్పి అందులో హైడ్రోజన్ గ్యాస్ రూపంలో నిల్వ చేస్తారు. దీనికి ఆక్సిజన్ మిక్స్ కావడం ద్వారా మోటారు తిరిగి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఆ విద్యుత్‌తో ఇంజన్ నడుస్తుంది. ఇంజన్ వాడుకోగా మిగిలిన విద్యుత్‌ను ఇంజన్‌లోని ఓ భాగంలో ఏర్పాటు చేసిన లిథియం బ్యాటరీలు నిల్వ చేసుకుంటాయి.

ప్రమాదం జరిగినప్పుడు హైడ్రోజన్ లీక్‌కాకుండా పైపులన్నీ బ్లాక్ అయిపోయేలా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఇంజిన్ నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. ఎటువంటి కాలుష్య ఉద్గారాలను విడుదల చేయదు. ఒక సింగిల్ ట్యాంక్ హైడ్రోజన్ ట్యాంక్‌తో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో ఏకబిగిన రైలు వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించగలదు. కొత్త రైలును తయారు చేయడానికి ఎక్కువ మొత్తం వ్యయం అవుతుండడంతో అల్‌స్టం ప్రతినిధులు ప్రస్తుతం బ్రిటన్‌లో వినియోగంలో ఉన్న విద్యుత్ ఇంజిన్లనే బ్రీజ్ ఇంజన్లుగా మార్పు చేస్తున్నారు. బ్రీజ్ ఇంజన్‌తో రైళ్లు పట్టాలపై పరిగెత్తడం ప్రారంభమైతే పర్యావరణానికి ఉపయుక్తంగంగా ఉండడమేకాక ప్రయాణికులు కూడా హాయిగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందని బ్రిటన్ రైల్వే మంత్రి ఆండ్రూ జోన్స్ చెబుతున్నారు.

సేవా లోపం ఆరోపణలపై ఓలాకు జరిమానా

● ఓలా వల్లే తాను పరీక్ష రాయలేకపోయానని ఓ విద్యార్థి ఫిర్యాదు ● బుక్ చేసిన తరువాత ఫోన్‌కి వచ్చిన డ్రైవర్ వివరాలు ● పలుమార్లు ఫోన్ చేస్తే వస్తున్నానని చెప్పి చివరికి సర్వీస్ క్యాన్సిల్



హైదరాబాద్: ప్రముఖ క్యాబ్ సర్వీస్ సంస్థ ఓలాకు వినియోగదారుల ఫోరం జరిమానా విధించింది. కస్టమర్‌కు అందించే సర్వీస్ లోపం వల్ల అతను నష్టపోయాడని భావించిన కోర్టు ఫిర్యాదు దారునికి రూ.10 వేల పరిహారం, కోర్టు ఖర్చుల కింద మరో రూ.2 వేలు చెల్లించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే...రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ హరిపురం కాలనీకి చెందిన ఎన్.శ్రీధర్ 2017 మే 27న కేశవ మెమోరియల్ కళాశాలలో జరిగిన ఎల్ఎల్ఎం పరీక్షకు హాజరు కావల్సి ఉంది. దీంతో ఆయన ఏఎన్ఐ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన ఓలా క్యాబ్‌ను బుక్ చేశాడు.

బుకింగ్‌ను ఖాయం చేస్తూ క్యాబ్ నంబరు, డ్రైవర్ సుధీర్ పేరుతో శ్రీధర్ సెల్‌ఫోన్‌కు మెసేజ్ పంపారు. 2.30 గంటలకు పరీక్ష కావడంతో శ్రీధర్ క్యాబ్ డ్రైవర్‌కు ఫోన్ చేశాడు. రెండు నిమిషాల్లో వస్తున్నానన్నాడు. అయితే రాలేదు. పలుమార్లు శ్రీధర్ ఫోన్ చేయగా వస్తున్నానని చెప్పిన డ్రైవర్ చివరికి బుకింగ్ రద్దు చేసినట్లు తెలిపాడు. దీంతో శ్రీధర్ సరైన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోలేకపోయాడు.

క్యాబ్ సంస్థ నిర్లక్ష్యం వల్లే తాను పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోలేకపోయానని శ్రీధర్ రంగారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాడు. బెంగళూరులోని సంస్థ నిర్వాహకుడు, కూకట్‌పల్లిలోని దాని శాఖ నిర్వాహకుడు, డ్రైవర్ సుధీర్‌లను ప్రతివాదులుగా చేర్చాడు. కేసు విచారించిన న్యాయమూర్తి ఓలా సంస్థ లోపం ఉందని తేల్చి ఈ విధంగా తీర్పు చెప్పింది.

మార్కెట్లో రోజర్ డుబుఇస్ కొత్త ప్రొడక్టులు



హైదరాబాద్: ఎక్స్‌కాలిబర్ స్పైడర్ అల్టిమేట్ కార్బన్ పేరిట ప్రపంచ మార్కెట్లో రోజర్ డుబుఇస్ మరో కొత్త చేతి గడియారాన్ని విడుదల చేసింది. వినూత్న సాంకేతికత, ఆధునికత దీని సొంతమని, ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో వీటిని తయారు చేశామని సంస్థ వెల్లడించింది.

సూర్య
హైదరాబాద్
గురువారం
10 జనవరి 2019

ఉద్యోగాలే లేనప్పుడు ఈబీసీ రిజర్వేషన్లు కల్పించి ఏమి ప్రయోజనం?



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకురావాలను కుంటు న్న ఈబీసీ రిజర్వేషన్లపై చాలా మంది కోర్టుకు వెళ్లే అవకాశం ఉందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ అన్నారు. అగ్ర వర్ణ పేదల కు 10 శాతం రిజర్వేషన్లపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఇప్పటికే ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లనే సక్రమంగా అమలు చేయడం లేదని చెప్పారు. ఉద్యోగాల్లో సామాజిక సమతుల్యత లేదని విమర్శించారు. రెండు, మూడు శాతం జనాభా ఉన్న వర్గాలకే ఉన్నత పదవులు దక్కుతున్నాయని చెప్పారు. నోట్ల చలామణీ రద్దు వల్ల పరిశ్రమల్లో భారీ సంఖ్యలో ఉద్యోగాల కోత పడిందని రామ్ గోపాల్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే లేనప్పుడు ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు అర్థమే లేదని చెప్పారు. ఈబీసీ రిజర్వేషన్ల బిల్లు పేదల కోసం తెచ్చింది కాదని, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చారని విమర్శించారు. ఈబీసీలకు నిజంగా న్యాయం చేయాలనుకుంటే మూడేళ్ల క్రితమే బిల్లును తీసుకురావాల్సిందని చెప్పారు. ఎవరి కోసం ఈ బిల్లును తీసుకువస్తున్నామని చెబుతున్నారో నిజంగా ఆ వర్గాలకు న్యాయం జరగదని అన్నారు.

రైలు పట్టాలపై బాంబు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఓ రైల్వే ట్రాక్‌పై బాంబు కలకలం సృష్టించింది. స్థానిక అశోక్‌నగర్‌లోని రైలు పట్టాలపై అనుమానాస్పద వస్తువును గుర్తించిన స్థానికులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఆ వస్తువును బాంబుగా గుర్తించారు. వెంటనే స్క్వాడ్‌ను పిలిపించి బాంబును నిర్వీర్యం చేసినట్లు తూర్పు రైల్వే సీపీఆర్‌వో నిఖిల్ కుమార్ తెలిపారు. ఘటనతో రైళ్ల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. బాంబును నిర్వీర్యం చేసిన తరువాత ట్రాక్‌పై రైళ్ల రాకపోకలను పునరుద్ధరించినట్లు నిఖిల్ వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తోడబుట్టిన అన్నాచెల్లెళ్లకు ఘనంగా బాల్య వివాహం



బ్యాంకాక్ : బౌద్ధ ధర్మం ప్రకారం ఒకే కాన్పులో అమ్మాయి, అబ్బాయి పుడితే వారు గత జన్మలో ప్రేమికులని విశ్వసిస్తారు. గతంలో వారు ప్రేమికులు కాబట్టే ఈసారి వారు జంటగా పుట్టారని నమ్ముతారు. వారిద్దరికీ పెళ్లి చేయకపోతే భవిష్యత్తులో కష్టాలు ఎదుర్కొంటారని చెబుతారు. అందుకే ఇలా పుట్టిన వారికి ఘనంగా పెళ్లి చేస్తారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఇప్పుడు అటువంటి వివాహమే జరిగింది. అమర్నసన్ సుత్రోన్ మలిరాట్, పాచారాపర్న్ దంపతులకు 2012లో గిటార్, కివీ జన్మించారు. ఒకే కాన్పులో మగ, ఆడ పిల్లలు పుట్టడంతో అప్పుడే వారిద్దరికీ పెళ్లి చేసి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో గిటార్, కివీలకు ఆరేళ్లు నిండగానే ఇటీవల ఘనంగా వివాహం చేశారు. 2012లో ఆడ, మగ కవల పిల్లలు గిటార్, కివీలకు జన్మ ఇచ్చారు. పుట్టిన వెంటనే వాళ్లద్దరికీ పెళ్లి చేయాలని నిర్ణయించారు. సంప్రదాయంలో భాగంగా చిన్నారులు ఇద్దరితోనూ తొలుత కొన్ని ఆటలు ఆడించారు. వరుడు గిటార్ తొమ్మిది తలుపులను దాటుకుంటూ వధువును కలిశాడు.

ఆమెను పెళ్లాడేందుకు గిటార్ 2 లక్షల భాట్ (రూ. 4.37 లక్షల కట్నం), రూ. 8 వేలు విలువ చేసే బంగారాన్ని ఇచ్చాడు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అయితే, ఈ వివాహం నమ్మకం మాత్రమే. జీవితాంతం కలసి ఉండరు. అన్నా చెల్లెళ్లుగానే ఉంటారు. యుక్తవయసు వచ్చిన తరువాత ఎవరికి నచ్చిన వారిని వారు పెళ్లి చేసుకుంటారు.

మార్షల్ ఆర్ట్స్ ఫైటర్‌ను బెదరించిన దొంగ



- షేపులు మారిపోయేలా చావగొట్టిన యువతి!
- బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో ఘటన
- బొమ్మ తుపాకీతో బెదరించిన దొంగ
- పోలీసులకు అప్పగించిన పోల్యానా

రియో డి జనీరో : ఎదుటివారి బలం, బలహీనత తెలిసిన తరువాతే ఎప్పుడైనా గొడవ పెట్టుకోవాలని పెద్దవాళ్లు చెబుతారు. అయితే, ఓ దొంగ మాత్రం బొమ్మ తుపాకీతో ఓ యువతిని బెదరించి దోచుకోవాలనుకున్నాడు. 'మేడమ్ ! టైమ్ ఎంత అయింది?' అంటూ మర్యాదగా దగ్గరకు వెళ్లాడు. ఆ తరువాత మొబైల్, పర్సు ఇచ్చేయాలనీ, తన దగ్గర తుపాకీ ఉందని హెచ్చరించాడు. అయితే, అక్కడే సదరు దొంగకు ఊహించని షాక్ తగిలింది. సదరు యువతి మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ) ఫైటర్ కావడంతో ఆ దొంగ షేపులు మారిపోయాయి. అతడిని చిత్తుచిత్తుగా చావబాదిన ఆమె పోలీసులకు అప్పగించింది. ఈ ఘటన బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో చోటు చేసుకుంది. రియో డి జనీరోలో ఎంఎంఏ ఫైటర్ పోల్యానా వైనా (26) నివాసం ఉంటోంది. ఈ క్రమంలో ఆమె ఓ చోటికి వెళ్లేందుకు ఉబెర్ కారును బుక్ చేసింది. ఇంతలోనే ఓ యువకుడు అటుగా వెళుతూ ఆమెను టైమ్ ఎంత అయిందని అడిగాడు. దీనికి పోల్యానా మర్యాదగా జవాబు చెప్పింది. అయితే, అతను అక్కడే పక్కన నిలబడ్డాడు. అనంతరం మెల్లిగా 'నీ పర్సు, మొబైల్ తీసి ఇచ్చేయ్. అరవకు. నా దగ్గర తుపాకీ ఉంది' అని హెచ్చరించాడు. దీంతో షాక్‌కు గురైన పోల్యానా ఆ తుపాకీ వైపు చూసింది. అది బొమ్మ తుపాకీ అని అర్థం చేసుకున్న పోల్యానా ఒక్కసారిగా అతనిపై విరుచుపడింది. ముఖంపై పంచ్‌లు విసురుతూ, కాలుతో కిక్ ఇస్తూ అతడిని చావగొట్టింది. దీంతో క్షణాల్లో అతను అక్కడికక్కడే కుప్పకూ లిపోయాడు. అనంతరం ఆమె పోలీసులకు సమాచారం అందించింది.

ఘటన స్థలా నికి వెంటనే చేరుకున్న పోలీసులు తొలుత సదరు దొంగను ఆసుపత్రికి తరలి ంచి చికిత్స అందించారు. అనంతరం అతడిని స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమో దు చేశారు.


జగన్నాథాలయం ఎమికస్ క్యూరీగా రంజిత్ కుమార్

న్యూఢిల్లీ: ఒడిశాలోని పూరీలో నెలకొన్న ప్రఖ్యాత పూరీ జగన్నాథ ఆలయం ఎమికస్ క్యూరీగా మాజీ సొలిసిటర్ జనరల్ రంజిత్ కుమార్‌ను సుప్రీం కోర్టు బుధవారం నియమించింది.

జగన్నాథాలయం పరిపాలన వ్యవహారాల నిర్వహణకు అనుసరించాల్సిన విధి విధానాల రూపకల్పనలో సుప్రీం కోర్టుకు రంజిత్ కుమార్ సహకరిస్తారు. ఆలయ పరిపాలన వ్యవహారాలకు సంబంధించిన 12 ప్రతిపాదనల అమలుపై శ్రీ జగన్నాథాలయం నిర్వాహకులు, పూరీ శంకరాచార్య, సర్వేటర్లతో రంజిత్ కుమార్ చర్చలు జరుపుతారు.

ఇంతకుముందు సుప్రీం కోర్టు నియమించిన గోపాల్ సుబ్రమణియం గత ఏడాది తన పదవి నుంచి వైదొలిగారు.

'కోటా బిల్లుపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు'




సోలాపూర్ : ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, ఉద్యోగ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు రాజ్యసభలోను ఆమోదం పొందుతుందని ప్రధాని నరేంద్ర మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి రాజ్యసభ సభ్యులు ఈ బిల్లుకు ఎటువంటి అడ్డంకి లేకుండా ఆమోదం తెలపాలని ఆయన కోరారు. 'మంగళవారం రాత్రి లోక్‌సభలో చారిత్రక బిల్లుకు ఆమోదం లభించింది. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు లభించేలా చేయడం కోసం 10 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ తీసుకువచ్చిన ఈ బిల్లు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుంది. మా నినాదం ఒక్కటే సబ్ కా సాథ్... సబ్ కా వికాస్. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కొంత మంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కానీ రాజ్యసభ సభ్యులు ప్రజాభీష్టం మేరకు ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతారని భావిస్తున్నాను. కోటా బిల్లు కోసం మాత్రమే రాజ్యసభ సమావేశాలను ఒక రోజు పొడిగించాం' అని మోడీ తెలిపారు. పౌరసత్వ సవరణ బిల్లుపైనా ఆయన స్పందించారు. ఈ బిల్లు కారణంగా అసోం వంటి ఈశాన్య రాష్ట్ర ప్రజల హక్కులకు ఎటువంటి భంగమూ వాటిల్లదని భరోసా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ విడుదల



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ కార్యకలాపాలపై నిర్వహించిన సమావేశంలో కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శఖూఖ మంత్రి అరుణ్ జైట్లీ వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. వరుసగా ఆరోసారి జైట్లీ పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెటబోతుండడం గమనార్హం. త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కానున్నది. గత అక్టోబర్ నుంచే బడ్జెట్‌ను రూపొందించే పనిలో కేంద్ర ఆర్థిక శాఖ నిమగ్నమై ఉంది.

రాకేశ్ ఓ ఫైటర్... నాకు తెలుసు ఆయన కేన్సర్‌ను జయిస్తారు



న్యూఢిల్లీ : స్టార్ నటుడు హృతిక్ రోషన్ తండ్రి రాకేశ్ రోషన్‌కు గొంతు కేన్సర్ సోకిన విషయం విదితమే. ఈ విషయాన్ని మంగళవారం హృతిక్ రోషన్ స్వయంగా వెల్లడించాడు. విషయం తెలిసిన బాలీవుడ్ దిగ్భ్రమకు లోనైంది. ఇప్పటికే పలువురు నటీనటులు కేన్సర్ బారినపడి పోరాడుతున్నారు. విషయం తెలిసిన ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేస్తూ మరేం భయపడాల్సిన అవసరం లేదని, రాకేశ్ రోషన్ ఫైటర్ అని పేర్కొన్నారు. కేన్సర్ నుంచి రాకేశ్ త్వరగానే కోలుకుంటారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. 'ప్రియమైన హృతిక్ ! రాకేశ్ రోషన్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ఆయన ఒక ఫైటర్. బోల్డంత ధైరం ఉంది. నాకు తెలుసు ఆయన కేన్సర్‌ను జయిస్తారు' అని మోడీ ట్వీట్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

నడిపించింది మ్త్రామే ప్రజలేనన్నారు. ఆదేవుని దీవెనలే. హైదరాబాద్ నుంచి దుబాయ్ 3 వేల కిలో మీటర్లు.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా దూరం 3440 కి. మీ. పాదయాత్ర రికార్డులను దాటేసింది. ఎంత దూరం నడిచాం అన్నది ముఖ్యం కాదన్నారు.

దేశంలోనే 28 వ స్థానంలో, రైతు అప్పుల్లో మాత్రం 2వ స్థానంలో ఉంటే.. గ్రోత్ రేట్ లో నెంబర్ 1 అంటూ చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారన్నారు. అందుకే చంద్రబాబును నమ్మం బాబూ.. అని రైతులు, ప్రజలు అంతా అంటున్నారని జగన్ పేర్కొన్నారు. పొదుపు సంఘాలకు చెందిన అక్కచెల్లెమ్మల రుణాలు చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ. 14,2014 కోట్లు ఉంటే... ఇప్పుడవి వడ్డీలు పెరిగిపోయి రూ. 22,174 కోట్లకు చేరాయి. సున్నా వడ్డీ రుణాలకు కూడా బాబు ఎగనామం పెట్టాడన్నారు. బాబు వచ్చాడు.. కానీ జాబు రాలేదు.. ఉన్న జాబులను ఊడగొడుతున్నాడు.. అని నిరుద్యోగ యువత అంటున్నారు. రాష్ట్ర విభజన సమయంలో 1.42 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే.. ఇప్పుడవి 2.40 లక్షలకు పెరిగినా.. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. ప్రతి ఇంటికీ రూ. 2 వేలు నిరుద్యోగ భ తి ఇస్తానని ఎన్నికలకు ముందు చెప్పి.. ఇప్పుడు ఎన్నికలకు మూడు, నాలుగు నెలల ముందు, అదీ కొద్ది మందికే వెయ్యి ఇస్తానంటున్నాడు. 20 లక్షల కోట్ల పెట్టుబడులు.. 40 లక్షల ఉద్యోగాలు ఇస్తానంటున్నాడు. అన్నీ అబద్ధాలే. జాబు రావాలంటే.. బాబు పోవాలి.. అందుకే యువత నిను నమ్మం బాబూ.. అంటున్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక.. అక్షరాలా 6 వేల ప్రభుత్వ స్కూళ్ళు మూసేశాడు. ఎస్సీ, ఎస్టీల హాస్టళ్ళు మూసేశాడు. కవిటి మండలంలో ఓ జూనియర్ కాలేజీలో కనీసం బాత్ రూమ్ లు కూడా లేవని ఓ విద్యార్థిని చెప్పింది. చంద్రబాబు మాత్రం మరుగు దొడ్ల నిర్మాణంలో నంబర్ 1 అంటాడు. ఫీజులు కట్టలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

రాష్ట్రంలో 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న బడుల్లో టీచర్లు లేరు. పుస్తకాలు ఇవ్వటం లేదు.. ఈవిధంగా ప్రభుత్వ స్కూళ్ళను నిర్వీర్యం చేస్తూ.. నారాయణ, చైతన్య సంస్థలను మాత్రం పెంచుతున్నారు చంద్రబాబు. ఆరోగ్యశ్రీలో నెట్ వర్క్ ఆసుపత్రులకు 8 నెలలుగా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో.. ఆరోగ్యశ్రీ సేవలు రాష్ట్రంలో నిలిచిపోయాయి. ఉద్దానంలో 4 వేల మంది కిడ్నీ రోగులు డయాల్సిస్ చేయించుకుంటా ఉంటే.. వీరిలో కేవలం 1400 మందికి మాత్రమే ప్రభుత్వం వైద్యం అందిస్తోంది. కిడ్నీబాధితులకు పెన్షన్లు కూడా కేవలం 370 మందికి మాత్రమే ప్రభుత్వం ఇస్తోంది. 108 అంబులెన్స్ వస్తుందో.. రాదో తెలియని పరిస్థితి ఉంది. హైదరాబాద్ కు వెళితే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందన్న నమ్మకం లేని పరిస్థితి.

ఇది ఆరంభమే



జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా నడుస్తోంది. రేషన్ కార్డు నుంచి మరుగుదొడ్డి వరకూ ఏది కావాలన్నా.. లంచం.. లంచం. గ్రామాల్లో భయానక పరిస్థితులు కనిపిస్తున్నాయి. పెన్షన్ కావాలంటే ఏ పార్టీ అని అడుగుతున్నారు. పెన్షన్ కావాలంటే బతికి ఉన్నా.. సర్టిఫికెట్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఇంకోపక్క ఇసుక, మట్టి, బొగ్గు, మద్యం, కాంట్రాక్టులు.. ప్రతిదీ దోపిడే. చంద్రబాబు నాయుడు నోటికి-మెదడుకు కనెక్షన్ తెగింది. అందుకే నోటికేది వస్తే అది మాట్లాడుతున్నాడు. ఎన్నికలొచ్చేటప్పటికీ భయం పట్టుకుంది. ఆదరణ-2 అని, కొత్త ఇళ్ళు, పెన్షన్లు.. మరొకటి అని డ్రామాలు ఆడుతూ కొత్త సినిమా చూపిస్తున్నాడు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నాడు. 23 మంది ఎమ్మెల్యేలను సంతలో పశువుల మాదిరిగా కొనుగోలు చేసి, అందులో నలుగుర్ని మంత్రుల్ని చేశాడు. చంద్రబాబు పాలన కావాలా ఇంకా? ఇలాంటి మనిషి కావాలా? అని అడుగుతున్నాను. నాలుగేళ్ళు ప్రత్యేక హోదాను ఖూనీ చేశాడు. ఆ నాలుగేళ్ళు బీజేపీతో కాపురం చేసి.. తన పార్టీకి చెందిన మంత్రులను బీజేపీ ప్రభుత్వంలో ఉంచుతాడు. నాలుగేళ్ళు బీజేపీ ప్రభుత్వాన్ని పొగుడుతాడు. ప్రత్యేక హోదా బీజేపీ ఇవ్వకపోయినా వారికి ధన్యవాదాలు చెబుతూ తీర్మానాలు చేస్తాడు. నాలుగేళ్ళు చిలకా-గోరింకల్లా ప్రేమ.. ఎన్నికలకు మూడు నెలల ముందు యుద్ధమా? పేపర్లు, టీవీలు అడ్డం పెట్టుకొని చంద్రబాబు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడు. తాను చెప్పింది చేయకపోతే.. ఆ రాజకీయ నాయకుడ్ని రాజీనామా చేయించి ఇంటికి పంపించేలా చేయాలి.. అటువంటి విశ్వసనీయ రాజకీయాలు రావాలి. చెడిపోయిన ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలంటే.. అది జగన్ ఒక్కరి వల్ల సాధ్యపడదు. జగన్ కు మీ అందరి దీవెనలు కావాలి. ప్రతి పథకం ప్రతి పేదవాడి ఇంటికి చేరాలి. ఆ దిశగా పాలన ఉండాలి. ఆ పేదవాడు ఏ పార్టీ, ఏ కులం, మతం, అనేది అడ్డు కాకూడదు. వ్యవస్థలో మార్పు దిశగా మనమంతా అడుగులు వేయాలి. 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ ను 25 జిల్లాల ఆంధ్రప్రదేశ్ గా మారుస్తాం. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్నీ ఒక జిల్లాగా చేస్తాను. ఈ విధంగా జవాబుదారీతనం పెంచుతాం. కలెక్టర్లు ప్రజలకు మరింత చేరువ చేస్తాం. ప్రతి గ్రామంలోనూ గ్రామ సెక్రటేరియేట్ ను తీసుకొస్తాం. స్థానికులకే 10 మందికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రతి పథకం పేదవాడి ఇంటి ముందుకే వచ్చే విధంగా చేస్తాను. ప్రతి 50 ఇళ్ళకు ఒకరికి గ్రామ వాలంటీయర్ గా తీసుకొని ఉద్యోగం ఇస్తాం. వీరికి రూ. 5 వేలు జీతం ఇస్తాం. వాలంటీయర్ ఆ 50 ఇళ్ళకు జవాబుదారీగా ఉంటూ.. గ్రామ సెక్రటేరియేట్ తో అనుసంధానమై పనిచేస్తూ.. నవరత్నాలు నుంచి రేషన్ బియ్యం వరకూ.. నేరుగా ఇంటికే వచ్చే విధంగా డోర్ డెలివరీ చేస్తాం. రైతులకు పెట్టుబడులు తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటాం. పగటి పూటే 9 గంటలపాటు ఉచితంగా కరెంటు ఇస్తాం. ప్రతి రైతు ఆదాయం పెంచడం కోసం.. బ్యాంకు రుణాలపై వడ్డీ లేకుండా సున్నా వడ్డీకే రుణాలు ఇప్పిస్తాం. మే నెలలోనే రైతన్నకు పెట్టుబడి కోసం ఏడాదికి రూ. 12,500 ఇస్తాం. రైతులందరికీ బోర్లు ఉచితంగా వేయిస్తాం. పంట ఇన్సూరెన్స్ ల కోసం రైతులు ఇక ఆలోచించనక్కర్లేదు. అధికారంలోకి రాగానే. ఇన్సూరెన్స్ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఆక్వా రైతుకు రూపాయిన్నరకే కరెంటు ఇస్తాం. గిట్టుబాటు ధరల కోసం రూ. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ తీసుకొస్తాం. ప్రతి మండలంలోనూ కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తాం. ఈరోజు లీటర్ పాలు రూ. 26కు అమ్ముకుంటున్నారు. హెరిటేజ్ కోసం పాడి రైతులను నాశం చేశాడు చంద్రబాబు. హెరిటేజ్ లో మాత్రం అర లీటరు పాలు రూ. 45కు అమ్ముతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, భూమన కరుణకరరెడ్డి , మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణదాస్, పిరియాసాయిరాజ్, రెడ్డి శాంతి, సీదిరి అప్పలరాజు, పేడాడ తిలక్, వాసిరెడ్డి పద్మ, దువ్వాడ శ్రీనివాస్, కళావతి, వరుదు కళ్యాణి, కిరణ్‌కుమార్, రాష్ట్ర నలుమూలలనుంచి వచ్చిన వైకాపా కేడర్, అగ్రనేతలు, జిల్లా నేతలు, తదితరులు పెద్ద సంఖ్యలో వైకాపా అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

రఫేల్ డీల్‌కు మిషెల్ అడ్డు

వెస్ట్‌లాండ్ వీవీఐపీ హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందం కేసులో ఇటీవల అరెస్టయిన క్రిస్టియన్ మిషెల్ రఫేల్ కంపెనీ ప్రత్యర్థి తరపున లాబీయింగ్ చేసినట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. పత్రికల్లో వార్తలను ప్రస్తావిస్తూ మిషెల్ మరికొన్ని ఇతర పోటీ కంపెనీలకు లాబీయింగ్ చేశారన్నారు. కాంగ్రెస్ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మిషెల్‌తో ఏ నేతకు సంబంధాలు ఉన్నాయో కాంగ్రెస్ వెల్లడించాలని అన్నారు. క్రిస్టియన్ మిషెల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇటీవల ప్రశ్నించింది. శ్రీమతి గాంధీ, ఇటలీ మహిళ తనయుడు అని మిషెల్ చెప్పారని కోర్టుకు ఈడీ తెలిపింది.

ఓటర్ల నమోదుకు 9 లక్షల దరఖాస్తులు

రజత్‌కుమార్ ప్రకటించారు. ఇందుకుగాను ఫిబ్రవరి 25న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామన్నారు. తుది జాబితా ముద్రణ తర్వాత డబుల్ ఓట్లు కూడా తొలగించడం సాధ్యం కాదని వివరించారు.

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటర్ల జాబితా విషయంలో ఎక్కువ ఆరోపణలు వచ్చాయని, అలాంటి పొరపాట్లు జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రజత్ కుమార్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోవడం పౌరుల బాధ్యత అని అన్నారు.

ఆమోద ముద్ర

ఉందా అని మంత్రి ప్రశ్నించారు. రెండు, మూడు పార్టీలు తప్ప అన్ని రాజకీయ పక్షాలు బిల్లుకు మద్దతు ఇస్తు న్నాయని ఆయన తెలియజేశారు. చరిత్రాత్మక బిల్లులో భాగస్వాములైనం దుకు మంత్రి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్‌ను అమలు చేస్తారు.

కోటా బిల్లుపై పెద్దల సభలో వాడి వేడి చర్చ : అగ్ర వర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుపై బుధవారం రాజ్యసభలో వాడిగా వేడిగా చర్చ జరిగింది. ఈ బిల్లును లోతుగా పరిశీలించేందుకు సెలెక్ట్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. బిల్లుపై జరిగిన చర్చలో కాంగ్రెస్ సభ్యుడు ఆనంద్ శర్మ మాట్లాడుతూ, కేంద్రం కోటా రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రిజర్వేషన్ల మూల సిద్ధాంతాన్ని పరిశీలించాలని ఆయన సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్న అచ్ఛే దిన్ కోసం దేశం వేచిచూస్తోందని చెప్పారు. అగ్ర వర్ణాలపై బీజేపీకి ఎలాంటి ప్రేమా లేదని, కేవలం కోటా అంశాన్ని రాజకీయం చేస్తోందని అన్నారు.

ప్రతిపక్షాల అభ్యంతరం : అగ్ర వర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ బిల్లును తొలుత సెలెక్ట్ కమిటీకి పంపాలని డీఎంకే ఎంపీ కనిమొళి తీర్మానం ప్రవేశపెట్టగా పలు ప్రతిపక్షాలు మద్దతు పలికాయి. రాజ్యసభలో సంఖ్యా బలం కలిగిన కాంగ్రెస్, ఆర్జేడీ సహా పలు ప్రాంతాయ పార్టీలు కోటా బిల్లుపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉద్దేశించిన రిజర్వేషన్ల వ్యవస్థకు ఈ బిల్లుతో విఘాతం కలుగుతుందని ఆర్జేడీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయస్థానంలో బిల్లు నిలబడదని ప్రతిపక్షాలు సందేహం వ్యక్తం చేశాయి. మరో వైపు లోక్‌సభలో బిల్లును ఆమోదించిన ప్రతిపక్షాలు రాజ్యసభలో మోకాలడ్డుతూ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని బీజేపీ మండిపడింది. 95 శాతం మందికి ప్రయోజనం : ప్రతి రాజకీయ పార్టీ జనరల్ కేటగరీలోకి పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తామని మేనిఫెస్టోల్లో చెబుతుంటే కేవలం నరేంద్ర మోడీ సర్కార్ దీన్ని నెరవేర్చిందని బీజేపీ సభ్యుడు ప్రభాత్ ఝా పేర్కొన్నారు. మండల్ కమిషన్ నివేదికతో పాటు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు సైతం జనరల్ కేటగరీలోని పేదలకు రిజర్వేషన్లు వర్తింపచేయాలని కోరుకున్నారన్నారు. ఈ బిల్లు ద్వారా 95 శాతం మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

ఎమ్మెల్యేలకు సవాల్



తమ నియోజకవర్గంలో పంచాయితీ ఎన్నికలు ఓ సవాల్‌గా మారాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఫరాజయంపాలైన కాంగ్రెస్, టీడీపీ సైతం పంచాయతీ ఎన్నికల్లోనైనా తమ ఉనికిని చాటుకోవాలన్న హతహలాడుతున్నాయి. మూడు విడతల్లో నిర్వహిస్తున్న ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. గ్రామ పంచాయితీ ఎన్నికలు అన్ని గ్రామాల్లో ఉత్కంఠ నెలకొంది. పంచాయితీ ఎన్నికల్లో విజయఢంకా మోగించేందుకు ఓ పార్టీ, తమ ఉనికిని కాపాడుకునేందుకు విపక్షపార్టీలు సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన అధికారపార్టీకి ఈ ఎన్నికలు ఓ రకంగా సవాల్‌గా మారాయి. ముఖ్యంగా నియోజకవర్గాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు సర్పంచ్ ఎన్నికలు సవాల్ విసురుతున్నాయి. పార్టీలో, ప్రభుత్వంలో కీలక పదవులు లభించాలంటే సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఇందుకుగాను అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులను గెలిపించుకునేందుకు వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. అలాగే ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్‌తో పాటు టీడీపీ, బీజేపీ సైతం తమ ఉనికిని చాటుకునేందుకు పంచాయితీ ఎన్నికలను కీలకంగా తీసుకుంటున్నాయి. ఎన్నికల్లో ముఖ్యంగా అధికారపార్టీ మద్దతుదారులు భారీ ఎత్తున పోటీ పడుతుండడంతో ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదాః రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం గుర్రంపల్లి గ్రామంలోని సర్పంచ్ పదవికి అధికార టీఆర్ఎస్ మద్ధతుదారులు నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. అధికారపార్టీ మద్దతుదారులైన తాజా మాజీ సర్పంచ్ బండి నిర్మలా లక్ష్మినారాయణ, గూడూరి లలితా రాంరెడ్డి, చన్‌వల్లి యాదమ్మ పెంటయ్యలు నామినేషన్ దాఖలు చేశారు. అయితే కాంగ్రెస్‌పార్టీ మద్దతుదారుగా మల్కన్న అనితా శివరాములు గౌడ్ రామినేషన్ దాఖలు చేశారు. దీంతో గ్రామంలో ఒకే పార్టీ మద్దతుదారులు పెద్ద ఎత్తున పోటీ పడుతుండడం, కాంగ్రెస్‌పార్టీ త రపున ఒకరు మాత్రమే బరిలోకి దింపడంతో ఇక్కడ అధికారపార్టీ నేతలు ఆందోళన చెందుతున్నారు. ఇలానే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80శాతం గ్రామాల్లో పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. పార్టీ రహిత ఎన్నికలైనప్పటికీ ఏ పార్టీ ఆ పార్టీ మద్దతుదారులను గెలిపించుకొని పంచాయితీని తమ ఖాతాలో వేసుకునేందుకు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయి. నేటితో మొదటి దశ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ల గడువు ముగియడంతో ఎవరు బరిలో ఉంటారో.. ఎవరు వెనక్కి తగ్గుతారోననే సందేహాలు వ్యకమ్తమవుతున్నాయి. నిన్న మొన్నటి వరకు పోటీలో ఉంటామని ప్రజల మద్దతు కూడగట్టిన నాయకులు ఒక్కొక్కరుగా వెనక్కి తగ్గుతూ... కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. సర్పంచ్ ఎన్నికలంటే డబ్బుతో ముడిపడి ఉండడంతో ఓటర్ల సంఖ్యను బట్టి ఎన్ని లక్షలు ఖర్చుపెడితే గెలుస్తామా అని బేరీజు వేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన తొలి ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

పంచాయితీల్లో పార్టీల రంగు...గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీ రహిత ఎన్నికలు అయినప్పటికి అన్ని గ్రామాల్లో పార్టీల రంగు పులుపుకుంది. రాజకీయ పార్టీ గుర్తులు లేకపోయినప్పటికీ పార్టీల మద్దతుతోనే అభ్యర్థులు బరిలో నిలుస్తుండడంతో పార్టీల మధ్యనే పోరు అన్నట్లు కనబడుతోంది. స్థానిక సంస్థల్లో పోటీ అంటే గతంలో అభ్యర్థిని చూసి గ్రామ ఓటర్లు ఓటు వేసేవారు. ప్రస్తుతం మాత్రం అదీ కనుచూపుమేరకైనా కనిపించడంలేదు. పనిచేసేవాడైనా.. చేయనివాడైనా... ఖర్చు పెడితేనే మద్దతు తెలుపుతామంటూ బహిరంగంగా గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎన్నికల ఖర్చు తడిసిమోపెడవుతోంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ విజయఢంకా మోగించడంతో, వారికి పంచాయతీ కూడా ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ సైతం పూర్వ వైభవం కోసం పాకులాడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిచవిచూసిన కాంగ్రెస్, మిత్రపక్షాలు ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లోనైనా తమ సత్తా చాటేందుకు తహతహలాడుతున్నాయి. మూడు విడతల్లో నిర్వహిస్తున్న ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సవాలే :శాసనసభ ఎన్నికలు ముగిసిన వెంటనే పంచాయతీ ఎన్నికలు రావడంతో ఈ ఎన్నికలు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సవాలుగా మారాయి. రాష్ట్రంలో భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లు పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలువాలంటే ఎమ్మెల్యే కీలకంగా వ్యవహరించాలని, తమ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సర్పంచ్‌లను గెలుపించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడంతో ఎమ్మెల్యేలు ఇరకాటంలో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల హడావుడి నుంచి ఇంకా తేరుకోకముందే వచ్చిన పంచాయతీ ఎన్నికలను ఎమ్మెల్యేల పనితీరుకు గ్రేడింగ్‌గా పరిగణించే అవకాశాలు ఉండడంతో అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే చావో రేవో అన్నట్లు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

దీంతో సర్పంచ్ ఎన్నిక బాధ్యతలను ఎమ్మెల్యేలు తమ భుజాలపైకి ఎత్తుకొని బలం నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. అయితే గ్రామాల్లో ఒకే పార్టీ నుంచి తీవ్ర పోటీ నెలకొంటుండడంతో ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేయాలనేది సంకటంగా మారింది. తాము ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు తమ గెలుపు కోసం పనిచేసిన వారందరూ సర్పంచ్‌లుగా అవకాశం ఇవ్వాలని కోరుతుండడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటు ఇంటి పోరును అటు ఎన్నికల పోరును అధిగమించి సర్పంచ్‌లను గెలిపించుకుంటేనే అధిష్టానం వద్ద తమకు ప్రతిష్టపెరిగి పదవులు దక్కుతాయనే ఆశతో ఎమ్మెల్యేలు కదనరంగంలో ముందుకు కదులుతున్నారు.

కాంగ్రెస్ నేతలపై అసెంబ్లీ ఓటమి ఎఫెక్ట్...

అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి భాగస్వామ్యంతో 119 స్థానాల నుంచి పోరాడి ఓడిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడిప్పుడే ఆ షాక్ నుంచి బయటపడుతున్నారు. ఊహించని విధంగా ఘోర పరాజయం అనంతరం పంచాయతీ ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ నేతల్లో కొంత నైరాశ్యం కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ పార్టీకి వచ్చి ఓట్లు ఎన్ని... ఇప్పుడు పోటీ చేస్తే ఆ ప్రభావం ఎలా ఉంటుందనే అంశం ఆ పార్టీ నేతల్లో కలవరం రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ ఫలితాలు రివర్స్ కావడంతో పార్టీ నేతలకు మింగుడు పడడం లేదు. అయితే ఈ పరిస్థితులను అధిగమించి ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థులను బరిలో నిలుపుతూ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలు రూపొందిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ గెలుపు గుర్రాల వేటలో ముందుకు కదులుతున్నారు.

ఉనికి కోసం తపిస్తున్న బీజేపీ ఇతర పార్టీలు...

శాసనసభ పోరులో బోల్తాపడిన బీజేపీ పంచాయతీలోనైనా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకొని ఉనికి కాపాడుకోవాలని భావి స్తోంది. అసెంబ్లీ ఒక్కసీటుకే పరిమితమైన బీజేపీ సర్పంచ్ ఎన్నికల్లో పట్టు నిలుపుకొనేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

తమ పార్టీకి బలమున్న గ్రామాల్లో పంచాయితీలను కైవసం చేసుకోవాలని, అంతంతమాత్రంగా ఉన్నచోట విపక్షపార్టీలకు చెందిన మద్దదుదారులను బలపర్చాలని నిర్ణయించినట్లు సమాచారం.



మహనీయమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఎన్టీఆర్:మంత్రి సోమిరెడ్డి

నెల్లూరు, సూర్య ప్రతినిధి : ఎన్టీఆర్ బయోపిక్ కథానాయకుడు చిత్రాన్ని నెల్లూరులోని ఎస్2 థియేటర్‌లో రాష్ట్ర మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతి నిధి డాక్టర్ జెడ్డ శివప్రసాద్, నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ మహనీయమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఎన్టీఆర్, ఆయన హీరోయిజాన్ని, ప్రజలపై ఆయనకున్న అంకితభావాన్ని వెండితెర మీద దర్శకుడు క్రిష్ అద్భుతంగా చూపించారన్నారు. ఎన్టీఆర్ పాత్రలో బాలకృష్ణ జీవించారన్నారు. ఎన్టీఆర్ జీవించి వున్నట్టుగానే అద్భు తమైన సినిమా తీసిన బాలకృష్ణకు నా ప్రత్యేక అభినం దనలు అన్నా రు. బాలకృష్ణ, కళ్యాణ్ రాంతో పాటు నటీనటులందరినీ అభినందిస్తున్నా మన్నా రు. ఎన్టీఆర్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఆయన దగ్గర జిల్లా అధ్య క్షుడిగా పని చేశానన్నారు. ఎన్టీఆర్ అభిమానంగా రెండు మాటలు మాట్లాడితే జీవి తాంతం గుర్తుండిపోతాయన్నారు. సారా వ్యతిరేక ఉద్యమ సమ యంలో మా ఇంట్లో బస చేశారన్నారు. ఆ సమ యంలో మా కుటుంబ సభ్యుల్ని ఆయన అభినందించడం జీవితాంతం గుర్తుండిపోయే సందర్భ మన్నారు. కథా నాయకుడు అద్భుతంగా ఉందన్నారు. మహానాయకుడు చిత్రం కూడా ఎవ్వు డొస్తుందా అని అందరూ ఎదురుచూసే పరిస్థితి తెప్పించారన్నారు.

ఏపి పెట్టుబడులకు స్వర్గధామం




- పేపర్ పరిశ్రమ ఏర్పాటుకుసిఎం సమక్షంలో అవగాహన ఒప్పందం
- ఇది చరిత్రాత్మకం అన్న సిఎం చంద్రబాబు
- తన నియోజకవర్గానికి గర్వకారణ మని తెలిపిన ఎమ్మెల్యే పోతుల రామారావు
- ఎంఓయుపై సంతకాలు చేసి ఏపిపి ఇడి సురేష్ కిలాం, ఏపిఇబి కార్యదర్శి కృష్ణకిషోర్
- తొలి దశలో 5 మిలియన్ టన్నుల పేపర్ ఉత్పత్తి
- 18 నెలలో ప్లాంట్ కార్యకలాపాలు




కందుకూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో రామాయపట్నం పోర్టు, ఓ భారీ పరిశ్రమ ఏర్పాటు చేయడం ఒక చరిత్ర అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం రామాయపట్నంలో ఆసియా పల్ప్ అండ్ పేపర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంత చేసుకున్న అవగాహన ఒప్పందం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ద్వారా జిల్లా వేగవంతంగా అభివృద్ధిచెందే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో రామాయపట్నం ఒక మంచి లాజిస్టిక్ పోర్టుగా మారుతుందన్నారు. దేశంలోభారీ మొత్తంలో పెట్టుబడితో ఏర్పాటు అవుతున్న కంపెనీ ఆసియా లప్ప్ అండ్ పేపర్‌పరిశ్రమ అనానరు. ఈ పరిశ్రమ 24500 కోట్ల రూపాయల పెట్టుబడితో సుమారు 50 వేల మందిరైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 4500 మందికి పరోక్షంగా 12 వేల మందికి ఉపాధి అవకాశాలురానున్నాయని అన్నారు. ఆసియాలోనే అతిపెద్దకాగితపరిశ్రమ ప్రకాశం జిల్లా ఏర్పాటు కావడం చాలా సంతోషం అన్నారు. కియామోటార్స్ కంటె ఎక్కువ పెట్టుబడి ఇక్కడకు రావడం అభినందనీయం అన్నారు.కియా మోటారుకు భూములు ఇవ్వద్దని కొందరు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నిస్తే రైతులే వారిని తిట్టిపంపించాలని ఆయన ఈసంద ర్భంగా గుర్తు చేశారు. కాగితంపరిశ్రమ పూర్తికావడానికి 30 నెలల గుడువు కావాలని కంపెనీ వారు అడుగుతున్నారని కాని 18నుండి 20నెలలో పూర్తిచేయాల్సిందిగా కోరడంజరిగిందని దానికి వారు అంగీకరించారన్నారు. ప్రకాశం జిల్లాకు పరిశ్రమల స్థాపనకు అన్ని సానుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. భూసేకరణకు రైతులు సహకారాన్ని అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలో ఈజ్ ఆఫ్‌డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ స్థానంలో ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

జిల్లాలోని రామాయపట్నంలో 2500 ఎకరాలో విస్తీర్ణంలో ఈ పేపర్ పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ఏఇపి ముందకు వచ్చిందన్నారు. ప్రతిపాదిత కాగితపు పరిశ్రమకు సమీపంలో 2కి.మీ జాతీయ రహదారి, 6.కి.మీ దూరంలో రైలు మార్గం. 61 కి.మీ దూరంలో ఎయిర్‌పోర్టు ఉండటం అనుకూలమైన అంశాలుగాపేర్కొన్నారు. పరిశ్రమకు అవసరమైన సుబాబుల్,యూకలిప్టస్ వంటి ఉత్పత్తికిజిల్లా పెట్టిందిపేరు అని రెండు దశలలో 3.5 బిలియన్ డార్లను ఏపిపి కంపెనీ పెట్టుబడిపెట్టనుందన్నారు.ప్రారంభదశలో ఈ కంపెనీ 3.8 మిలియన్ టన్నుల కాగితం ఉత్పత్తిచేయనుందని అన్నారు. ప్రభుత్వం జిల్లాయంత్రాంగం ఏపిపి పరిశ్రమకు అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తాయని సిఎం హామి ఇచ్చారు. ఈప్రాజెక్టను ఐకానిక్‌గా మారాలని సిఎం తెలిపారు. ఈ పరిశ్రమకు 5 మిలియన్ టన్నుల ఉత్పత్తిసామర్థ్యం కలిగి ఉందన్నారు. ఏపిపి పరిశ్రమ 2.10 లక్షల కోట్ల రూపాయల టర్నోవర్ వ్యారాపం చేస్తుందని సిఎం తెలిపారు. రామాయపట్నం ఒక మంచి టౌన్‌షిప్‌గా మారనుందన్నారు. వాటికి ప్రణాళికలు రూపొందింస్తున్నామనానరు. ప్రజల జీవన స్థితిగతులు మారుతాయని ఆదాయం పెరుగుతుందన్నారు. రైతుల సహకారంతోనే జిల్లాలో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఏపిపి ఇడి సురేష్ కిలాం మాట్లాడుతూ ఇండోనేషియాలో సివార్‌మాస్ గ్రూప్ భారీ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తందని గత ఏడాది 30 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందన్నారు. కాగితం ఉత్పత్తిపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. చైనా 77 కిలోల తలసరి కాగితాన్ని వినియోగిస్తుందన్నారు. దేశంలో కేవలం 13కేజిల మాత్రమే వినియోగిస్తుందని



చాలా డిమాండ్ ఉందని అన్నారు. కాగితపు పరిశ్రమ ఏర్పాటుకు దేశంలో చాలా రాష్ట్రాలు తిరిగాము కాని తమకు ఆంధ్రప్రదేశ్ మమల్ని ఆకర్షించిందని జిల్లా తీరప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్రానమని అనానరు. ఈప్రాంతం హరిత బంగారు గని అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తో కలిసి పనిచే సేందుకు ఏపిపి సంస్థ సిద్దంగా ఉందన్నారు ఏ పి ప్రభుతవ పారిశ్రామిక వేత్తలకు ఎర్రతివాచి పరిచిఆహ్వానం పలికిందని పెట్టుబడులకు అనువైన ప్రాంతం అని అన్నారు. ప్రస్తుతం 5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమను ఏర్పాటుకు ముందుకు వచ్చామన్నారు. ఎమ్మెల్యే పోతులరామారావు మాట్లాడుతూ ఏపిపి పరిశ్రలు ఈ నియోజకవర్గంలో ఏర్పాటుచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈరెండు ప్రాజెక్టులు తమ నియోజకవర్గంలో చేపడుతున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమల వలన ఎకనామిక్ రెవల్యూషన్ వచ్చిందని పరిశ్రమల వలన జిల్లా ప్రగతిపథంలో ముందుకు వెళుతుందనానరు. అవగాహన ఒప్పందంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఏపిపి ఈడి సురేష్ కిలాం, ఏపి ఎకనామిక్‌బోర్డు కార్యదర్శి జె క్రిష్ణకిషోర్ సంతకాలుచేసి పరస్పరం మార్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గ ధామంగా మారిందని సిఎం అన్నారు. శంకుస్థాపనరోజు ప్రారంభోత్సవాలకు తేదిని నిర్ణయిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

అమరావతిలో నేడు మరో భవనానికి చంద్రబాబు శంకుస్థాపన



అమరావతి, సూర్య బ్యూరో : అమరావతిలో గురువారం మరో భవనానికి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. అమరావతి ఎగ్జిబిషన్ గ్యాలరీ భవనానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. లింగాయపాలెం స్టార్టప్ ఏరియాలో అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్స్ ఆధ్వర్యంలో గ్యాలరీ నిర్మించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి సింగపూర్ మంత్రి ఈశ్వరన్ హాజరవుతున్నారు. అమరావతికి సంబంధించి ఫొటో గ్యాలరీ, నగర సమాచారం, బిజినెస్ ప్రమోషన్‌కు వీలుగా గ్యాలరీ భవన నిర్మిస్తారు.

రాజకీయ లబ్ధి కోసమే బిల్లు: సీఎం రమేష్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఆర్థిక బలహీన వర్గాల బిల్లుకు టీడీపీ మద్దతు ఇస్తోందని సీఎం రమేష్ తెలిపారు. రాజకీయ లబ్ధి కోసమే బిల్లును చివరి నిమిషంలో తీసుకొచ్చారని, ఈ బిల్లు వస్తుందని మంత్రులకే తెలియదని రమేష్ చెప్పారు. ఆర్థిక బలహీనవర్గాల రిజర్వేషన్ల బిల్లుకు టీడీపీ మద్దతిస్తోందని, అయితే బిల్లు తెచ్చిన తీరు సరిగా లేదని ఎంపీ సుజనాచౌదరి విమర్శించారు. కాపుల రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో తీర్మానించి, కేంద్రానికి పంపినా పట్టించుకోలేదని సుజనాచౌదరి దుయ్యబట్టారు.

జగన్ సభ అట్టర్‌ఫ్లాప్ : బుద్దా వెంకన్న



అమరావతి, సూర్య బ్యూరో : ప్రతిపక్ష నేత జగన్ పాదయాత్ర ముగింపు సభ అట్టర్‌ఫ్లాప్ అయిందని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఎద్దేవాచేశారు. రద్దీ గల్లీలో సభతో జనాలు వచ్చినట్లు చూపిస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, జగన్ మధ్య చీకటి ఒప్పందం ఈ సభతో తేలిపోయిందన్నారు. కోడికత్తి డ్రామాతో సానుభూతికి యత్నించారని, దేశంలో రాఫెల్‌పై జరుగుతున్న చర్చ జగన్‌కు కనిపించట్లేదా అని బుద్దా వెంకన్న ప్రశ్నించారు.


'ఎన్టీఆర్' చరిత్రలో మిగిలిపోతుంది: ఎంపీ కేశినేని



విజయవాడ, సూర్య బ్యూరో : ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాను చూసేందుకు ప్రముఖులు సైతం క్యూకట్టారు. తెలుగు ప్రజలకు చర్త్రిలో ఓ రామాయణంలాగా ఈ సినిమా మిగిలిపోతుందని ఎంపీ కేశినేనినాని అన్నారు. దివిసీమ తుఫాను, రాయలసీమ కరువును చూసి ఎన్టీఆర్ చలించిపోయారని తెలిపారు. ప్రజాసేవ కోసమే రాజకీయాలకు అంకితమయ్యారని ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాను చూసేందుకు మేయర్ కోనేరు శ్రీధర్‌తో కలిసి ఎంపీ కేశినేని నాని క్యాపిటల్ సినిమాస్‌కు వెళ్లారు.

తూత్తుకుడి పోర్టు కంటే మిన్నగా రామాయపట్నం

- రామాయపట్నం మేజరో, నాన్ మేజరో కాదు
- రామాయపట్నం జన్మభూమి కార్యక్రమంలో చంద్రబాబు



రామాయపట్నం, సూర్య ప్రతినిధి : తమిళనాడులోని తూత్తుకుడి పోర్టు కంటే మిన్నగా రామాయపట్నం పోర్టు ఉంటుందని ఏపీ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. జిల్లాలోని రామాయపట్నం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, పోర్టు కోసం ఎన్నో ఏళ్లుగా జిల్లావాసులు ఎదురు చూస్తున్నారని, ఇప్పుడు నెరవేరిందన్నారు. రామాయపట్నం మేజరో, నాన్ మేజరో కాదని, కొందరు రాజకీయనాయకులు వివాదాస్పదం చేస్తున్నారని ఆరోపించారు. రామాయపట్నం పోర్టుకోసం నవయుగ వారితో మాట్లాడానని, పోర్టుకు నవయుగ విశ్వేశ్వరరావు సహకరించారని తెలిపారు. ఇక్కడ పేపర్ మిల్లు రానుందని, 50 వేల మంది రైతులకు పేపర్ మిల్లు ఉపయోగపడుతుందన్నారు. పోర్టు నిర్మాణం పూర్తయ్యేలోవు పేపర్‌మిల్లు కూడా వస్తుందన్నారు. అభివద్ధికి ప్రతిపక్షం సహకరించడం లేదని ఆరోపించారు. కరెంట్ ఛార్జీలు పెంచేదిలేదని చెప్పిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. కరెంట్‌ను ఆదా చేసేందుకు ఎల్ఈడీ బల్బులు తెచ్చామని తెలిపారు. 30 నుంచి 40 శాతం కరెంట్ ఆదా అయ్యిందన్నారు. ప్రతి ఇంటికీ ఎల్ఈడీ బల్బులను పంపిణీచేశామన్నారు. త్వరలో ఎనర్జీ సేవింగ్ పంవుసెట్లను ఏర్పాటు చేస్తామన్నారు. 18 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తున్నామన్నారు. 2029 నాటికి ఏపీని దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా చేస్తామని, 2050 నాటికి ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో ఉంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడం రాష్ట్రానికి వరమని, త్వరలోనే గోదావరి, పెన్నా నదులను అనుసంధానం చేస్తామన్నారు. ఇచ్ఛాపురం నుంచి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టామని, బిందు, తుంపర సేద్యానికి నాందిపలికామని, వర్షవునీరు వథాకాకుండా చెక్‌డ్యామ్‌లను ఏర్పాటుచేశామన్నారు. నీటిని సమర్థంగా వినియోగిస్తే అద్భుతమైన అభివద్ధి సాధ్యమని, నెల్లూరు జిల్లా దగదర్తి, దొనకొండలో ఎయిర్‌పోర్టులు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వాల అవినీతివల్ల వాన్‌పిక్ పోర్టు మరుగునపడిందని చంద్రబాబు తెలిపారు.

హ్యాక్‌థాన్ విధానాలను పరిశీలిస్తున్నాం: విన్నిపాత్రో



విజయవాడ, సూర్య బ్యూరో : స్టార్టప్స్‌లను, వినూత్నమైన ఆలోచనలను, పారిశ్రామిక విధానాలను ప్రోత్సహించేందుకు ఔత్సాహిక వ్యక్తుల, సంస్థల ద్వారా వచ్చే పరిష్కార మార్గాలకు తగిన ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని ఏపి ఇన్నోవేషన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్.ఎస్ విన్నిపాత్రో తెలియజేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని సోచ్, ఇజ్రాయేల్ టెల్ ఆవివా హ్యాక్‌థాన్ పరస్పర అవగాహనతో భారతదేశంలోను, ఇజ్రాయేల్ దేశంలోను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కార అవిష్కరణలకు సూచనలను కోరడం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయేల్ వినూత్నమైన ఆలోచనలకు ప్రసిద్ధి గాంచిందని, ఆ దేశంలో రూపొందించిన వివిధ సమస్యలకు పరిష్కారం ఎన్నో దేశాలకు అందించడం జరుగుతోందన్నారు. ఆ దిశలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ సోచ్ విభాగం ఆధ్వర్యంలో ఇజ్రాయేల్‌తో గత ఆరు నెలలుగా సంప్రదింపులు చేస్తున్నామన్నారు. ఇకో ఫ్రెండ్లీ విధానాలలో ఆలోచనలను ప్రోత్సహించడం జరుగుతుందని వాటిని ఒక ఛాలెంజింగ్‌గా తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయం, మున్సిపాలిటీల పరిదిలో త్రాగునీరు, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలలో చొరవ చూపుతున్నామని, 250కి పైగా ఆలోచనలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఇజ్రాయేల్‌తోనే కాకుండా ఫిన్‌ల్యాండ్గ తదితర దేశాలతో కుడా హ్యాక్‌థాన్ విధానాలను పరిశీలిస్తున్నామని విన్నిపేత్రో తెలిపారు. డిసిఎఫ్ వెంచర్స్ సిఈవో లకీ పోట్లూరి మాట్లాడుతూ ఇరుదేశాలు ఉత్తమ ఆలోచనలకు చక్కని పరిష్కారం చూపాలనే విధానంలో అవగాహనతో ముందుకు వెళ్లుతున్నామన్నారు. సైబర్ సెక్యూరిటి, త్రాగునీరు, వ్యవసాయంవంటి రంగాలలో ఇజ్రాయేల్ చాలా పటిష్టమైన స్థితిలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక ఛాలెంజింగ్‌గా తీసుకుని వాటికి పరిష్కారాలను చూవుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఆసోసియేటెడ్గ డైరెక్టర్ వినుత పాల్గొన్నారు.

సచివాలయానికి సంక్రాంతి శోభ



వెలగపూడి సచివాలయప్రతినిధి : సంక్రాంతి విశిష్టత తెలిపే రంగుల రంగుల రంగవల్లులు...శ్రీమదమాయణ రమణ గోవిందో హరి అంటూ హరిదాసుల సంకీర్తనలు...డూ డూ బసవన్నల నృాఎత్యాలు...కోలాటాలు...కబడ్డీ కబడ్డీ అంటూ కూతలు...ఇవేవో మారుమూల పల్లెల్లో కనిపించే దృాఎశ్యాలు కాదు సచివాలయంలో బుధవారం ఆవిష్కతమైన సంక్రాంతి సంబరాల ఘట్టాలు. నాలుగు రోజుల ముందుగానే పెద్ద పండగ వచ్చేసిందా అన్నట్లు ముగ్గులు, కబడ్డీ పోటీలతో సచివాలయానికి సంక్రాంతి శోభ వచ్చేసింది. ప్రతి ఏటా మాదిరిగానే ఈయేడూ సచివాలయ ఉద్యోగుల సంఘం ముగ్గులు, కబడ్డీ పోటీలు నిర్వహించింది. ముగ్గుల పోటీల్లో 400 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. వారిని 45 ఏళ్లు పైబడి, 45 ఏళ్లు లోవు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు...ఇలా 3 గ్రూవులుగా విభజించి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఒక్కో గ్రూవునకు 5గురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతలను నిర్వాహకులు నియమించారు. వురుషులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. 10 టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. గురువారం మహిళా ఉద్యోగుల కబడ్డీ పోటీల నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సచివాలయ ఉద్యోగులతో పాటు అమరావతి సందర్శనకు తరలొచ్చిన సందర్శకులతో సచివాలయం మరింత సందడిగా మారింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి.ఉదయలక్ష్మి ముగ్గుల పోటీలను పరిశీలించారు. ప్రతి ముగ్గునూ తిలకిస్తూ, మహిళా ఉద్యోగులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ప్రతి ఏటా సచివాలయ ఉద్యోగుల సంఘం సంక్రాంతి సంబరాల నిర్వహిస్తోందన్నారు. ఎప్పటిలాగే ఈ ఏడాదీ నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయన్నారు. అందమైన సంక్రాంతి ముగ్గులు, హరిదాసుల సంకీర్తనలు, కోలాటాలు, గంగిరెద్దుల విన్యాసాలు నాలుగు రోజుల



ముందుగానే సంక్రాంతి సందడి తీసుకొచ్చాయన్నారు. ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. నూతన సంవత్సరంలో మరింత సమన్వయంతో, ఉత్సాహంతో ఉద్యోగులు పనిచేయడానికి ఈ సంక్రాంతి సంబరాలు దోహదపడతాయని ఆమె ఆకాంక్షించారు. సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు మురళీకృాఎష్ణ మాట్లాడుతూ, నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరవాత సచివాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఇది మూడో ఏడాదన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి రామకృాఎష్ణ, మహిళా ఉద్యోగుల సంఘ నాయకురాలు సత్య సులోచన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయవాడలో ప్రపంచ అంబులెన్స్ దినోత్సవం

పోలీసు కమిషనర్ ద్వారకా తిరుమలరావు



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రపంచ అంబులెన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం 'మీరు ఎక్కడైనా ప్రాణాల్ని రక్షించవచ్చు' అనే ప్రచారాన్ని మణిపాల్ హాస్పిటల్స్‌వారు నిర్వహించారు. ప్రాణాల్ని రక్షించే టెక్నిక్స్‌పట్ల శిక్షణ నివ్వడం, అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహించిన మణిపాల్ అంబులెన్స్ ర్యాలీనందు సిపిఆర్, ఎఇడి శిక్షణనందు 210 మంది పాల్గొన్నారు. ఈ ప్రచారాన్ని విజయవాడ నగర పోలీసు కమీషనర్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పోస్టర్స్, హ్యాండ్గబుక్‌ను ఆవిష్కరించారు. ద్వారకా తిరుమలరావు, డాక్టర్ కంటిపూడి సుధాకర్ మాట్లాడుతూ ఈ స్పీడ్గ యుగంలో రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాల్లో ప్రజలు చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇటువంటి వాటిల్లో అంబులెన్స్‌లు వారి ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. అందుకనే ప్రజలకు వాటికి దారిని ఇవ్వడం ఎంత ముఖ్యమో తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయంలో అవగాహనకలిగి బాధ్యతగా తగిన విధంగా ప్రవర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మనోజ్‌కుమార్, శ్రీనివాసన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఆర్మీ ఆవిర్భావం



విజయవాడ, సూర్య బ్యూరో : రాజ్యాంగం స్ఫూర్తిగా సమాజాన్ని నడిపించే చైతన్యవంతులైన యువతను తీర్చిదిద్దేందుకు 'యువత కోసం, యువతవల్ల, యువతచేత' ఏర్పడిందే యంగ్ ఆర్మీ. యువతకు భవిత, సమాజహితం లక్ష్యంగా రూపొందించిన ఈ నూతన వేదిక కెఎల్ యూనివర్శిటీలో ప్రారంభమైంది. తానా ప్రెసిడెంట్ సతీష్ వేమన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. యూనివర్శిటీ ఆడిటోరియంలో డిజిటల్ ప్లాట్‌ఫాంను ప్రారంభించారు. గత రెండు నెలలుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న యువతతో కూడిన ఈ వేదిక రెండు నెలలకాలంలో అన్ని జిల్లాలకు విస్తరించి త్వరలో లక్షమందికి చేరనుంది. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు, అధికారులు హాజరయ్యారు. యువత తమ కాళ్ళపై తాము నిలబడేందుకు తగిన కో ఆపరేషన్, కో ఆర్డినేషన్ వేదికగా యంగ్ ఆర్మీ నిలవనుంది. 18 నుంచి 45 ఏళ్ళ వయసు వుండి సహాయం చేయాలనుకున్న వారు, సహాయం పొందాలనుకున్న వారు ఇందులో చేరవచ్చునని నిర్వాహకులు తెలిపారు. కేవలం మార్గదర్శనం ఇచ్చి వదిలేయకుండా ఆర్థిక సహాయం కూడా అందించే అవకాశాలను సూచించడం యంగ్ ఆర్మీ ప్రత్యేకతని నిర్వాహకులు తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కావల్సిన సహాయ సహకారాలు అందించే రాజకీయేతర, దేశభక్తియుత, లాభాపేక్షలేని ప్రజాస్వామ్యవేదికే యంగ్ ఆర్మీ అని తెలిపారు. వెబ్‌సైట్‌నుకాని, 9989566666 మిస్డ్‌కాల్ చేసి వివరాలను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. యంగ్ ఆర్మీ యువశక్తికి కొందరు సలహాదారులు క్షేత్రస్థాయిలో వుండి తమ సహాయం సహకారాలు అందిస్తారు. క్షేత్రస్థాయిలో అనేక మంది పెద్దలు వున్నప్పటికీ వారు పూర్తిగా మార్గదర్శనానికే పరిమితం అవుతారు. తమ వేదిక వెనుక యువశక్తిని తీర్చిదిద్దాలనే ఏకైక కోరిక తప్ప మరే ఉద్దేశం లేదని యంగ్ ఆర్మీ ప్రతినిధులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కెఎల్‌యు వైస్ ప్రెసిడెంట్ రాజాహరీన్, జనసేన శ్రీరాజ్, ఎపీ ఇండస్ట్రీస్ అండ్గ కామర్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్గ ప్రమోషన్స్ ఛైర్మన్ మూర్తి ఇంద్రకంటి, జీవైవో వ్యవస్థాపకురాలు శిరీష, వైసీపీ కొండా ప్రతాప్‌రెడ్డి, వైస్కిన్స్ శ్రవణ్ బొప్పన, అమరావతి బోటింగ్ సీఈఓ తరుణ్ కాకాని తదితర ప్రముఖులు, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమిలో పాల్గొన్న ఉద్యోగులకు రెండు రోజుల సెలవులు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఆరో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటున్న ఉద్యోగులకు రెండ్రోజుల సెలవు దినాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విష యాన్ని ప్రభుత్వ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుంచి 11 వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరో విడత జన్మ భూమి-మా ఊరు కార్యక్రమం నిర్వ హిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికా రుల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకూ పాల్గొంటు న్నారు.

పది రోజుల పాటు అవిశ్రాంతంగా జరుగుతున్న జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు మాత్రమే 17,18వ తేదీల్లో ప్రత్యేక సాధారణ సెలవు దినాలను మంజూరు చేసిందని ఆ ప్రకటనలో స్టేట్ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
10 జనవరి 2019

ప్రవాసాంధ్ర దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ,సూర్యప్రధాన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ద్వారా ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణ యువతకు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. జనవరి 9వ తేదీ ప్రవాసాంధ్ర దివస్ ఐన సందర్భంగా ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సభ్యులు ఉండవల్లి నివాసం వద్ద బుధవారం ఉదయం ముఖ్యమంత్రిని కలిశారు. ప్రవాసాంధ్ర దివస్ పోస్టర్ను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవాసాంధ్రులకు అందిస్తున్న సేవల కరపత్రాన్ని ముఖ్యమంత్రి విడుదల చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ యువత నైపుణ్య సామర్థ్యం పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కావున యువతకు ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఏ దేశాలలో యువతకు ఉద్యోగ అవకాశాలు బాగా ఉన్నాయో ఆయా దేశాలకు సంబంధించిన నైపుణ్య శిక్షణ యువతకు అందించాలని ముఖ్యమంత్రి ఏపీ ఎన్ఆర్టీకి సూచించారు. అమరావతిలో ప్రారంభించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంటర్నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో నైపుణ్య శిక్షణలో ప్రాధాన్యత సంతరించుకున్న ఇంటర్నేషనల్ ఏజెన్సీలను సర్వీస్ ప్రొవైడర్స్ గా నియమించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర విభజన తరువాత విదేశాల నుండి అమరావతికి వచ్చి.. పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉంటు న్న పలువురు పారిశ్రామి వేత్తలను ముఖ్యమంత్రి అభినందించారు. వ్యాపార ఉత్పత్తులలో ప్రపంచ స్థాయి కొత్త ఉత్పత్తులను అమరావతికి తీసుకురావాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. ఏన్ఆర్టీ అఫైర్స్ మరియు ఇన్వెస్ట్మెంట్ సలహాదారు రవి కుమార్ వేమూరు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఆంధ్రప్రదేశ్ ఇంట ర్నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్య మంత్రికి తెలిపారు. త్వరలో నాలుగు కేంద్రాలు ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివ రించారు. ఇప్పటికే కడప జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు రవి ముఖ్య మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ఆర్టీ సీ ఈఓ కె భవాని శంకర్, తానా అధ్యక్షుడు స తీష్ కుమార్, కోఆర్డినేటర్ బుచ్చి రాము, ఏపీ ఎన్ ఆర్టీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



లక్ష ఉద్యోగాలు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు

• వరల్డ్ లోనే ఫస్ట్ ఎకోఫ్రెండ్లీ డేటాసెంటర్ పార్క్ విశాఖలో ఏర్పాటు • ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ,అదాని గ్రూప్ మధ్య ఒప్పందం • ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ • అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని సమక్షంలో ఒప్పందం • డేటా సెంటర్ ఏర్పాటుకు అదానీ గ్రూప్‌ను ఒప్పించిన లోకేష్ • పలు విడతలుగా గ్రూప్ ప్రతినిధులతో చర్చలు • ఐటీ రంగ అభివృద్ధికి దోహదం చేయనున్న డేటా సెంటర్ పార్క్ • ఏపీకి క్యూ కట్టనున్న వరల్డ్ వైడ్ డేటా సెంటర్లు, సప్లయర్స్, టెలికమ్ కంపెనీలు దేశానికే డేటా హబ్‌గా మారనున్న ఏపీ • విశాఖపట్నం లో 500 ఎకరాల్లో మూడు ప్రాంతాల్లో 1 గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న అదాని



వెలగపూడి సచివాలయప్రతినిధి :సన్రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి ఓ వారం రోజులు ముందుగానే వచ్చింది. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత అతి ఎక్కువ పెట్టుబడులు పెడుతూ, లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్న అదానీ గ్రూప్తో కీలక ఒప్పందం జరగడంతో పండగ వాతావరణం నెలకొంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్ కృషితో అదానీ గ్రూప్ రూ. 70 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఎంవోయూ చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ప్రపంచంలోనే మొట్టమొదటి పర్యావరణహిత డేటా సెంటర్ పార్క్ ని విశాఖలో నెలకొల్పనున్నారు. ఈ మేరకు బుధవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలోని ప్రజావేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,అదాని గ్రూప్ ఛైర్మెన్ గౌతమ్ అదాని సమక్షంలో ఒప్పందం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ,అదాని గ్రూప్ మధ్య ఈ ఒప్పందం జరిగింది.రాష్ట్ర విభజన అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉన్న అనేక పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు మంత్రి నారా లోకేష్.ఇప్పుడు మంత్రి లోకేష్ సాధించిన అతి పెద్ద విజయంగా అదానీ గ్రూప్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ పార్క్ నిలవనుంది. ఇరవై ఏళ్లలో లక్ష ఉద్యోగాలు కల్పించే ఈ సెంటర్ కోసం అదానీ గ్రూప్ 70 వేల కోట్ల రూపాయలను పెట్టుబడులు పెట్టనుంది.విశాఖపట్నం లోని 500 ఎకరాల్లో మూడు ప్రాంతాల్లో 1 గిగా వాట్ డేటా సెంటర్ అదాని గ్రూప్ ఏర్పాటు చేయనుంది.ఏపీలో ఐటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి సూచనలతో మంత్రి లోకేష్ ఆలోచనలతో వివిధ పాలసీలు రూపొందించారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలు తమ కంపెనీల కార్యకలాపాలు ఏపీలో ప్రారంభించేందుకు ఈ పాలసీలు ఊతమి చ్చాయి. ఈ పాలసీలలో ఒకటైన క్లౌడ్ హబ్ పాలసీ అదానీ గ్రూప్ విశాఖ తరలివచ్చేందుకు దోహదపడింది. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనువైన పరిస్థితులు గురించి అదానీ గ్రూప్ ప్రతినిధులతో పలుదఫాలుగా భేటీ అయి మంత్రి నారా లోకేష్ వివరించారు. క్లౌడ్ హబ్ పాలసీ గురించి చెప్పి వారిని ఒప్పించగలిగారు. దీని ఫలితమే ప్రపంచంలోనే మొట్టమొదటి పర్యావరణహిత డేటా సెంటర్ పార్క్ ని విశాఖపట్నంలో అదానీ గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఈ పార్క్ ఏర్పాటులో భాగంగా 5 గిగా వాట్స్ సోలార్ పార్క్ ని కూడా నెలకొల్పనున్నారు. ఈ డేటా సెంటర్ ని ఇంటర్నెట్ కేబుల్ లాండింగ్ స్టేషన్ తో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించే కీలక కేంద్రంగా ఏపీ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, హార్డ్ వేర్ సప్లయర్స్,సాఫ్ట్ వేర్ ,స్టార్ట్ అప్, టెలికాం కంపెనీలు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

మన దేశంలో డేటా సెంటర్లు

డేటా సెంటర్ల విషయంలో భారతదేశం చాలావరకూ వెనకబడి ఉంది. చెన్నై, ముంబైలలో మాత్రమే ఈ సెంటర్లున్నాయి. 2016 నాటికి దేశంలో డేటా సెంటర్ల రంగం అభివృద్ధి 160 బిలియన్ డాలర్లు కాగా,ఇది ప్రపంచంతో పోల్చితే 2 శాతమే. ప్రతి ఏడాది ఈ రంగం 20 శాతం పెరుగుదల సాధిస్తోంది. డేటా సెంటర్ల ఏర్పాటుతో దీనిపై ఆధార పడిన అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభించడం వల్ల వృద్ధి రేటు పెరుగుతుంది. మనదేశంలో డేటా రక్షణ, గోప్యతకి పటిష్టమైన చట్టాలు రూపొందించడంతో డేటా సెంటర్ల ఏర్పాటుకి పెద్ద ఎత్తున కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ల పార్క్ ఏర్పాటుకి అనువైన ప్రదేశం అని అదానీ కంపెనీని ఒప్పించడంలో మంత్రి నారా లోకేష్ విజయం సాధించారు.దీంతోపాటు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, అమలు చేస్తున్న పాలసీలు, కల్పిస్తున్న సౌకర్యాలు చూసి..తాము ఏర్పాటు చేయదలచిన అతి భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మాత్రమే అనువైనదని అదానీ గ్రూప్ భావించి..ఎంవోయూ చేసుకుంది. డేటా సెంటర్ నిర్వహణకు అవసరమయ్యే విద్యుత్ తక్కువ ధరకే ఏపీలో అందుబాటులో ఉండటం, ఇంటర్నెట్ లాండింగ్ కేబుల్, మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం ముందుకు రావడంతో అదాని గ్రూప్..తమ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ని తొలి ఎంపికగా చేసుకుంది. తీరప్రాంతంలోని విశాఖకు అదానీ డేటా సెంటర్ పార్క్ నెలకొల్పనుండటంతో ఇది మన దేశానికే కాకుండా ఆగ్నేసియాకు ఈస్ట్ కోస్ట్ డేటా సెంటర్ హబ్ గా మారనుంది.

జిడిపి వృద్ధికి దోహదం....

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అదాని గ్రూప్ సారధ్యంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్ తో ఆంధ్రప్రదేశ్ దేశానికే డేటా సెంటర్ హబ్ గా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జిడిపి వృద్ధికి డేటా సెంటర్లు దోహదం చేయనున్నాయి.

క్లౌడ్ హబ్ పాలసీలో ఇచ్చే రాయితీలు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ హబ్ పాలసీలో భాగంగా నిరంతర విద్యుత్ సరఫరా, విద్యుత్ సబ్సిడీలు ఇవ్వడం, కార్యకలాపాలు ప్రారంభించిన వెంటనే ఫైబర్ కనెక్టివిటీ యాక్సిస్ ఇవ్వడం, రాయితీలు,మౌలిక వసతులు కల్పించడం వంటివి చేస్తున్నారు. క్లౌడ్ హబ్ పాలసీ ద్వారానే అదానీ గ్రూప్ తన డేటా సెంటర్ పార్క్ ని ఏపీలో నెలకొల్పబోతోంది.ఈ కార్యక్రమంలో ఐటీ సెక్రెటరీ విజయానంద్,అదాని గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు

నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో వ్యవస్థ ఉండాలి

గవర్నర్ నరసింహన్



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో వ్యవస్థ ఉండాలని గవర్నర్ నరసింహన్ అన్నారు. విశాఖ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు వర్సిటీలు పోటీపడాలని అనుకోవడం పెద్ద నేరమని తెలిపారు. వైద్య రంగంలో ఇప్పటికే ప్రైవేటు హవా పెరిగిందని, వైద్య, విద్యా రంగాలు ప్రభుత్వం చేతిలోనే ఉండాలని స్పష్టం చేశారు. ఈ రంగాలను పూర్తిగా ప్రైవేటుపరం చేయడం సరికాదన్నారు. పీహెచ్‌డీల్లో నాణ్యతపై ద ష్టి సారించాలని గవర్నర్ నరసింహన్ సూచించారు.

సింహాద్రి అప్పన్నను సన్నిధిలో గవర్నర్

విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి వారిని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం ప్రదక్షిణ అనంతరం వేద మంత్రాల నడుమ ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రమోహన్ సంప్రదాయం ప్రకారం స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు.

నరసారావుపేట ర్యాలీలో పాల్గొన్న ప్రముఖులు



నరసరావుపేట, సూర్య ప్రతినిధి : నరసరావుపేట పట్టణంలో స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మంత్రి ఆనందబాబు, ఆర్టీసీ చైర్మన్ వర్ల రామయ్య పర్యటించారు. క్రైస్తవ కల్యాణ మండపం శంకుస్థాపనకు యువనేత డాక్టర్ శివరామ్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో స్పీకర్ కోడెల, మంత్రి ఆనంధబాబు వర్ల రామయ్యలు పాల్గొన్నారు. శివరామ్ ఆధ్వర్యంలో ర్యాలీలో క్రైస్తవ సోదరి, సోదరులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. నరసరావుపేట కోటసెంటర్ నుండి బాబాపేట వరకూ భారీర్యాలీ జరిగింది. నరసరావుపేట 25, 26, 31వ వార్డులో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో స్పీకర్ కోడెల పాల్గొన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, గర్భిణీలకు శ్రీమంతాలు, అంగన్వాడీలకు ఫోన్లు స్పీకర్ అందించారు.

అఖిలప్రియ తెలుసుకోవాల్సింది చాలా ఉంది: చినరాజప్ప



కర్నూలు: మంత్రి అఖిలప్రియ గన్‌మెన్ల తిరస్కరణపై హోంమంత్రి చినరాజప్ప స్పందించారు. మంత్రి అఖిలప్రియ తెలుసుకోవాల్సింది చాలా ఉందన్నారు. సమస్యలు ఉంటే పెద్దల ద ష్టికి తీసుకురావాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ విషయం సీఎం ద ష్టికి కూడా వెళ్లిందని, ముఖ్యమంత్రి చంద్రబాబే సమస్యను పరిష్కరిస్తారని చినరాజప్ప పేర్కొన్నారు.

సిఐఐ,ఏపీ ఫిన్‌టెక్ వ్యాలీ మధ్య ఒప్పందం

• సిఐఐ,ఏపీ ఫిన్టెక్ వ్యాలీ మధ్య ఒప్పందం • ఫైనాన్స్ రంగంలో ఉన్న కంపెనీలతో సమన్వయ వేదికను సిఐఐ ఏర్పాటు • ఫిన్‌టెక్ రంగానికి సీఐఐ సహకారం • ఫిన్‌టెక్ కంపెనీలు ఎపికి వచ్చే విధంగా యూజ్ కేస్ రిపాజిటరీ ఏర్పాటు • రియల్ టైమ్ గవర్నెన్స్ అద్భుతంగా ఉందని కితాబు



వెలగపూడి సచివాలయప్రతినిధి :ఆంధ్రప్రదేశ్లో ఫిన్టెక్ రంగానికి ఇక నుంచి సీఐఐ పూర్తి సహకారం అందించనుంది. ఈ మేరకు బుధవారం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిఐఐ,ఏపీ ఫిన్టెక్ వ్యాలీ మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా ఆర్బీఐ,దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ ఫైనాన్స్ వ్యవస్థలు,ఫైనాన్స్ రంగంలో ఉన్న కంపెనీలతో సమన్వయ వేదికను సిఐఐ ఏర్పాటు చేయనుంది. మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ లో ఫిన్టెక్ రంగం అభివృద్ధికి సిఐఐ సహకరించనుంది. బజాజ్ ఫిన్ సెర్వ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఐఐ నేషనల్ కమిటీ ఆన్ ఇన్సూరెన్స్ అండ్ పెన్షన్స్ చైర్మన్ సంజీవ్ బజాజ్ తో సచివాలయంలో మంత్రి నారా లోకేష్, ఐటీ అధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో ఫిన్టెక్ రంగం అభివృద్ధి,రాష్ట్రంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సంజీవ్ బజాజ్ కి మంత్రి నారా లోకేష్ వివరించారు. ఇప్పటికే 25 ఫిన్టెక్ కంపెనీలు విశాఖలో తమ కార్యకలాపాలు ప్రారంభించడంతో విశాఖ ఫిన్టెక్ హబ్ గా మారుతోందని తెలిపారు. ఫిన్ టెక్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కి వచ్చే విధంగా యూజ్ కేస్ రిపాజిటరీ ఏర్పాటు చేసామన్నారు. ల్యాండ్ రికార్డ్స్ డిజిటలైజ్ చెయ్యడంతో పాటు బ్లాక్ చైన్ టెక్నాలజీ తో రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. పెట్టుబడులు ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో నెంబర్ వన్గా ఉందని, 24 వేల కోట్ల పెట్టుబడితో ఆంధ్రా పేపర్స్ ఎక్స్ లెన్స్ కంపెనీ, కియా ఆంధ్రప్రదేశ్ కి వచ్చాయని, ఐటీ రంగంలో అదాని గ్రూప్ అతి పెద్ద పెట్టుబడి పెట్టబోతుందని చెప్పారు. అనంతరం ఆర్టిజి సెంటర్ ను సందర్శించారు. వివిధ టెక్నాలజీల అనుసంధానం తో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అనే లక్ష్యంతో రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని మంత్రి బజాజ్కి వివరించారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ కార్యక్రమాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలవరం తో సహా వివిధ కీలక ప్రాజెక్టులను ఆర్టిజి సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. పేపర్లెస్ గవర్నెన్స్ అమలు చెయ్యాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలియజేశారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంతో ఇన్ని కార్యక్రమాలు అమలు చెయ్యడం నేను మొదటిసారి చూస్తున్నానని సంజీవ్ బజాజ్ తన స్పందనను తెలియజేశారు. రియల్ టైం గవర్నెన్స్ అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఫిన్ టెక్ రంగం అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఫిబ్రవరి 20న మండలి ఓటర్ల జాబితా



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 20వ తేదీన విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆర్పీ సిసోడియా ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గానికి, తూర్పు, పశ్చిమగోదావరి, క ష్ణా, గుంటూరు పట్టభద్ర నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా జాబితా ఈ నెల 10వ తేదీన విడుదల చేయనున్నారు. దీనిపై అభ్యంతరాలు, ఫిర్యాదులను ఈ నెల 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకూ తెలపవచ్చు. వాటిని పరిశీలించి ఫిబ్రవరి 17వ తేదీన సప్లిమెంటరీ ఓటర్ల జాబితాలను తయారు చేసి, తుది జాబితాను 20 తేదీన ప్రచురిస్తారు.

ఫిన్‌టెక్ హబ్‌గా విశాఖపట్నం

(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి):బజాజ్ ఫిన్ సెర్వ్ మ్యానేజింగ్ డైరెక్టర్, కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నేషనల్ కమిటీ ఆన్ ఇన్సూరెన్స్, పెన్షన్స్ ఛైర్మెన్ సంజయ్ బజాజ్‌తో సచివాలయంలో బుధవారం మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. వారి సమక్షంలో సిఐఐ, ఏపీ ఫింటెక్ వ్యాలీ మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫింటెక్ రంగం అభివద్ధికి పూర్తిస్థాయి సహకారం సిఐఐ అందించనున్నది. ఆర్బీఐ, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఫైనాన్స్ వ్యవస్థలు, ఫైనాన్స్‌రంగంలో ఉన్న కంపెనీలతో సమన్వయ వేదిక సిఐఐ ఏర్పాటుచేయనున్నది. మానిటరి అథారిటీ ఆఫ్ సింగపూర్, సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో ఫింటెక్‌రంగం అభివద్ధికి సిఐఐ సహకరించనున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఫింటెక్ రంగం అభివద్ధి, రాష్ట్రంలో వివిధరంగాల్లో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాల గురించి సంజయ్‌బజాజ్‌కి మంత్రి నారా లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విశాఖపట్నం ఫింటెక్ హబ్‌గా మారుతుందన్నారు. ఫింటెక్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కి వచ్చే విధంగా యూజ్ కేస్ రిపాజిటరీ ఏర్పాటుచేసామన్నారు. ప్రభుత్వం పెద్దఎత్తున టెక్నాలజీ వినియోగిస్తుందన్నారు. దీనితో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించడానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. ల్యాండ్ల రికార్డ్స్ డిజిటైజ్ చెయ్యడంతో పాటు బ్లాక్ చైన్ టెక్నాలజీ తో రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 25 ఫింటెక్ కంపెనీలు విశాఖపట్నంలో కార్యకలాపాలు ప్రారంభించాయన్నారు. పెట్టుబడులు ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో నెంబర్ 1గా ఉందన్నారు.

• మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో ఫిన్‌టెక్‌రంగం అభివృద్ధికి సిఐఐ సహకరం • ఫింటెక్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కి వచ్చే విధంగా యూజ్ కేస్ రిపాజిటరీ ఏర్పాటు • ప్రభుత్వం పెద్దఎత్తున టెక్నాలజీ వినియోగం

దేశంలో అతి పెద్ద రెండు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కే వచ్చాయన్నారు. 24 వేల కోట్ల పెట్టుబడితో ఆంధ్రా పేపర్స్ ఎక్సలెన్స్ కంపెనీ, కీయా ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయన్నారు. అభివద్ధి అంతా ఒకే చోట కేంద్రీకతం చెయ్యకుండా అన్ని ప్రాంతాలకు అభివద్ధి ఫలాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. అనంతపురంలో ఆటోమొబైల్ రంగం, తిరుపతి ఎలక్ట్రానిక్స్,విశాఖపట్నంలో ఐటీ, అమరావతిలో పరిశోధన, అభివద్ధి రంగం అభివద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐటీ రంగంలో అదాని గ్రూప్ అతి పెద్ద పెట్టుబడి పెట్టబోతుందన్నారు. అనంతరం ఆర్టిజి సెంటర్‌లో రియల్ టైం గవర్నెన్స్ గురించి వివరించారు. వివిధ టెక్నాలజీల అనుసందానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అనే లక్ష్యంతో రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ కార్యక్రమాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలవరంతో సహా వివిధ కీలక ప్రోజెక్టులను ఆర్టిజి సెంటర్ ద్వెరా నిరంతరం



పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం, వివిధ కార్యక్రమాల అమలు పై ప్రజల సంతోష సూచిక ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. సర్టిఫికెట్ లెస్ గవర్నెన్స్ అమలు చెయ్యాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. సంజయ్ బజాజ్ మాట్లాడుతూ ఒక రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంతో ఇన్ని కార్యక్రమాలు, రియల్ టైం గవర్నెన్స్ అమలు చెయ్యడం నేను మొదటిసారి చూస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫింటెక్ రంగం అభివద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

ఎన్టీఆర్ బయోపిక్ అపూర్వ విజయాన్ని అందుకుంది...

ఎన్టీఆర్ కథానాయకుడు చ్రిం అపూర్వ విజయాన్ని అందుకుందని మంత్రి లోకేష్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కథానాయకుడు చ్రిబందాన్ని అభినందించారు. తాతగారి జీవితం ఆధారంగా తెరకెక్కిన చ్రిం ఎన్టీఆర్ కథానాయకుడని, సామాన్య కుటుంబంలో జన్మించి, వెండితెర ఇలవేల్పుగా ఎదిగారని లోకేష్ కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి చర్రిసష్టించారని, తాతయ్య బయోపిక్ తీసిన మామయ్య బాలకష్ణకు లోకేష్ ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారు. ఎన్టీరామారావు జీవితం ఆధారంగా బయోపిక్ మొదటి భాగం బుధవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

హేతుబద్ధత లోపించిన 10 శాతం రిజర్వేషన్లు

● ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజి



విజయవాడ, సూర్య బ్యూరో : అగ్రవర్ణ పేదలకు కేంద్రం ప్రకటించిన రిజర్వేషన్‌లలో హేతుబద్దత, శాస్త్రీయత లోపించిందని ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ కారెం శివాజి అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ కార్యా లయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని అయితే రిజర్వేషన్లు ప్రక టించే ముందు కమిషన్ వేసి అధ్యయనం చేసి అగ్ర కులా లలో ఎవరూ వెనుకబడి ఉన్నారో వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. కేంద్రం ప్రక టిం చిన 10 శాతం రిజర్వేషన్లు అగ్రవర్ణాల పేదలకు ఇస్తున్నారా, ధనికులకు ఇస్తు న్నారా స్పష్టత ఇవ్వాలని శివాజి అన్నారు. కేంద్రం ప్రకటించిన రిజర్వేషన్లు కోటీశ్వరులకు అనుకూలంగా ఉండటం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండున్నర లక్షల ఆదాయం ఉన్నవారికి స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదని, రెండున్నర లక్షలు దాటితే ఇన్‌కంటాక్స్ చెల్లిస్తున్న తరుణంలో 8 లక్షల వార్షిక ఆదాయం,5 ఎకరాల భూమి,వెయ్యి చదరవు అడుగుల ఇళ్లు ఉన్నవారికి రిజర్వే షన్లు కల్పించడం దుశ్చర్య అని ఆయన పేర్కొన్నారు. కులవివక్షకు గురైనవారి కి రిజర్వేషన్లు ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో సూచించారని, అలాకాకుం డా ఆర్థిక పరంగా రిజర్వేషన్లు తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఎస్సీ, ఎ స్టీ బి సీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం వలన న్యాయం జ రుగుతుందన్నారు. కనీసం న్యాయశాఖను కూడా సంప్రదించకుండా హడా వి డిగా రిజర్వేషన్లు ప్రకటించడం దుర్మార్గమని, ఇది ఓట్లు దండుకునే చర్య అ ని ,ఇది రాజ్యాంగాన్ని తూట్లు పొడవడం, అవమానించడమేనన్నారు. ఈ విష య మై న్యాయనిపుణులతో చర్చించి ముందుకు వెళ్లతామని శివాజి పేర్కొన్నారు.

రూ.50 లక్షలతో చేనేత సహకార సంఘం భవనం

జొన్నలపాడు గ్రామంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి అచ్చెన్నాయుడు


(మేజర్ న్యూస్ శ్రీకాకుళం రూరల్) గ్రామీణ మండలం శాస్త్రులపేట లో రూ.13.90 కోట్ల తో నిర్మించిన మహాత్మా జ్యోతిరావు పూలే ఏ పి బి సి గురుకులంను రాష్ట్ర రవాణా, బి. సి. సంక్షేమ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు బుధవారం ప్రారంభించారు. గార మండలం జొన్నలపాడు గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించే చేనేత సహకార సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన మంత్రి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం 10 గురుకులాలు, 2 జూనియర్ కళాశాలలు మంజూరు చేయగా, 6 గురుకులాలు మత్స్యకారుల చిన్నారులకు మంజూరు చేసారు. అందులో ఒకటి వజ్రపు కొత్తూరు మండలం లో ఏర్పాటు చేసామని, బి సి సంక్షేమ శాఖ మంత్రి గా పదవి చేపట్టిన అనంతరం 65 కొత్త గురుకులాలను బి. సి లకు రాష్ట్రంలో ఏర్పాటు చేయగా అందులో 8 శ్రీకాకుళం జిల్లా కు కేటాయింపు, 65 గురుకులాలకు 2500 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసామని, త్వరలో జరిగే కేబినెట్లో ఆమోదం పొందుటకు చర్యలు చేస్తున్నామని, బి సి పాఠశాలల్లో



ఖాళీ గా ఉన్న 350 పోస్టులను డి. ఎస్. సి ద్వారా భర్తీ, ఒక్కొక్క గురుకులం నిర్మాణానికి రూ.34 కోట్లు మంజూరు, మంచి విద్య, ఆహారం చిన్నారులకు అందించాలనే లక్ష్యం, మంచి ప్రామాణిక విద్య అందించడంతో పాటు పోటీపరీక్షలను దీటుగా ఎదుర్కోనుటకు నారాయణ విద్యా సంస్థల ద్వారా తయారు చేస్తున్నామని, గురుకులం తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. కాకినాడ నుండి ఇచ్చాపురం వరకు గ్యాస్ పైప్ లైన్, ప్రతీ ఇంటికి నేరుగా పైపులైన్ ద్వారా గ్యాస్ సరఫరా, ప్రతీ ఇంటికి మీటర్, కొత్త రేషన్ కార్డులు మంజూరు, రంగు మారిన ధాన్యం కొనుగోలుకు అనుమతి కోరుతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచుతున్నామని, రజకులకు 50 సంవత్సరాలకు పింఛన్ మంజూరుకు ప్రతిపాదనలు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకు ఇప్పటికే పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ చౌదరి ధన లక్ష్మి, ఎమ్మెల్యే గుండ లక్ష్మీ దేవి, జిల్లా కలెక్టర్ కె. ధనంజయ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు గొండు జగన్నాథ రావు, కార్య నిర్వాహక ఇంజినీర్ కె. భాస్కర రావు, గురుకులం ప్రిన్సిపాల్ యు. గణపతి తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు



విజయవాడ, సూర్య బ్యూరో : సంక్రాంతిని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్, తిరుపతికి ఈ నెల 12న ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 02764 నెంబర్‌తో నడిచే ఈ రైలు హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి, సికింద్రాబాద్ 6.25కు వచ్చి 6.30కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది.

చకచకా బొమ్మ

గిన్నిస్‌కెక్కించేనమ్మా!



హైదరాబాద్ అమ్మాయి చకచకా బొమ్మలు చేస్తూ గిన్నిస్‌లోకి ఎక్కింది. మీరు వింటున్నది నిజమే! బేగం పేటలో ఉంటున్న ఇంజనీరింగ్ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ ఇటీవల స్వతంత్ర న్యాయమూర్తుల సమక్షంలో, చేతితో చేసిన పేపర్‌ను ఉపయోగించి తను తయారు చేసిన బొమ్మలను అతిపెద్ద ప్రదర్శనకు ఉంచింది. ఇందులో ఆమె *1,251* బొమ్మలను తయారు చేసి చూపడం ద్వారా గతంలో ఉన్న *1,145* బొమ్మల రికార్డును బద్దలు కొట్టి, తన పేరును గిన్నిస్‌లో చోటు దక్కించుకునేలా చేసుకుంది. ఇలా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను సృష్టించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీలో బీటెక్ (సీఎస్ఈ) మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవతో కలిసి మరో రెండు గిన్నిస్ రికార్డులు నెలకొల్పారు. హ్యాండ్‌మేడ్ పేపర్‌తో 3,501 ఓరెగామి వేల్స్, 2,100 ఓరెగామి పెంగ్విన్స్‌ను ప్రదర్శనకు పెట్టి గిన్నిస్ అధికారులకు ఆ వీడియోలను పంపగా, వారు రికార్డులు నమోదు చేసేందుకు సిద్దమయ్యారు. గత ఏడాది స్వతంత్ర న్యాయ మూర్తుల సమక్షంలో, చేతితో చేసిన పేపర్ ను ఉపయోగించి శివాలి తయారు చేసిన బొమ్మలను అతిపెద్ద ప్రదర్శనకు ఉంచింది. ఇందులో ఆమె 1,251 బొమ్మలను తయారు చేసి చూపడం ద్వారా గతంలో ఉన్న రికార్డును బద్దలు కొట్టి, తన పేరును గిన్నిస్‌లో చోటు దక్కించుకునేలా చేసుకుంది.



కదిలించిన వార్తాంశం

ఓ రోజు ఇంట్లో ఖాళీ సమయంలో రోజువారీ కార్యక్రమాలను ముగించుకుని ఇంటికొచ్చిన దిన పత్రికలో ఓ వార్త శివాలి జోహ్రి శ్రీవాస్తవని విపరీతంగా ఆకర్షించింది. 1145 క్లేల్ బొమ్మల బొమ్మలను తయారు చేసిన యుఎఇకి చెందిన ఒక మహిళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును గెలుచుకున్న వార్తను చదివింది, అందునా అది తనకు వచ్చిన కళ కావటంతో తను కూడా ఎందుకు ప్రయత్నించకూడదని భావించింది. ఇదే అంశాన్ని తన తల్లిదండ్రులతో కూడా పలు పర్యాయాలు చర్చించి, చివరకి ముం దడుకు వేసింది. అయితే ఈ ప్రయాణంలో ఆమె ఏకంగా ఐదు గిన్నిస్ రికార్డులను అందుకుంటానని ఊహించలేదని చెపుతోంది.

తల్లి సహకారం

చిన్నతనం నుండి చిత్రలేఖనం పై అమిత దృష్టి సారించిన ఆమె తన తల్లి నుండి అనేక కళలను నేర్చుకుంది.. తన తల్లిదండ్రులు కూడా ఆమెకు కళలపై ఉన్న ఆశక్తిని గమనించి అన్ని విధాలా ప్రోత్సాహమిచ్చారు. దీంతో ఆమెకు అనేక అంశాలలో నేర్చుకునే అవకాశాన్ని దక్కించుకుంది. ఈ క్రమంలోనే హైస్కూల్లో స్థాయి లో ఉన్నప్పుడే తన మెదడుకు పదును పెడుతూ కొత్త కొత్త ఆలోచనలతో కళారూపాలను తయారు చేయటం మొదలుపెట్టింది

ఈ క్రమంలోనే తల్లి నుంచి ప్రేరణ పొందిన కళలతో పాటు టివి ఇతర మాద్యాలలో చూసిన కళలఎని పుటికప్పుడు నిత్యం ప్రాక్టీస్ చేస్తూ, తనని తను ప్రోత్సహించుకోవటం ఆరంభిం చింది. ఇలా క్విల్లింగ్ కళతో పాటు ఇతర కళా రూపాలను తయారు చేయటం నేర్చుకందామె. బొమ్మల తయారీ, చిత్ర కళలపై మక్కువ చూపిన శివాలి జోహ్రి శ్రీవాస్తవ తల్లి కవిత జొహ్రి శ్రీవాత్సవ నిత్యం తన సహకారాన్ని అందిస్తూ, తగిన సూచనలు సలహాలు ఇవ్వటంతో తను చేసే తప్పులు తిరిగి కొనసాగకుంటా చూసుకుంటూ వివిధ కళలలో తనకంటూ ప్రత్యేకత ఉంచేలా తీర్చిదిద్దుకుంది.

గిన్నిస్ వైపు దృష్టి

పత్రికలలో చదివిన గిన్నిస్ రికార్డును బద్దలు కొట్టేందుకు శివాలి తీసుకున్న నిర్ణయాన్ని ఆమె తండ్రి అనిల్ శ్రీవాత్సవ మాకు ఈ రికార్డు సాధించమని ప్రోత్సహించారు. యు.ఎ.-ఆధారిత మహిళ క్లేల్డ్ డాల్స్ తయారీకి ఏకంగా ఒక సంవత్సరం వ్యవధిని తీసుకుంది. దానిని ముందు తిరగరాయాలని నిర్ణయించుకుని ఆదిశగా ప్రయత్నాలు ఆరంభించింది శివాలి. గిన్నిస్ ప్రదర్శన లో ఉంచేందుకు ప్రతి బొమ్మ రెండు అంగుళాలు ఎత్తు ఉండేలా చూడటంతో పాటు అవి ఒకదానికొకటి భిన్నంగా ఉన్నవిగా చూస్తు వెంటనే బొమ్మలపై పని చేయడం ప్రారంభించింది.

తదేక దీక్షతొ 1,200 మార్కులను తాకే 1,300 క్విల్లింగ్ సెట్లు ఉపయోగిం చి తల్లి సహకారంతో వీలైనంత త్వరగా ఈ రికార్డును పూర్తి చేయడానికి వారాంతాల్లో కూడా మేము పనిచేసింది. చేతితో తయారు చేసిన కాగితం ఆభరణాల యొక్క అతిపెద్ద ప్రదర్శనని సిద్ధం చేసాక రికార్డు కోసం దరఖాస్తు చేసుకుంది. ఇది గిన్నిస్ రికార్డుగా నమోదు కాగా, ప్రపంచ రికార్డు పొందిన తల్లి-కుమార్తెలుగా ఇరువురి పేర్లని గిన్నిస్ కమిటీ ప్రకటించి ఒక సర్టిఫికేట్‌ను ప్రదానం చేసింది.

వేర్వేరుగా

తన తల్లితో కలసి గిన్నిస్‌లో స్ధానం దక్కించుకున్న ఆమె అంతటితో తన ప్రయాణాన్ని ఆపేయలేదు. ఆపై 1251 క్లేల్డ్ బొమ్మల తయారీని తల్లి కుమార్తెలు వేర్వేరుగా తయారు చేయటం ఆరంభించి దరఖాస్తు చేసుకోవాలని అనుకున్నారు. ఈ క్రమంలోనే 2017 లో 7,011 క్లేల్డ్ పువ్వులు మరియు అదే సంవత్సరంలో 2,111 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇవి రెండు గిన్నిస్ రికార్డులే కావటంతోస్వతంత్ర్య న్యాయ వాదుల సమక్షంలో వీటిని పరిశీలించి తమ పుస్తకంలో శివాలి, ఆమె తల్లి కవితల పేర్లన ు నమోదు చేసింది. మరిన్ని గిన్నిస్ రికార్డులను అందుకునేందుకు తను, తన తల్లి అనేక బొమ్మల తయారీలో నిమగ్నమైనట్టు చెపుతుతోంది. శివాలి.



మిత్రులకు ప్రోత్సాహం

గిన్నిస్ రికార్డులతో ఎనలేని కీర్తి పొందిన శివానీ తమ కళాశాలకు కూడా పేరుతీసుకురావటంపై గీతం కళాశాల యాజమాన్యం అభినందనలతో ముంచెత్తింది. కళాశాల తరపున ఆమెను ప్రత్యేకంగా సన్మానించింది. లెక్చరర్లు, ఇప్పుడు ఆమె విజయాలు గుర్తించారు, తోటి విద్యార్థులందరూ గతం కన్నా తనని ఎక్కువగా గౌరవిస్తున్నారని శివాలి మీడియాకు చెప్పింది. నా క్యాంపస్‌లోని సహచరులు, మిత్రుల ఇతరులు తను రూపొందించిన బొమ్మల గురించి క్విల్లింగ్ తయారీలో ఎదురవుతు చిక్కులను తెలుసుకోవ టానికి ఆసక్తి చూవుతుంటారు, ఇదే అంశంపై కళాశాల క్యాంటీన్‌లో వారి సంశయాలను తీరుస్తుంటానని, చివరికి కళాశాల నుంచి ఇంటికి వెళ్లే నా బస్సు కోసం వేచి చూస్తున్న సమయంలోనూ వారు నన్ను అనేక ప్రశ్నలడుగుతారని, వారిలోని సృజనాత్మక ఆసక్తులను మరింత పెంపొందించేందుకు వాటిని కొనసాగించేందుకు ఈ విషయమై ఎక్కువగా మాట్లాడాల్సి వస్తుంటని, ఇందుకు తను గర్వపడుతున్నట్టు చెప్పింది శివానీ ఓ ప్రశ్నకు సమాధానంగా.

ఈ కళ పాఠశాలల్లో నేర్పిస్తా

తన చదువు పూర్తి చేసిన తదుపరి తను ఏ ఉద్యోగంలో చేరినా ఈ కళను విడిచెపెట్టబోనని, పెళ్లి చేసుకున్నాక భర్త ప్రోత్సాహాన్ని కూడా కోరుకుంటానని స్పష్టం చేసింది శివాలి. నా కళలు ఈ సమాజానికి ఉపయుక్తం కావాలి. ఈ కళలు నేర్చుకునేందుకు తను అనేక అంశాలను అధ్యయనాలు చేయటంతో పాటు ఈ కళపై అభిరుచి ఉన్న అనేకమందితో చిట్‌చాట్లు నిర్వహించాను. భవిష్యత్‌లొ ఈ కళ పిల్లలకు నేర్పించడానికి సిద్ధంగా ఉన్నాను. త్వరలో ఎంపిక చేసుకున్న పాఠశాలలో ప్రత్యేక విభాగం తెరవాలని ప్రణాళిక చేస్తున్నానని చెప్పింది శివాలి

-సత్యగోపాల్, హైదరాబాద్

స్వరరాగ గంగా ప్రవాహమే....



ఆ రాగం స్వర రాగ గంగా ప్రవాహం, ఆ గాత్రం జలధి తరంగం, ఆ గానం అలుపెరుగని సంకీర్తనం, అ గొంతులో పలకని భావంలేదు తిరగని గమకం లేదు. శాస్త్రీయ సంగీతాన్ని మధించి అమృతాని తన కఠంలో నింవుకున్న గాన గాంధర్వు డుభ్రతకటానికి అయన ఎంచుకున్న బాట పాట అయన జీవితంలో పాటకు ఎంతోచోటుంది. ఆర్ధిక వసతుల్లేక చదువు మధ్యలోనే ఆగిపోయింది. సంగీత నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా. అవకాశాలిచ్చి ఆదుకునేవాళ్లే లేరు. విశిష్టమైనవ్యక్తిత్వం, విలక్షణమైన స్వరమాధుర్యం. వీటినే నమ్మకుని ఎదిగిన అభినవ వాగ్గేయకారుడు.

కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ లో జనవరి 10 వ తేదిన 1940 సంవత్సరంలో క్రైస్తవ కుటుంబంలో జన్మించాడు కె.జె యేసుదాస్ .అతని పూర్తిపేరు కట్టస్సెరి జోసెఫ్ యేసుదాస్. తండ్రి ఆగస్టిన్ జోసెఫ్ తల్లి ఎలిజి =బెత్ జోసెఫ్.తండ్రి శాస్త్రియ సంగీత కళాకారుడు కావడం చేత బాల్యం నుంచి శాస్త్రియ ం సంగీతంపై మక్కువను పెంచుకున్నాడు.నాన్న వడి యేసుదాస్‌కు సరిగమల బడి. తర్వాత అర్.ఎల్.వి మ్యూజిక్ అకాడమీలో నూ కాలేజ్ అప్ మ్యూజిక్ తిరువనంతపురంలో సంగీత విద్యనుఅభ్యసించారు. కే.అర్ కుమార స్వామి, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యంగార్ ప్రోద్బలంతో విద్యను పూర్తి చేశారు. యువజనోత్సవాలలో బంగారు పతకాలు సాధించాడు . ప్రముఖ కర్నాటక సంగీత విద్యాంసుడు చెంబై వైద్యనాధన్ వద్ద శిష్యరికం చేసి శాస్త్రీయ సంగీతంపై పట్టు సాధించి ఆయనతో కచేరీ చెసే స్ధాయికి ఎదిగి, ప్రియ శిష్యుడైనాడు. కొచ్చిన్ లొని యువగాయకులని పోత్సహించె కళాభవన్ అతని స్వరప్రస్ధానానికి వేదికఆయింది

తండ్రి మరణం మతపెద్దల అంక్షలు తన కాంక్షను అడ్డుకోలేకపోయాయి స్నేహితులు చేసిన ధన సహాయంతో మద్రాస్ చేరుకున్నాడు. సినీ నేపథ్య గాయకునిగా అవకాశాల కోసం ఎదురుచూస్తూ చిన్న చిన్న కచేరీలు చేస్తూ కాలం గడిపాడు. కొత్త గళాల కోసం అన్వేషిస్తున్న సంగీతదర్శకుడు యం.బి. శ్రీనివాసన్ కువైకోం చంద్రన్, యేసుదాస్ పేరును సూచించాడు. 1916 నవంబర్ 14 నకాలపాదుగళ్ చిత్రంలో సంఘసంస్కర్త శ్రీనారాయణగురు రచించిన జాతి బేధం అను నాల్గు చరణాల పాడిసినీనేపధ్య గానాన్ని ప్రారంభించారు.

1976 లోసలీలొానర్చి దరి సంగీత దర్శకత్వంలోని ఆనందమాలి అనే చిత్రం లో జానేమన్జా నేమన్ ఆంటూ ఉర్రూతలూగించింది. రవీంద్ర జైన్ సంగీత దర్శకత్వం వహించిన చిత్చోర్చిత్రంలోని గోరితెరగావ్బడాప్యారా అంటూ మృదు మధురగీతాన్ని అలాపించి సంగీత ప్రియులను మెప్పించాడు యేసుదాస్. బప్పిలహరిలాంటి సంగీతదిగ్గజాల సంగీతబాణీలకు విలక్షణ వాణి తోడై సంచలనాలను సృష్టించింది.

రేడియోలో పాడటానికి తిరస్కరింపబడిన కఠం కఠోరసాధనతో ఖజకిస్తానడియోలో రష్యన్‌గీతాన్ని ఆలపించే స్ధాయికి చేరింది. అలయ ప్రవేశం లేకపోయినా సంకీర్తనాదళాలు కృష్ణుని పాద పీఠాన్నిచేరినాయి, శబరి గిరీసుని కిజోలపాటైంది. అచరణం రాగ కిరణమై సాయి చరణాన్నితాకింది. కోండలలో నెలకోన్న కోనేటి రాయుడికి స్వరార్చన చేసింది. వేంకటేశ్వరుని తలవుల మునకలో అలసిన దేవేరి అలమేలు మంగకుసుప్రభాతమైంది

మళయాళ మలయసమీరమై, తమిళతెమ్మెరయై,
కన్నడకర్పూరమై, తీయని తేట తెలుగుపాటైంది.
కోదండపాణి బాణికి యేసుదాసు వాణి
నిండుచందమామలా తెలుగింటి లోగిళ్లలో
అందమైన వెన్నెలను కురిపించింది,
ముద్దబంతి నవ్వుల మూగబాసలలో
ముసిముసి నవ్వులను వినిపించింది.
అకాశదేశాన్న లలిత ప్రియ కమలమై విరిసినది
దేవుడే ఇచ్చాడు వీధి ఒక్కటి అంటూ తాత్వికతను
చెప్పింది. దారిచూపిన సంగీతదేవత చేయి వీడనుంది.
జన్మ జన్మలకు తోడుగా నిలవమంది.
పచ్చని చిలుకలకు తోడుగా తెలుగు పలుకులు
పలికే కోయిలలా తెలుగు పాటకు వెన్నంటి ఉంది

దేశవిదేశాలలో విశ్వవేదికలపై భారతీయ సంగీతాన్నివినిపించి గళం. శాంతి మంత్రాన్నిప్రతిద్వనింపజేసింది2001 ఆహింసాఅనె ఆల్బం కోసం సంస్కతం, లాటిన్, ఆంగ్ల భాషల్లోని గీతాలను న్యూ ఏజ్ కర్నాటక సంగీతాలను మేళవించి పాడి మంత్రముగ్దులని చేశారు. అరబిక్ పాటలను కర్నాటక శైలిలో పాడి ఆశ్చర్యచకితులనుచేశాడు. ఇంటర్నేషనల్ పార్లమెంట్ ఫర్ సేఫ్టి ఆండ్ పీస్ సభ్యుడిగా పనిచేశారు.

1999 ప్యారీస్‌లో జరిగిన మ్యూజిక్ ఫర్ పీస్ కార్యక్రమంలో ఆవుట్ స్టాండింగ్ అచీవ్ మెంట్ ఇన్ మ్యూజిక్ అండ్ పీస్ అవార్డుతో యునెస్కో గౌరవించింది.అనేక సాంస్కృతిక సేవా సంస్ధల సన్మాన సత్కారాలని, విశ్వవిద్యాలయాలనుంచి గౌరవ డాక్టరేట్లను అందుకున్నాడుయేసుదాస్. 1973 లో పద్మశ్రీ 2002లో పద్మభూషణ్ పురస్కారాలతో భారత ప్రభుత్వం గౌరవించింది.. అస్సాం, కాశ్మీరి భాషల్లో తప్ప మిగితా భారతీయ భాషల్లో పాడిన గాయకుడు. 7 సార్లు జాతీయ ఉత్తమగాయకుడి పురస్కారం అయన్ని వరించింది 5 సార్లు మళయాళం, ఒక్కసారి హింది, ఒక్కసారి తెలుగు భాషలకు ఈ గౌరవం దక్కింది. కేరళ, ,కర్నాటక, తమిళనాడు , ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగా ల్ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 40 పైగా ఆవార్డులను అందుకొన్నాడు. సినీసంగీతనేపధ్యగాయకునిగాఎదిగినయేసుదాస్తనసంగీతాన్నిసంఘహితాని మాత్రమేకోరుతుందని అదికుల,మత, ప్రాంత,భాషా, బేధాలకు అతీతమని నమ్మి అచరించినస్వరయోగి. నీగాత్రానికి సంగీతప్రియులుఎన్నటికదాసులే గానగంధర్వునికి అభినందనమందారమాల. జన్మదినోత్సవ శుభాకాంక్షలు.


– శ్రీధర్ వాడవల్లి. 9989855445

cinema@suryaa.com

సూర్య సినిమా

సూర్య
హైదరాబాద్
గురువారం
10 జనవరి 2019

ఫ్రస్ట్రేషన్ నుంచి పుట్టే ఫన్ మామూలుగా ఉండదు



విక్టరీ వెంకటేష్

మూడు దశాబ్దాలుగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో అభిమానులని, ప్రేక్షకులని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరో విక్టరీ వెంకటేష్. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ వెంకటేష్ చిత్రాలకు పెద్ద ఫ్యాన్స్. సోలో హీరోగానే కాకుండా మల్టీ స్టారర్ చిత్రాలను చేయడానికి ముందుగా ముందడుగు వేసింది విక్టరీ వెంకటేష్ అనే చెప్పాలి. దృశ్యం, గురు వంటి డిఫరెంట్ చిత్రాల తర్వాత వెంకటేష్ నటించిన తాజా చిత్రం ఎఫ్ 2. వరుణ్‌తేజ్ మరో హీరోగా నటించారు. తమన్నా, మెహ్రీన్ కథానాయికలు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై హ్యాట్రిక్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు సమర్పకుడిగా శిరీష్-లక్ష్మణ్ ఎఫ్ -2 చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం జనవరి 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా విక్టరీ వెంకటేష్ పత్రికలవారితో ముచ్చటించారు.

అనిల్ రావిపూడి నా సినిమాలన్నీ పరిశీలించి

ఈ సినిమాలో ఫన్, ఫ్రస్ట్రేషన్ రెండూ ఉంటాయి, పండుతాయి. అదే ఈ సినిమా ప్రత్యేకత. దర్శకుడు అనిల్ రావిపూడి నా గత సినిమాల్ని బాగా పరిశీలించి ఈ సినిమా కథ సిద్ధం చేశారు. పెళ్లికి ముందు పెళ్లికి తర్వాత జీవితాలు ఎలా ఉంటాయి అనేది బాగా చూపించారు. సంక్రాంతి సందడికి తగ్గ సినిమా ఇది. ఈ పండుగకి కుటుంబమంతా కదిలి థియేటర్‌కు వెళ్తుంది. నాలుగైదేళ్లుగా సంక్రాంతి వసూళ్లే దానికి నిదర్శనం. ఈ పండుగకి కూడా మా సినిమా అందరికీ వినోదాన్ని పంచుతుంది.

అప్పటి అబ్జర్వేషన్ ఇప్పుడు పనికొస్తోంది

కుటుంబ కథలు నాకు బాగా కనెక్ట్ అవుతుంటాయి. ఈ సినిమాలో కుటుంబ నేపథ్యంలో చాలా సన్నివేశాలు ఉంటాయి. చిన్నప్పటి నుంచి కుటుంబంలో ఎవరు ఎలా ఉంటారనే విషయాన్ని పరిశీలించడం అలవాటు. స్కూలు, కాలేజీల్లో చదివే రోజుల్లో నా స్నేహితుల ఇళ్లకు కూడా వెళ్లేవాడ్ని. అక్కడి వాతావరణాన్ని పరిశీలించేవాడ్ని. అదే ఇప్పుడు పనికొస్తోంది'.

ఆ విషయాల్ని నేను పట్టించుకోను

'గురు' తర్వాత చాలా కథలు విన్నా. కానీ ఏవీ కుదరలేదు. దేనికైనా సమయం రావాలి. ఈ సినిమాలో చాలా కొత్తదనం ఉంది. అదే నాకు బాగా నచ్చింది. మల్టీస్టారర్, సోలో అనే విషయాల్ని నేను పట్టించుకోను.. 30 ఏళ్ల కెరీర్ తర్వాత కూడా ఇంకా లెక్కలేసుకుంటే ఏం బాగుంటుంది? సినిమా బాగుందా.. లేదా.. నిర్మాతలకు లాభం వస్తుందా.. లేదా? అనే ఆలోచిస్తాను. నా దగ్గరికి వచ్చిన మంచి కథల్ని ఎంచుకుంటూ ప్రయాణం చేస్తున్నా.

ఆ చట్రంలో నేనెప్పుడూ ఇరుక్కోలేదు

ఇమేజ్ అనే విషయాన్ని నేను మొదటి నుంచి పట్టించుకోలేదు. అది నా చేతుల్లో ఉండే విషయం కూడా కాదు. నా సినిమాతో ప్రేక్షకులకు వినోదం అందుతుందా.. లేదా? అని మాత్రమే ఆలోచిస్తాను. యువతరం కథానాయకులు, దర్శకుల్లోని ఉత్సాహం నన్ను బాగా ఆకట్టుకుంటోంది. నేను ఇది వరకు తీసిన 'గురు' సినిమాలో దర్శకురాలు సుధా కొంగర నా హావభావాల్ని పూర్తిగా మార్చేశారు. అనిల్ రావిపూడి కూడా ఈ సినిమాలో నన్ను కొత్తగా చూపించారు.

ఆవేశకావేషాలకు నేనెప్పుడూ దూరం

వరుణ్‌తేజ్‌కు ఇది కొత్త జోనర్ అయినా చాలా బాగా నటించాడు. యువతరం నాయకులతో కలిసి పనిచేస్తే నా పాత రోజులు గుర్తుకు రాలేదు. వాళ్ల స్టైల్‌లో వారు చేస్తున్నారు. అప్పట్లో మా స్టైల్‌లో మేం చేశాం. వ్యక్తిగతంగా నేను ఎప్పుడూ అంత ఆవేశపడను. ప్రకృతిని బాగా ఇష్టపడుతాను. రోజూ సూర్యోదయాన్ని.. ప్రకృతి మధ్య కూర్చుని ఆ శబ్దాల్ని గ్రహిస్తుంటాను. అదే నాపై ప్రభావం చూపిస్తుంటుంది.

ఇచ్చింది తీసుకోవడమే నాకు అలవాటు

ఇతర కథానాయకులు ఏం చేస్తున్నారని నేను చూడను. నా దగ్గరికి ఏం కథ వచ్చింది అనేదే నాకు ముఖ్యం. ఇచ్చింది తీసుకోవడమే నాకు అలవాటు. అదెందుకు రాలేదు, ఇదెందుకు చేయలేదు.. అని ఎప్పుడూ ఆలోచించలేదు. 'రోజా' సినిమాను నేను చేయాల్సి ఉంది. ఆ సమయంలో నా చేతికి గాయం కావడంతో ఆ సినిమా చేయలేకపోయా. కానీ దాని గురించి ఎప్పుడూ బాధపడలేదు. అది చేయలేకపోయినా తర్వాత 'సుందరకాండ' లాంటి కుటుంబ కథా చిత్రాలు చాలా చేశాను. జీవితంలో కొన్ని మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఏం జరిగినా మన మంచికే అనుకుంటాను.

చైతూతో వెంకీ మామ


ప్రస్తుతం 'వెంకీ మామ' సినిమాలో నటిస్తున్నా. ఇది ఓ మంచి కథ. ఎమోషన్స్, బంధాలు, విలువలు.. ఇలా అన్నీ ఉంటాయి. నా తర్వాతి సినిమాల కోసం మరికొంతమంది యువ దర్శకులు కథలు సిద్ధం చేస్తున్నారు!!

క్రిష్ కృషి ఫలించింది



ఎన్టీఆర్ బయో పిక్ కోసం కంగనా రనౌత్‌తో హిందీలో రూపొందిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం మణికర్ణికను త్యాగం చేసిన క్రిష్ కష్టం ఫలించింది. నందమూరి బాలకృష్ణతో క్రిష్ రూపొందించిన ఎన్టీఆర్-బయోపిక్‌కి ప్రపంచ వ్యాప్తంగా గల తెలుగువారి నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. రాజకీయాలకు, సామాజిక వర్గాలకు అతీతంగా ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్టీఆర్ అనే కారణజన్ముడి బయోపిక్ తెరకెక్కించే సాహసానికి తెగించి, అందులో నూటికి నూరుపాళ్లు కృతకృత్యుడైన క్రిష్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని వివాదాలకు అతీతంగా తెరకెక్కించిన తీరు, పలువురు నటీనటుల నుంచి అభినయం రాబట్టుకున్న తీరు దర్శకుడిగా క్రిష్‌ను పది మెట్టు ఎక్కించిందని అందరూ ముక్త కంఠంతో అభినందిస్తున్నార

200 కోట్ల క్లబ్బులో సింబా



రణవీర్‌సింగ్-రోహిత్‌శెట్టి కలయికలో తెరకెక్కిన సింబా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. 12 రోజుల్లో 200 కోట్లు రాబట్టి బ్లాక్‌బస్టర్ హిట్స్ జాబితాలో స్థానం సంపాదించుకుంది. తెలుగు టెంపర్‌కి రీమేక్‌గా రూపొందిన ఈ చిత్రంపై పలువురు మేధావులు విమర్శలు కురిపించినప్పటికీ, అవి ఈ చిత్రం వసూళ్లపై ప్రభావం చూపలేకపోయాయి!!

ప్రణయం... ప్రణవం



చరిత అండ్ గౌతమ్ ప్రొడక్షన్స్ పతాకంపై 'ఈ రోజుల్లో' శ్రీ మంగం, శశాంక్, అవంతిక హరి నల్వా, గాయత్రి అయ్యర్ ప్రధాన పాత్రల్లో కుమార్ జి. దర్శకత్వంలో తను.ఎస్ నిర్మిస్తోన్న చిత్రం 'ప్రణవం'. ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా దర్శకుడు కుమార్.జి చిత్ర విశేషాలు తెలియజేస్తూ...భరతనాట్యం నేపథ్యంలో లవ్, సస్పెన్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. మ్యూజిక్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది' అన్నారు. జెమిని సురేష్, నవీన, జబర్దస్త్ బాబి, దొరబాబు, సమీర, తదితరులు నటిస్తోన్న ఈ చిత్రానికి పిఆర్వో: వంగాల కుమార స్వామి: స్టిల్స్: శశాంక్ శేఖర్, డిఓపి: మార్గల్ డేవిడ్, కొరియోగ్రాఫర్: అజయ్ శివశంకర్, కో-డైరక్టర్: శ్రావణ్ నల్లూరి, సంగీతం: పద్మనావ్ భరద్వాజ్, ఎడిటర్: సంతోష్, ఫైట్స్: దేవరాజ్, లిరిక్స్: కరుణాకర్, సిహెచ్ విజయ్‌కుమార్, రామాంజనేయులు, నిర్మాత: తను.ఎస్, కో-ప్రొడ్యూసర్స్: వైశాలి, అనుదీప్, దర్శకత్వం: కుమార్.జి!!

అపర చాణక్యుడు 70లో అడుగుపెడుతున్నాడు



బాగు కోరే బావమరిదిగా
చిరంజీవికి బాసటగా నిలిచి
మేనల్లుడ్ని మగధీరుడిగా మలిచి
తనయుడ్ని సరైనోడిగా
తీర్చిదిద్దిన ఘనత
అల్లు అరవింద్ సొంతం!

తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అగ్ర నిర్మాతలున్నారు. కానీ అపర చాణక్యుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని మెగా ప్రొడ్యూసర్‌గా అలరారుతున్న అరుదైన నిర్మాత అల్లు అరవింద్. సుప్రసిద్ధ హాస్యనటుడు స్వర్గీయ అల్లు రామలింగయ్య తనయుడిగా ఇండస్ట్రీకి పరిచయమైన అల్లు అరవింద్.. నిర్మాతగా తనకంటూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. కెరీర్ మొదట్లో నటుడిగా కొన్ని సినిమాలు చేసిన అల్లు అరవింద్.. ఆ తర్వాత గీతా ఆర్ట్స్ స్థాపించి ఎన్నో విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. ముఖ్యంగా చిరంజీవి హీరోగా ఆయన నిర్మించిన విజేత, పసివాడి ప్రాణం, అత్తకు యముడు అమ్మాయికి మొగుడు, రౌడీ అల్లుడు వంటి పలు చిత్రాలు సంచలన విజయాలు సాధించాయి. చిరంజీవి తరం తర్వాత వచ్చిన వారసులతోనూ సినిమాలు నిర్మించారు అల్లు అరవింద్ తనయుడు అల్లు అర్జున్‌ను గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయం చేశారు. మేనల్లుడుకి మగధీర సినిమాతో ఇండస్ట్రీ హిట్ ఇచ్చారు. తెలుగు ఇండస్ట్రీలో తొలిసారి 40 కోట్ల బడ్జెట్ పెట్టి 70 కోట్లకు పైగా వసూలు చేసిన ఘనత అల్లు అరవింద్‌కి దక్కింది. హిందీలో అమీర్ ఖాన్ లాంటి హీరోతో గజిని సినిమా నిర్మించి 100 కోట్ల మార్క్‌కు శ్రీకారం చుట్టారు.

ఇక తెలుగులో పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన జల్సా సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి 1000 థియేటర్ల ట్రెండ్ పరిచయం చేసారు. కేవలం మెగా హీరోలతోనే కాకుండా నాని, శర్వానంద్ ఇలాంటి హీరోలతో కూడా సంచలన సినిమాలు నిర్మించారు అల్లు అరవింద్. ఇప్పటికీ వరస సినిమాలు నిర్మిస్తూ గీతా ఆర్ట్స్‌ను తెలుగు ఇండస్ట్రీలో ఒక ప్రత్యేక సంస్థగా నిలబెట్టారు అల్లు అరవింద్. నేడు 70వ పుట్టినరోజు జరుపుకుంటున్న బహుముఖ ప్రతిభాశాలి అల్లు అరవింద్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!!

కాంచన 3వ కన్ను తెరిస్తే?



ముని, కాంచన, కాంచన-2తో హర్రర్ కామెడి చిత్రాలు సౌత్ ఇండియాలోనే సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. రాఘవ లారెన్స్ హీరోగా, దర్శకుడిగా ముని ఫ్రాంచైజీస్ నుండి వస్తున్న హర్రర్ కామెడి చిత్రం కాంచన-3. ఈ చిత్ర లారెన్స్‌కి స్పెషల్ చిత్రంగా తెరకెక్కుతుంది. తమిళ, తెలుగు బాషల్లో ఈ చిత్రం షూటింగ్ దాదావు పూరి ్తకావొస్తుంది. రాఘవ లారెన్స్ కాంచన-3 కోసం ఒక ప్రత్యేక మోషన్ పోస్టర్‌ని తెలుగు వెర్షన్ కోసం రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌ని తెలుగులో మెదటిసారిగా డాల్బి అట్మాస్ సౌండ్‌తో విడుదల చేశారు. ఈ చిత్రాన్ని తెలుగులో లైట్ హౌస్ మూవీమేకర్స్ బ్యానర్‌పై బి.మధు సమర్పణలో రాఘవేంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రాఘవ నిర్మాణంలో తెరకెక్కించారు. ఏప్రిల్ 18న విడుదల కానున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ని పాత్రికేయల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు.

ఈ సందర్భంగా బి.మధు మాట్లాడుతూ.. రాఘవ లారెన్స్ స్వయంగా అందించిన హర్రర్ సినిమాలు అన్నీ సూపర్ హిట్లే. అందులో ముని సీక్వెల్స్ మరీ స్పెషల్. కాంచన్ పేరుతో స్టార్టయిన తరువాత ఇప్పుడు కాంచన-3 సినిమాని ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నాము. రాఘవ లారెన్స్‌కి ఈ చిత్రం చాలా ప్రత్యేకం అనే చెప్పాలి. ఈ సీరిస్‌లో ఇది నాలుగో చిత్రం. ఆయన ప్రతి చిత్రంలో తన గెటప్‌ని సామాన్య ప్రేక్షకుడికి దగ్గరగా వుండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఈ చిత్రంలో వైట్ హెయిర్‌తో న్యూస్టైల్‌కి నాంది పలికారు. ఈ కాంచన -3 మోషన్ పోస్టర్‌కి ఇప్పటికే స్పందన చాలా బాగుంది. గత మూడు చిత్రాలని మించి కాంచన-3 వుండబోతుందని నమ్ముతున్నాము.. అని అన్నారు!!

యుద్ధం చేయాలి గెలవడానికి కాదు బ్రతకడానికి



తారా క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ పారిశ్రామికవేత్త బ్రహ్మానందరెడ్డి నిర్మిస్తోన్న చిత్రం బైలంపూడి. హరీష్ వినయ్, తనిష్క తివారి జంటగా నటిస్తోన్న ఈ చిత్రానికి అనిల్ పి.జి రాజ్ దర్శకుడు. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం లిరికల్ సాంగ్ బాలీవుడ్ హీరోయిన్ మైరా అమిథి లాంచ్ చేశారు.

నిర్మాత బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్తగా ఉన్న నేను సినిమారంగంపై ఆసక్తితో తొలిసారిగా నిర్మాతగా బైలంపూడి చిత్రాన్ని నిర్మిస్తున్నా. అందరూ కొత్తవారైనప్పటికీ ఎంతో సహజసిద్ధంగా నటించారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో సినిమాని తెరకెక్కించాము. ఇక్కడ యుద్ధం చేయాలి.. గెలవడానికి కాదు, బతకడానికి అనేది మా సినిమా క్యాప్షన్. పిల్లల దేవుడు అనే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశాం. అందరికీ నచ్చుతుందన్న నమ్మకం ఉంది అన్నారు.

హీరో హరీష్ వినయ్ మాట్లాడుతూ.. సుభాష్ గారు అద్భుతమైన సాంగ్స్ ఇచ్చారు. దర్శక నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సినిమా తీసారు అన్నారు.

దర్శకుడు అనిల్ పిజి రాజ్ మాట్లాడుతూ.. దర్శకుడుగా ఇది తొలి సినిమా. బైలంపుడి అనే గ్రామంలో జరిగే లవ్ అండ్ పొలిటికల్ చిత్రమిది. ప్రస్తుతం కొత్త కథలను ఆదరిస్తున్నారు. ఆ తరహాలో వచ్చే మా సినిమాను కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నా.. అన్నారు!!

నా చెల్లిని ఎవరు చంపారు ?

- దేశ రాజధానిలో ప్లకార్డులు చూపిస్తూ అందరిని అడుగుతున్న అన్న
- హిట్ అండ్ రన్ ఘటనలో యువతి దుర్మరణం
- దోషులను గుర్తించలేకపోయిన పోలీసులు
- సొంతంగా రంగంలోకి దిగిన సోదరుడు మయాంక్

న్యూఢిల్లీ : స్కూటీపై వెళుతున్న చెల్లిని గుర్తు తెలియని కారు ఢీకొట్టి చంపేసింది. ఈ విషయంలో సరైన సాక్ష్యాలు దొరకకపోవడంతో పోలీసులు సైతం చేతులు ఎత్తేశారు. అయితే, ఆమె అన్నయ్య మాత్రం పట్టు వీడలేదు. అధికారులు సాయం చేయకపోయినా తన చెల్లిని చంపిన హంతకులను పట్టుకోవడం కోసం ప్లకార్డులు, కర పత్రాలతో పోరాటం మొదలుపెట్టాడు. ఈ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో చోటు చేసుకుంది. ఢిల్లీకి చెందిన కనక గోయల్ (21) స్థానికంగా ఉండే ఢిల్లీ విశ్వవిద్యాలయంలో పీజీ చేస్తోంది. ఈ క్రమంలో ముకర్బా చౌక్ వద్ద ఈ నెల 2న ఓ కారు ఆమె నడుపుతున్న స్కూటీని బలంగా ఢీకొట్టి వెళ్లిపోయింది. రక్తపుమడుగులో పడిపోయి చాలాసేపు కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడిన బాధితురాలు చివరికి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు సరైన సాక్ష్యాలు లేకపోవడంతో విచారణలో ముందుకు వెళ్లలేకపోయారు. దీంతో సోదరుడు మయాంక్ (25) రంగంలోకి దిగాడు. చెల్లి ఫోటో, ప్రమాదానికి గురైన వాహనం, హెల్మెట్ చిత్రాలతో మయాంక్ కరపత్రాలు, ప్లకార్డులు తయారు చేయించాడు. వీటిని ప్రయాణికులకు పంచుతూ తన చెల్లి హంతకుల వివరాలు తెలిస్తే చెప్పాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాడు. ఈ విషయమై మయాంక్ స్పందిస్తూ, తన సోదరిని ఎవరో కావాలనే హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశాడు. తన చెల్లి హంతకులను పట్టుకుని తీరుతానని మయాంక్ స్పష్టం చేశాడు.

అగ్రవర్ణాలకు రిజర్వేషన్ బిల్లుపై రాజ్యసభలో చర్చ



- సెలక్ట్ కమిటీకి పంపాలన్న ప్రతిపక్షాలు
- విద్య, ఉద్యోగ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు
- బిల్లుపై చర్చ జరగాలన్న కాంగ్రెస్ పార్టీ
- గందరగోళంతో వాయిదాపడ్డ రాజ్యసభ

న్యూఢిల్లీ : అగ్ర వర్ణాల్లోని పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఈబీసీ బిల్లు-2018ను కేంద్రం బుధవారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మంగళవారం ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి థావర్ చంద్ గెహ్లాట్ ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బిల్లుపై చర్చ జరిపేందుకు 3 గంటల సమయం ఇస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. దీంతో కీలకమైన బిల్లుపై ఇంత తక్కువ సమయం సరిపోదంటూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేయడం ఆపాలని ఈ సందర్భంగా డీఎంకే సభ్యులు నినాదాలు చేశారు. బిల్లుకు తాను సవరణ ప్రతిపాదిస్తున్నట్లు డీఎంకే సభ్యురాలు కనిమొళి ప్రకటించగా, చైర్మన్ అందుకు అంగీకరించలేదు. దీంతో బిల్లును వెంటనే సెలెక్ట్ కమిటీకి పంపాలని డీఎంకే, సీపీఐ డిమాండ్ చేశాయి. కాగా, ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. అయితే, బిల్లును ఇప్పుడేఆమోదించాల్సిన అవసరం లేదని వాదిస్తూ, దీనిపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మరో వైపు ఈ బిల్లుపై చర్చకు దూరంగా ఉండాలని బీహార్‌కు చెందిన రాష్ట్రీయ జనతా దళ్ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా రాజ్యసభను ఒక రోజు పొడిగించడంపై సభ్యులు అభ్యంతరం తెలిపారు. చివరికి సభలో గందరగోళం నెలకొనడంతో చైర్మన్ సభను బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.

రిజర్వేషన్లు బూమరాంగ్ అయితే...

అగ్ర వర్ణాల్లో ఆర్థికంగా వెనకబడిన వర్గాల ప్రజలకు ఉద్యోగ, విద్యావకాశాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించడం ప్రస్తుతం చర్చోపచర్చలకు తెర లేపింది. దీనికి సంబంధించిన బిల్లును మంగళవారమే పార్లమెంట్‌లోని లోక్‌సభ ఆమోదించగా, బుధవారం రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించిన తరువాత కూడా వెంటనే అమలులోకి రాకపోవచ్చు. దీన్ని సవాల్ చేస్తూ ఎవరో ఒకరు కోర్టుకు వెళ్లవచ్చు, న్యాయ ప్రక్రియ ముగిసి అమలులోకి రావడానికి కొన్ని ఏళ్లే పట్టవచ్చు. అయినప్పటికీ ఆర్థికంగా వెనకబడిన అగ్ర వర్ణాల వారికి ఇది ప్రయోజనకరమేనా? అయితే ఎంత మేరకు? అసలు అగ్ర వర్ణాల వారు ఎవరు? బ్రాహ్మణులు, రెడ్లు, వైశ్యులే కాకుండా కులాల నిచ్చెనపై మధ్యలో ఉండే పటేళ్లు, జాట్లు, మరాఠాలు, కాపులు, కమ్మలు అందరు అగ్ర వర్ణాల కిందకే వస్తారు. జనరల్ కేటగరీ కింద పోటీ ఎక్కువై తమకు రిజర్వేషన్లు కావాలని ఇంత కాలం డిమాండ్ చేస్తూ వస్తున్న వర్గాల ప్రజలు కూడా వీరే. ముఖ్యంగా పటేళ్లు, జాట్లు, మరాఠాలు గత రెండు, మూడేళ్లుగా 20 శాతం రిజర్వేషన్ల కోసం ఆందోళన చేస్తున్నారు. ఇప్పుడు వీరందరికి కలిపి కేవలం పది శాతం రిజర్వేషన్లు అంటే అది ఏ మేరకు సరిపోతుందన్నది ప్రధాన ప్రశ్న. ఈ వర్గాల ప్రజల్లో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వారు ఎవరూ లేని కారణంగా రేపు ఉద్యోగ, విద్యావకాశాల్లో పది శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చినా జనరల్ కేటగరీకి, ఈ పది శాతం కోటా కేటగరీకి పోటీలో పెద్ద తేడా ఉండకపోవచ్చు. అప్పుడు ఈ వర్గాల మధ్య చిచ్చు రేగుతుంది. మొత్తం జనాభాలో తమ జనాభా నిష్పత్తి ప్రకారం పది నుంచి 30 శాతం వరకు రిజర్వేషన్లు కావాలంటూ పటేళ్లు, జాట్‌లు, మరఠాలు, బ్రాహ్మణులు, రెడ్లు వేర్వేరుగా ఆందోళనలు నిర్వహించవచ్చు. అది సామాజిక అశాంతి పరిస్థితులకు దారి తీయవచ్చు. మరో పక్క ఈ అగ్ర వర్ణాల పది శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎస్సీ,ఎస్టీలు, ఓబీసీలు మరింత సంఘటితం కావచ్చు. అగ్ర వర్ణాల పెత్తందారి విధానానికి వ్యతిరేకంగానే ఈ వర్గాల వారు రిజర్వేషన్ల కోసం పోరాటాలు జరిపారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీలకు 22.5 రిజర్వేషన్లు, మండల కమిషన్ ద్వారా ఓబీసీలకు 27 రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయి. ఇప్పుడు అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు కల్పించడం అంటే వారికి పెత్తనాన్ని తిరిగి అప్పగించడంగానే వారు భావించే అవకాశం ఉంది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో అగ్ర వర్ణాల వారు పార్టీకి దూరం అవడం వల్లే పార్టీ ప్రభుత్వాలు కూలిపోయాయని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోడీ భావన. దూరమవుతున్న ఈ వర్గాలను దగ్గర చేసుకోవడం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం అనూహ్యంగా ఈ పది శాతం కోటాను తీసుకువచ్చింది. వోట్ల కోసం రిజర్వేషన్ల నాటకాలు దేశానికి ఇదే కొత్త కాదు. 2014 సార్వత్రిక ఎన్నికలకు





కొన్ని నెలల ముందు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ జాట్లకు రిజర్వేషన్లు ప్రకటించారు. దాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసిన పెద్ద నోట్ల చలామణీ రద్దులా ఈ పది శాతం రిజర్వేషన్లు కూడా బూమరాంగ్ అయ్యే ప్రమాదం ఉంది.

బిల్లును మేము తప్పు పట్టడం లేదు కానీ..: కాంగ్రెస్

ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్ల బిల్లుపై రాజ్యసభలో వాడిగా వేడిగా చర్చ జరిగింది. ఈ బిల్లును తాము తప్పు పట్టడం లేదని, కానీ హఠాత్తుగా ఎందుకు తెచ్చారన్నదే తమకు అర్థం కాని విషయమని రాజ్యసభలో కాంగ్రెస్ పక్ష నేత ఆనంద్ శర్మ అన్నారు. మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీకి గుణపాఠం నేర్పాయని ఆయన అంటూ, కొద్ది నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో బిల్లును ఎందుకు హడావిడిగా తీసుకువచ్చారని ప్రశ్నించారు. సాంఘిక, రాజకీయ సమాన అవకాశాలు కల్పించాలని ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పారని, స్వతంత్ర భారతంలో ప్రజలందరికీ భద్రత ఉండాలన్నారని ఈ సందర్భంగా ఆనంద్ శర్మ గుర్తు చేసుకున్నారు. 'అచ్చే దిన్ అచ్చే దిన్ అన్నారు... ఆ అచ్చే దిన్ ఎప్పుడు వస్తుందో దేశమంతా ఎదురుచూస్తోంది' అని వ్యాఖ్యానించారు. వారి వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా? 'రూ. 8 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి రిజర్వేషన్లను వర్తింపజేస్తామంటున్నారు. మరి వార్షికాదాయం రూ. 8 లక్షలు లోపు ఉన్నవారి గణాంకాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా?' అని ఆనంద్ శర్మ అన్నారు. మోడీ హయాంలో దేశంలో మిలియన్ల ఉద్యోగాలకు కోత పడిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు ఏటికేడు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద నోట్ల చలామణీ రద్దు తరువాత ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ ఉద్యోగాల్లో భారీగా కోత పడిందన్నారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాజ్యాంగపరంగా ఇబ్బందులు వస్తాయని చెప్పారు.

ఉపాధి కల్పన లేకుండా రిజర్వేషన్లతో ప్రయోజనమేమిటి? 'ప్రస్తుతం రిజర్వేషన్ల అమలు ఎలా ఉంది.. ఆ ఫలాలు ఎలా అందుతున్నాయనే అంశంపై చర్చించాలి' అని ఆయన న్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ గాడిలో లేదని, ఉద్యోగాల కల్పన లేదని విమర్శించారు. ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన లేకుండా రిజర్వేషన్లతో ప్రయోజనం ఏమిటని ఆనంద్ శర్మ ప్రశ్నించారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరగాలన్నారు. ఒక రోజు ఆ సభలో, ఒక రోజు ఈ సభలో బిల్లు ఆమోదంతో ప్రయోజనం లేదని ఆయన అన్నారు. మూడేళ్ల క్రితమే బిల్లు తేవాల్సింది

రాజ్యసభలో ఎస్పీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్

దేశంలో ఉద్యోగాల కల్పనే లేనప్పుడు రిజర్వేషన్లు ఇచ్చి ప్రయోజనమేమిటని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ అన్నారు. అగ్ర వర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ల బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, 'దేశంలో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాల సంఖ్య పెరుగుతోంది. ఈబీసీ రిజర్వేషన్లపైనా చాలా మంది సుప్రీం కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లనే సక్రమంగా అమలు చేయడం లేదు. ఏ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చూసినా సామాజిక సమతూకం లేదు. రెండు, మూడు శాతం జనాభా ఉన్న వర్గాల వారికే ఉన్నత పదవులు దక్కుతున్నాయి. పెద్ద నోట్ల చలామణీ రద్దు వల్ల పరిశ్రమల్లో భారీ సంఖ్యలో ఉద్యోగాల కోత పడింది. పట్టణ ప్రాంతాల్లో భారీ సంఖ్యలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేది విషయం కానే కాదు. ఎందుకంటే ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల కల్పనే లేదు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చదువు కోసం ముంబయి వెళ్లినప్పుడు ఆయనను కుర్చీలో కూడా కూర్చోనివ్వలేదు. ఒక శూద్రుడు కుర్చీలో ఎలా కూర్చుంటాడని ఆనాడు ఆయనను అవమానించారు. అంతకుముందు, ఆ తరువాత కూడా అణగారిన వర్గాలు ఎంతో వివక్షను ఎదుర్కొన్నాయి. కేంద్రంలో ఉన్నది ఏ ఒక్కరి ప్రభుత్వమో కాదు. ఇది దేశం మొత్తానికి ప్రభుత్వమని గుర్తించాలి. ఈ బిల్లు లక్ష్యం నిజంగా పేదల కోసం తెచ్చింది కాదు. కేవలం 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చారు. ఈబీసీలకు న్యాయం చేయాలనుకుంటే మూడేళ్ల క్రితమే బిల్లు తేవాల్సింది. ఈ బిల్లును ఎవరి కోసం తెస్తున్నామని చెబుతున్నారో నిజంగా ఆ వర్గాలకు న్యాయం జరగదు' అని రామ్ గోపాల్ యాదవ్ అన్నారు.

మంచం పట్టిన భార్యను బతికించుకునేందుకు

75 ఏళ్ల భర్త తపన

కోలకతా : కేన్సర్ బారిన పడిన భార్యను బతికించుకునేందుకు ఓ భర్త పడుతున్న తపన చూసిన వారితో కన్నీళ్లు పెట్టిస్తోంది. 75 ఏళ్ల వయసులో వృద్ధాప్యాన్ని సైతం లెక్క చేయకుండా వయొలిన్ వాయిస్తూ దేశవ్యాప్తంగా తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్నాడు. కోలకతాకు చెందిన స్వపన్ సేఠ్ భార్య పూర్ణిమ 2002లో గర్భాశయ కేన్సర్ బారిన పడింది. భార్యను ఎలాగైనా రక్షించుకోవాలని స్వపన్ భావించాడు. అయితే, ఆమెకు ఖరీదైన కేన్సర్ వైద్యం అందించే స్తోమత ఆయనకు లేదు. కానీ, భార్యను రక్షించుకోవాలన్న తపన ఉంది. దీంతో, ఆయనకు తాను వయోలనిస్ట్‌నన్న విషయం గుర్తు వచ్చింది. ఆ మరుక్షణం నుంచి వయొలిన్ పట్టుకుని బయటకు వచ్చాడు. వయొలిన్ వాయిస్తూ దేశవ్యాప్తంగా తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్నాడు. భార్యను బతికించుకోవడానికి ఆయన పడుతున్న తపన గురించి తెలిసి అందరి హృదయాలు ద్రవించిపోతున్నాయి.

భారతి సంతతి పోలీసుపై ట్రంప్ ప్రశంసలు



వాషింగ్టన్ : ఇటీవల అమెరికాలోని కాలిఫోర్నియాలో దుండగుల కాల్పులకు బలైన భారత సంతతి పోలీసు అధికారి రొనిల్ సింగ్ (33)పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయన అమెరికా నేషనల్ హీరో అని పొగిడారు. ఓ అక్రమ వలసదారుడి చేతిలో విధులు నిర్వర్తిస్తున్న యువ అధికారి ప్రాణాలు కోల్పోయిన రోజున అమెరికా గుండె పగిలినంత బాధ పడిందని ట్రంప్ వెల్లడించారు. న్యూమన్ పోలీస్ విభాగానికి చెందిన రోనిల్ సింగ్ డిసెంబర్ 26న ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన విధులు నిర్వర్తిస్తుండగా అక్రమ వలదారుడు తుపాకీతో కాల్చి చంపేసి పారిపోయాడు. కాలిఫోర్నియా పోలీసులు తరువాత నిందితుడిని అరెస్ట్ చేశారు. రొనిల్ మరణంపై ట్రంప్ సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన అధికారి కుటుంబ సభ్యులను, ఆయన తోటి ఉద్యోగులను ట్రంప్ ఇటీవల కలసి మాట్లాడారు. వలసదారులు అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించడం వల్లే ఇలాంటి దారుణం జరిగిందని ట్రంప్ ఆరోపించారు. ఇక్కడ ఉండడానికి కూడా హక్కు లేని ఓ వ్యక్తి అమెరికా యువ అధికారి ప్రాణాలను తీశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా సరిహద్దులు దాటి వచ్చిన వారి వల్ల ఎంతో అమూల్యమైన మన పౌరుల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. అమెరికాలో పలు చోట్ల ఇలాంటి అక్రమ వలసదారుల వల్ల ఎన్నో నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందుకే మెక్సికోతో సరిహద్దుల్లో భద్రత కల్పించేందుకు గోడ నిర్మించాలని తాను పట్టుబట్టుతున్నట్లు ట్రంప్ చెప్పుకొచ్చారు. డెమోక్రాట్లు గోడ నిర్మాణానికి నిధులు కేటాయించనీయకపోవడం వల్లే అమెరికా షట్‌డౌన్ ఇంకా కొనసాగుతోందని అన్నారు. అయితే, గోడ నిర్మాణం జరిగితేనే అక్రమ వలసలకు అడ్డుకట్ట పడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు.

బీజేపీని పాతిపెడతాం

శివసేన సీనియర్ నేత రామ్‌దాస్

ముంబయి : తమతో పొత్తు పెట్టుకోకపోతే శివసేన పార్టీని అంతు లేకుండా చేస్తామని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా శివసేన సీనియర్ నేత రామ్‌దాస్ మాట్లాడుతూ, బీజేపీని పాతి పెడతామని అన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మోడీ హవా తీవ్రంగా ఉన్నప్పటికీ 288 అసెంబ్లీ స్థానాలకు గాను 63 స్థానాలను తాము గెలుచుకున్నామననే విషయాన్ని మరచిపోవద్దని సూచించారు. ఐదు రాష్ట్రాల్లో ఇప్పటికే బీజేపీ దారుణంగా ఓటమిపాలైందని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రకు వచ్చి మమ్మల్ని హెచ్చరిస్తే బీజేపీని పాతిపెడతామని హెచ్చరించారు. జనరల్ కేటగరీలో 10 శాతం రిజర్వేషన్ల బిల్లు గురించి రామ్‌దాస్ మాట్లాడుతూ, ఇప్పటికే మరాఠాలు, దంగర్లు, ముస్లింలకు కోటా ఉందని చెప్పారు. వీరికి మరింత రిజర్వేషన్‌ను ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కోసమే ఈ నిర్ణయాన్ని తీసుకున్నారా అని ఆయన అడిగారు.

సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ భవితవ్యంపై కమిటీ సమావేశం

న్యూఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) డైరెక్టర్ అలోక్ వర్మ భవితవ్యంపై నిర్ణయం తీసుకునేందుకు హై పవర్డ్ కమిటీ సమావేశం కానున్నది. కేంద్ర ప్రభుత్వం వర్మను సెలవుపై పంపుతూ ఇచ్చిన ఆదేశాలను సుప్రీం కోర్టు మంగళవారం రద్దు చేసి, ఆయనను సీబీఐ డైరెక్టర్‌గా పునర్నియమించిన సంగతి తెలిసిందే. ప్రధాని, భారత ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్ష నేత సభ్యులుగా కల హై పవర్డ్ కమిటీ వర్మ భవితవ్యంపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. వర్మ ప్రధాన విధానపరమైన నిర్ణయాలేవీ తీసుకోకూడదని కూడా తెలిపింది. ఈ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే పాల్గొనవలసి ఉంది. అదేవిధంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ తనకు బదులుగా జస్టిస్ ఏ కే సిక్రిని నియమించారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం లోక్‌సభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను సంప్రదించినట్లు తెలుస్తోంది. అయితే, ఖర్గే ఈ సమావేశాన్ని ఈ నెల 11కు వాయిదా వేయాలని కోరినట్లు సమాచారం. సుప్రీం కోర్టు ఆదేశాలను అధ్యయనం చేసేందుకు సమయం అవసరమని ఖర్గే చెప్పినట్లు తెలుస్తోంది.

ఇది చాలా డేంజరస్



న్యూఢిల్లీ : అగ్ర వర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించే అంశంలో కుట్ర ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తొలుత ఆహ్వానించింది. అయితే, ఇందులో పెద్ద కుట్ర ఉందని కేజ్రీవాల్ బుధవారం ట్వీట్ చేశారు. ప్రభుత్వం కేవలం జనరల్ కేటగరీలోని పేదలకు ఉద్యోగాలు, చదువులో రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతోనే ఈ కోటా ప్రతిపాదించలేదని, కుల ఆధారిత రిజర్వేషన్లకు అంతం పలికేందుకు వేసిన పెద్ద ప్రణాళికలో ఇదీ భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. 'నేను చాలా మందితో మాట్లాడాను. అందులో ఎక్కువ మంది ఇది భారతీయ జనతా పార్టీ వ్యూహం అని భావిస్తున్నారు (కుల ఆధారిత రిజర్వేషన్లు అంతం చేసేందుకు). ఇది చాలా డేంజరస్' అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నానని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాను ఈ కోటా విషయంపై కొందరు ఆరెస్సెస్ నేతలతో మాట్లాడానని చెబుతూ, ఇది కుల ఆధారిత రిజర్వేషన్‌ను నిలిపేసేందుకు తొలి అడుగు అని మేవానీ ఆరోపించారు. కాగా, కేజ్రీవాల్ చేసిన ట్వీట్లపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు సహా కుల ఆధారిత కోటాలతో లాభం పొందుతున్న చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తూ కామెంట్లు చేశారు. జనరల్ కేటగరీలో పేదలకు పది శాతం కోటా కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును మంగళవారం లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే.

ఇండియన్ కాన్సులేట్ వద్ద అనుమానిత వస్తువుల కలకలం

న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాలోని భారత కాన్సులేట్ వద్ద బుధవారం ఉదయం అనుమానిత వస్తువులు కనబడడంతో కలకలం రేగింది. వాటిని పేలుడు పదార్థాలుగా భావిస్తున్నారు. బాంబు నిర్వీర్య దళం, ఫైర్ ఇంజన్లు, ఎమర్జెన్సీ వాహనాలు ఆ కార్యాలయం వద్దకు చేరుకున్నాయి. సిబ్బందిని కార్యాలయం నుంచి ఖాళీ చేయించారు. ఇండియాతో పాటు పాకిస్తాన్, న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, గ్రీస్, స్పెయిన్, సెచెల్లెస్, స్విట్జర్లాండ్, క్రొయేషియా, ఈజిప్ట్, యూకే, యూఎస్ఏ కాన్సులేట్‌ల వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొందని ఓ స్థానిక చానెల్ తెలియజేసింది. అక్కడ కూడా అనుమానిత ప్యాకేజీలు బయటపడడంతో భయాందోళనలు మొదయ్యాయని వెల్లడించింది. అయితే, ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగలేదని తెలిపింది.

బీజేపీలో చేరిన తృణమూల్ ఎంపీ



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ భారతీయ జనతా పార్టీ శిబిరంలో జోష్ నెలకొంది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌమిత్ర ఖాన్ బుధవారం బీజేపీలో చేరారు. గతంలో బెంగాల్ ఎమ్మెల్యేగానూ వ్యవహరించిన ఖాన్ ప్రస్తుతం విష్ణుపూర్ నుంచీ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీజేపీ చీఫ్ అమిత్ షాతో భేటీ అనంతరం ఆయన బీజేపీలో చేరారు. ఖాన్ బీజేపీలో అధికారికంగా చేరే కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, బెంగాల్ బీజేపీ నేత ముకుల్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఖాన్ రాక బెంగాల్‌లో పార్టీ పటిష్ఠతకు ఉపకరిస్తుందని కమలనాథులు ఆశాభావం వ్యక్తం చేశారు.

పాక్ రహస్య గూఢచారి అరెస్టు

న్యూఢిల్లీ : పాకిస్తాన్‌కు చెందిన రహస్య గూఢాచారిగా భావిస్తున్న నిర్మల్ రాయ్ అనే వ్యక్తిని భారత సైన్యం అదుపులోకి తీసుకుంది. వాస్తవాధీన రేఖ సమీపంలో గల అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఓ గ్రామంలో మిలిటరీ ఇంటలెజిన్స్ అధికారులు అతడిని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి మొబైల్ ఫోన్, ఇతర గాడ్జెట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, అసోం నివాసి అయిన నిర్మల్ రాయ్ దినసరి కూలీగా పని చేస్తున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన ఓ ఐఎస్ఐ అధికారితో అతడు తరచుగా మాట్లాడినట్లుగా ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్మీకి సంబంధించిన పలు రహస్య పత్రాలు, ఆర్మీ ఉపయోగించే బ్రిడ్జి వివరాలు, ఆర్మీ ప్రొఫైల్స్, ఆయుధ ప్రొఫైల్స్, కిబితు (అసోం)లోని భారత ఫిరంగి దళం గురించిన సున్నితమైన సమాచారాన్ని దుబాయిలో నివసించే పాకిస్తాన్ సీక్రెట్ ఏజెంట్‌తో పాటుగా ఓ ఇండోనేషియన్ మహిళకు కూడా చేరవేసినట్లు సమాచారం. కాగా ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

అలోక్ నాథ్‌కు ముందస్తు బెయిల్



ముంబయి : సినిమాల్లో, టీవీ షోలలో సంస్కారవంతుడైన నటుడిగా పేరు తెచ్చుకున్న నటుడు అలోక్ నాథ్ తనపై అత్యాచారం చేశాడని 'మీటూ ఉద్యమం'లో భాగంగా రచయిత, నిర్మాత వింటా నందా సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అలోక్ ఈ ఆరోపణలను ఖండించడమే కాక వింటా నందాపై పరువు నష్టం దావా కూడా వేశారు. అయితే, వింటా ఫిర్యాదు మేరకు ముంబయి పోలీసులు అలోక్‌పై కేసు నమోదు చేశారు. కేసును విచారించిన ముంబయి సెషన్స్ కోర్టు అలోక్‌కుశనివారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

కోర్టు ఏమన్నదంటే...

తనపై అఘాయిత్యం జరిగినప్పుడు స్వీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే వింటా నందా నాడు నోరు మెదపలేదని కోర్టు వ్యాఖ్యానించింది. అలోక్‌ను ఈ కేసులో తప్పుగా ఇరికించారనే వాదనలను కొట్టిపారేయలేమని చెప్పింది. 19 ఏళ్ల క్రితం తనపై అత్యాచారం జరిగిందనీ, అప్పుడు అలోక్ పెద్ద నటుడు అయినందున భయపడి నోరు మెదపలేదనే నందా ఆరోపణల్లో పస లేదని కోర్టు తేల్చింది. 'ఆమె చెప్పిన కథ నమ్మశక్యంగా లేదు. అలోక్‌ను నిందితుడిగా పేర్కొనడానికి వింటా దగ్గర సరైన ఆధారాలు లేవనిపిస్తోంది. సంఘటన వివరాలన్నీ చెబుతున్న బాధితురాలు దాడి జరిగిన తేదీ లేదా సంవత్సరం మాత్రం చెప్పడం లేదు. అత్యాచారం జరిగింది తన ఇంటిలోనే అని నందా చెబుతోంది. అటువంటప్పుడు ఘటనకు సంబంధించిన ఆధారాలు నాశనమయ్యే వీలే లేదు' అని కోర్టు అభిప్రాయపడింది. నందా ఇంటి వైపు అలోక్ వెళ్లవద్దనీ, ఈ కేసుతో సంబంధమున్న వారిని బెదరించడం, లంచాలు ఇవ్వడం వంటివి చేయవద్దని కోర్టు ఆంక్షలు విధించింది.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలిస్తే రూ. 100 కోట్లు, మంత్రి పదవి ఇస్తామని బీజేపీ ఆఫర్ ఇచ్చింది

- దిగ్విజయ్ సింగ్ సంచలన ఆరోపణలు
- మా నేత బాజీనాథ్ కుష్వాహాను ప్రలోభపెట్టారు
- ఇద్దరు బీజేపీ మాజీ మంత్రులు ఇందులో పాల్గొన్నారు
- దిగ్విజయ్ ఆరోపణలను ఖండించిన కమలనాథులు



భోపాల్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. మధ్య ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలిస్తే రూ. 100 కోట్లు, మంత్రి పదవి ఇస్తామంటూ బీజేపీ తమ పార్టీ నేతను ప్రలోభపెట్టిందని విమర్శించారు. సంబల్‌గఢ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత బాజీనాథ్ కుష్వాహాను బీజేపీకి చెందిన నారాయణ్ త్రిపాఠి ఇటీవల కలుసుకున్నారని దిగ్విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ఓ దాబా హోటల్‌కు వెళ్లారన్నారు. అక్కడ బీజేపీ నేతలు, మాజీ మంత్రులైన నరోత్తమ్ మిశ్రా, విశ్వాస్ సారంగ్ బాజీనాథ్‌తో కుష్వాహాతో భేటీ అయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధ్య ప్రదేశ్‌లో కమల్ నాథ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు సాయం చేయాలని వారంతా కుష్వాహాను కోరారని దిగ్విజయ్ ఆరోపించారు. ప్రభుత్వాన్ని కూలిస్తే రూ. 100 కోట్లు ఇస్తామనీ, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మంత్రి పదవి సైతం కట్టబెడతామని ఆఫర్ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అయితే, ఈ ఆఫర్‌ను కాంగ్రెస్ నేత కుష్వాహా తిరస్కరించారని దిగ్విజయ్ తెలిపారు. కాగా, ఈ ఆరోపణలను మధ్య ప్రదేశ్ బీజేపీ నేతలు ఖండించారు. ఇలా అబద్ధాలను ప్రచారం చేస్తారు కాబట్టే దిగ్విజయ్‌ను గాసిప్ మాంగర్ అని అంటారని విమర్శించారు. ఈ విషయంలో ఆధారాలు ఉంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన మధ్య ప్రదేశ్ అసెంబ్లీలోని మొత్తం 230 స్థానాలకు గానూ కాంగ్రెస్ పార్టీ 114 సీట్లు సాధించి సాధారణ ఆధిక్యానికి రెండు స్థానాల దూరంలో నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఎస్పీ, ఎస్పీ మద్దతుతో కమల్‌నాథ్ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో 15 సంవత్సరాల బీజేపీ పాలనకు మధ్య ప్రదేశ్‌లో తెరపడింది.

పుజారా బ్యాటింగ్ అందరికీ మార్గదర్శకత్వం

ముంబయి : భారత నయావాల్ చెతేశ్వర్ పుజారా బ్యాటింగ్ చూసి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చని పంజాబ్ యువ కెరటం, అండర్-19 ఆటగాడు శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో అతడి ప్రదర్శన అద్భుతమని ప్రశంసించాడు. ఈ సిరీస్‌లో పుజారా 1,238 బంతులు ఎదుర్కొని 521 పరుగులు సాధించాడు. సిడ్నీ టెస్టులో త్రుటిలో ద్విశతకం చేజార్చుకున్నాడు. బంతిని చూసి రోజంతా ఆడగలిగే బ్యాట్స్‌మెన్ కొందరే ఉంటారు. ఆస్ట్రేలియా పర్యటనలో పుజారా 1200 బంతులకు పైగా ఎదుర్కొన్నాడు. ఇదో అద్భుతం. ఒక సిరీస్‌లో 500 పరుగులు చేయడం సులభమే. చాలా ఎక్కువ బంతులు ఆడి ఆయన యువతరానికి ఒక ఆదర్శంగా నిలిచాడు. పుజారా ఓపిక, బ్యాటింగ్ చూసి ఎంతో నేర్చుకోవచ్చు. ఆస్ట్రేలియాకు ప్రపంచ స్థాయి బౌలింగ్ దళం ఉంటుంది. అక్కడి కఠిన పిచ్‌లపై వారిని ఎదుర్కొంటూ పరుగులు చేయడం చాలా కష్టం. ఈ రోజులు ఆటగాళ్లంతా త్వరగా పరుగులు చేయడంపైనే దృష్టి సారిస్తున్నారు అని గిల్ అన్నాడు. అండర్-19 ప్రపంచకప్‌లో అద్భుత శతకం సాధించిన శుభ్‌మన్ గిల్ రంజీల్లోనూ సత్తా చాటుతున్నాడు. ఐదు మ్యాచుల్లోనే దాదావు 80 సగటుతో 720 పరుగులు సాధించాడు.



వన్డే ర్యాంకింగ్స్‌లో...

బుమ్రా, కోహ్లి టాప్



దుబాయ్ : ఐసీసీ వన్డే ర్యాంకుల్లో టీమిండియా సారథి విరాట్ కోహ్లి, పేసర్ జస్ప్రీత్ బుమ్రా తమ విభాగాల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. జట్టు ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో భారత్ వరుసగా ఎనిమిది మ్యాచ్‌లు గెలిస్తే 125 పాయింట్లతో ఇంగ్లాండ్‌కు చేరువలో నిలుస్తుంది.. ప్రస్తుతం అగ్రస్థానంలో ఉన్న ఇంగ్లాండ్ ఖాతాలో 126 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆసీస్‌పై 2-1తో టెస్టు సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా ఆ జట్టుతో మూడు వన్డేలు, న్యూజిలాండ్‌లో ఐదు వన్డేలు ఆడనుంది. వరుసగా అన్ని మ్యాచ్‌లు గెలిస్తే 125 పాయింట్లు లభిస్తాయి. మరోవైపు నాలుగో స్థానంలోని దక్షిణాఫ్రికాను దాటేయాలంటే మాత్రం పాక్ 5-0తో సిరీస్ గెలవాల్సిందే. బ్యాటింగ్ జాబితాలో కోహ్లి, రోహిత్ శర్మ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో ఉండగా కుల్‌దీప్ యాదవ్ మూడో ర్యాంకులో నిలిచాడు. శ్రీలంకపై 3-0తో అద్భుత విజయం సాధించిన న్యూజిలాండ్ ఆటగాళ్ల ర్యాంకులు మారాయి. పరుగుల వరద పారిస్తున్న రాస్ టేలర్ మూడు, మార్టిన్ గప్టిల్ 14 స్థానాల్లో ఉన్నారు. కేన్ విలియమ్సన్ 11వ ర్యాంకుకు చేరుకున్నాడు.

పాండ్యా, రాహుల్‌కు బీసీసీఐ నోటీసులు

ఎవరినైనా బాధపెడితే క్షమించండి : హార్దిక్



హిందీ పాపులర్ టీవీ షో కాఫీ విత్ కరణ్‌లో మహిళలపట్ల అనుచితంగా మాట్లాడిన ఇండియన్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా క్షమాపణలు చెప్పాడు. గాయం కారణంగా జట్టుకు దూరమైన ఈ ఆల్‌రౌండర్ కొన్ని వారాల క్రితం కాఫి విత్ కరణ్ లో మహిళల పట్ల అగౌరవంగా కామెంట్ చేశాడు. షోలో నేను మాట్లాడిన మాటలు ఎవరినైనా కించపరి చేవిగా ఉంటే క్షమించండి. ఆ షో తీరుకు భిన్నంగా వ్యవహరించాను. అయితే, ఉద్దేశపూర్వకంగా ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అలా మాట్లాడలేదు అని మంగళవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు.

టీవీ షోలో హార్దిక్ ఏమన్నాడంటే..

కొన్ని వారాల క్రితం కాఫీ విత్ కరణ్‌లో పాండ్యా.. మా అమ్మానాన్నలతో ప్రతి విషయం షేర్ చేసుకుంటాను. సెక్స్‌కి సంబంధించిన విషయాలు కూడా చెప్పేస్తా. అమ్మాయిలతో గడిపిన క్షణాలను సైతం వారి దగ్గర దాచను. నా వర్జినిటీ కోల్పోయిన సందర్భం కూడా వారికి చెప్పా అని చెప్పుకొచ్చాడు పాండ్యా. అంతేకాకుండా మహిళలను ఉద్దేశించి ఏకవచనంతో.. ఇది..అది.. హేళనగా మాట్లాడాడు. దీంతో హార్దిక్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ టీవీ కార్యక్రమంలో హార్దిక్‌తో పాటు రాహుల్ కూడా పాల్గొన్నాడు.

24 గంటల్లో వివరణ ఇవ్వాలి..

మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన హార్దిక్ పాండ్యాకు, అతనితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ రాహుల్‌కు ఇండియన్ క్రికెట్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ బుధవారం షోకాజ్ నోటీసులు పంపింది. నోటీసులపై 24 గంటల్లో వివరణ ఇవ్వాలని తెలిపింది.

మధ్యప్రదేశ్ ఘోర పరాజయం

- హడలెత్తించిన ఆంధ్ర బౌలర్లు
- కేవలం 21 పరుగులకే ఆలౌట్



ఇండోర్ : ఆ జట్టు గెలవాలంటే 343 పరుగులు చేయాలి. కానీ మూడు వికెట్ల నష్టానికి 35 పరుగులు చేసి పీకల్లోతు కష్టాల్లో నిలిచింది. గెలుపు కోసం కాస్తయినా పోరాడదా అని అభిమానులు భావించారు. కానీ స్కోర్ బోర్డుపై మరో పరుగు చేర్చకుండానే మిగిలిన ఏడు వికెట్లు కోల్పోయి మధ్యప్రదేశ్ ఘోర అప్రతిష్టను మూటగట్టుకుంది. దీంతో 307 పరుగుల భారీ తేడాతో మధ్యప్రదేశ్ జట్టు ఓటమి మూటగట్టుకుంది. రంజీట్రోఫీలో భాగంగా మధ్యప్రదేశ్ బ్యాట్స్‌మెన్‌ను ఆంధ్ర బౌలర్లు హడలెత్తించారు. ఆంధ్ర బౌలర్ల ధాటికి ఏకంగా ఏడుగురు బ్యాట్స్‌మెన్ పరుగులేమి చేయకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఇక రంజీ మ్యాచ్‌ల్లో అత్యల్ప స్కోర్ నమోదు కావడం ఇదే మొదటి సారి కాదు. 2010-11 రంజీ సీజన్‌లో రాజస్తాన్ జట్టు హైదరాబాద్‌ను 21 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మధ్యప్రదేశ్ కూడా 91 పరుగుల స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. రెండో ఇన్నింగ్స్‌లో మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ కరణ్ షిండే(103 నాటౌట్) అద్భుత శతకంతో రాణించడంతో 301 పరుగులకు ఆంధ్ర జట్టు ఆలౌటైంది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన మధ్యప్రదేశ్ జట్టు ఏ క్రమంలోనూ కనీస పోరాటపటిమను ప్రదర్శించలేదు. రెండో ఇన్నింగ్స్‌లో ఆంధ్ర బౌలర్లలో కేవీ శశికాంత్(6/18), విజయ్‌కుమార్(3/17)లు రాణించారు.

పంత్.. ఇక పర్మనెంట్!





ముంబై : టీమిండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ టెస్టులకు వీడ్కోలు పలకగానే వృద్ధిమాన్ సాహా జట్టుకు ఎంపికయ్యాడు. చక్కని కీపింగ్, బ్యాటింగ్‌తో అలరించాడు. అడపా దడపా అర్ధశతకాలు సాధించాడు. కొన్ని కీలక సమయాల్లో అండగా ఉన్నాడు. అతడు గాయపడటంతో యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ జట్టులోకి వచ్చాడు. దినేశ్ కార్తీక్, పార్థివ్ పటేల్‌కు పెద్దగా అవకాశాలు రాలేదు. అందివచ్చిన అవకాశాన్ని పంత్ రెండు చేతులా ఒడిసిపట్టాడు. ఇంగ్లాండ్‌లో శతకం బాదేశాడు. వెస్టిండీస్‌పై రెండు సార్లు 92 స్కోర్ల వద్ద ఔటయ్యాడు. తాజాగా ఆస్ట్రేలియాలో చక్కగా రాణించాడు. సిడ్నీ టెస్టులో ఏకంగా 150 పైచిలుకు పరుగులతో అజేయంగా నిలిచాడు. శస్త్రచికిత్స తర్వాత సాహా కోలుకుంటే అతడి పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. దాదావు అతడి తలుపులు మూసుకుపోయినట్టే అని మాజీ సారథి అనిల్ కుంబ్లే అభిప్రాయపడుతున్నాడు. సాహాది దురదృష్టం. భారత్ విదేశాల్లో పర్యటిస్తున్న సమయంలో గాయపడ్డాడు. అలాంటప్పుడు గాయపడడం మంచిది కాదు. అతడు ఒక్క ఫార్మాటే ఆడతాడు. మంచి కీపర్. ప్రపంచంలోనే అత్యుత్తమం. బ్యాటింగ్‌లోనూ రాణించాడు. అయితే పంత్ తన అవకాశాన్ని రెండు చేతులా అందివుచ్చుకున్నాడు. కీపింగ్‌తోనే కాదు పరుగుల వరద పారించాడు. అతడి కీపింగ్ ఇంకా మెరుగుపడాలన్నది నిజమే. అతనింకా యువకుడు. మెరుగయ్యేందుకు ఎన్నో అవకాశాలున్నాయి. అతడి బ్యాటింగ్ మాత్రం చాలా బాగుంది. సాహా తిరిగి జట్టులోకి రావడం చాలా కష్టం. జట్టులో అతడు భాగమైనా పంత్ ముందుంటాడు అని కుంబ్లే విశ్లేషించాడు.

నా బిడ్డను ఆడిస్తావా పంత్..? : రోహిత్

టీమిండియా యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఫుల్ డిమాండ్ పెరిగింది. ఆస్ట్రేలియా పర్యటనలో తనదైన స్లెడ్జింగ్.. బ్యాటింగ్‌తో సిరీస్ ఆసాంతం వార్తల్లో నిలిచిన ఈ యువ క్రికెటర్.. బెస్ట్ బేబీసిట్టర్‌గా ఆసీస్ కెప్టెన్ సతీమణి బొన్ని పైన్ చేత కితాబు అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల తండ్రైన టీమిండియా వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ.. సైతం తన కూతురుని ఆడించాలని పంత్‌ను కోరుతున్నాడు. గుడ్ మార్నింగ్ అనే పంత్ ట్వీట్‌కు బదులిస్తూ.. శుభోధయం బడ్డీ.. నీవు మంచి బేబీ సిట్టర్‌వని విన్నా. రితికాను సంతోషంగా ఉంచాలంటే నాకు ఓ బేబీ సిట్టర్ కావాలి అంటూ సరదాగా పేర్కొన్నాడు. ఇక రోహిత్ ఒక్కడే పంత్ సాయం కోరడం లేదు.. బొన్ని పైన్ సైతం మరోసారి పంత్ సాయం కోరింది. పంత్ నీవు ఫ్రీగా ఉంటే మరోసారి నాపిల్లలను ఆడించవా! అని పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో 21 ఏళ్ల ఈ యువ క్రికెటర్ 20 క్యాచ్‌లు, 350 పరుగులతో అద్భుతంగా రాణించాడు. వన్డే తుది జట్టులోకి ధోని రావడంతో భారత్‌కు తిరుగొచ్చిన పంత్.. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ వరకు జట్టుకు దూరంగా ఉండనున్నాడు. జనవరి 23 నుంచి భారత్ ఏ జట్టు తరవున బరిలోకి దిగనున్నాడు.

రాజ్యవర్ధన్ నయా ఛాలెంజ్

న్యూఢిల్లీ : గతంలో క్రీడాకారులు, బాలీవుడ్ తారలకు ఫిట్‌నెస్ చాలెంజ్ విసిరిన కేంద్ర క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ తాజాగా మరో సవాల్‌కు శ్రీకారం చుట్టారు. బుధవారం పుణేలో ఖేలో ఇండియా క్రీడాపోటీలను ప్రారంభించిన ఆయన 5 పేరుతో చేసిన కొత్త చాలెంజ్ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో ఆయన రెండు చేతులతోనూ టేబుల్ టెన్నిస్ ఆడుతూ కనిపించారు. చిన్నప్పుడు మనం హోమ్‌వర్క్ చేసుకోకుండా ఆడుకుంటూ ఉంటే అమ్మ మనల్ని వారించేది. వచ్చి హోమ్‌వర్క్ చేసుకోవాలని హెచ్చరించేది. అప్పుడు మనం ఇంకో ఐదు నిమిషాలే అని అనే ఉంటాం. ఈ అనుభవం దాదావు అందరికీ ఎదురయ్యే ఉంటుంది. ఇప్పుడు కూడా ప్రతి ఒక్కరూ ఐదు నిమిషాల పాటు క్రీడల గురించి ఆలోచించండి. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా మీకు కూడా ఇలాంటి అనుభవాలు ఉంటే పంచుకోండి అంటూ ఈ వీడియో సందేశాన్ని ఆయన వినిపించారు. ఈ చాలెంజ్ ప్రాముఖ్యాన్ని చెబుతూ భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లి, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, బాలీవుడ్ నటి దీపికా పదుకోన్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. క్రీడా అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషి పట్ల నెటిజన్లు ఫిదా అవుతూ.. ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా 'మోతేరా'



- మెల్‌బోర్న్ కంటే పెద్ద స్టేడియం నిర్మాణం
- త్వరలో అందుబాటులోకి రానుందన్న గుజరాత్ క్రికెట్ అసోసియేషన్

అహ్మదాబాద్ : గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సర్దార్ వల్లాభాయ్ పటేల్ స్టేడియం (మోటేరా స్టేడియం) త్వరలోనే అరుదైన ఘనత సాధించబోతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానంగా గుర్తింపు దక్కించుకోబోతోంది. అహ్మదాబాద్‌లోని మోటేరా ప్రాంతంలో ఉన్న ఈ స్టేడియం విస్తరణ పనులు చేపట్టారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పరిమల్ నథ్వాని ఇటీవల ట్వీట్ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం.. మెల్‌బోర్న్ కంటే పెద్దదైన మైదానాన్ని అహ్మదాబాద్‌లోని మోటేరాలో నిర్మిస్తున్నాం. గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ కలల ప్రాజెక్ట్ అయిన ఈ మైదానం పూర్తయితే యావత్ భారత్‌కు ఖ్యాతి తీసుకొస్తుంది అని పరిమల్ ట్వీట్ చేశారు. మోటేరా స్టేడియంను 1982లో నిర్మించారు. ఈ మైదానంలో 49వేల మంది కూర్చుని మ్యాచ్‌ను వీక్షించొచ్చు. 1983లో ఈ మైదానంలో తొలి టెస్టు మ్యాచ్ వెస్టిండిస్, ఆస్ట్రేలియా మధ్య జరిగింది. మాజీ క్రికెటర్ సునిల్ గావస్కర్ ఈ స్టేడియంలోనే టెస్టు క్రికెట్‌లో 10వేల పరుగుల మైలురాయిని అందుకున్నారు. అంతేగాక.. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ ఇదే మైదానంలో తన టెస్ట్ కెరీర్‌లో తొలి ద్విశతకాన్ని నమోదుచేశారు. 2011 డిసెంబరు వరకు ఈ మైదానంలో 23 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. అయితే ఆ తర్వాత స్టేడియంను మూసివేసి విస్తరణ పనులు చేపట్టారు. 2015లో మైదానాన్ని పూర్తిగా కూల్చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం 1,10,000 మంది కూర్చునేలా స్టేడియంను నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తోంది.



బుల్లి బుమ్రా బౌలింగ్ ప్రాక్టీస్



న్యూఢిల్లీ : జస్ప్రిత్ బూమ్రా పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. అంతర్జాతీయ టెస్ట్‌ల్లో అరంగేట్రం చేసిన తొలి ఏడాదే ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా పేరు గడించాడు. తన దైన రీతిలో స్టన్నింగ్ యార్కర్స్‌తో, విభిన్న శైలితో అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు బుమ్రా. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో 21 వికెట్లతో చెలరేగిన జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. దీంతో ఆసీస్‌లోనూ బుమ్రాకు తెగ క్రేజ్ ఏర్పడింది. బుమ్రాలో బౌలింగ్ చేయాలని అనుకరించే వారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతోంది. తాజాగా ఓ ఆసీస్ బుడ్డోడు అచ్చం బుమ్రాలా బౌలింగ్ వేసేందుకు ప్రయత్నిస్తున్న వీడియో నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. బుడ్డోడు బౌలింగ్ చేస్తున్న వీడియోను క్వీన్‌లాండ్స్‌కు చెందిన మైకెల్ కర్టిన్ ట్వీట్ చేశాడు. బుమ్రా.. మీరు సాధించిన టెస్టు సిరీస్ విజయంతో వచ్చిన సమస్య ఏంటంటే.. భవిష్యత్ తరం ఆసీస్ క్రికెటర్లకు స్ఫూర్తి కలిగించేంతఅంటూ కామెంట్ జత చేశాడు. పిల్లాడు చాలా క్యూట్‌గా ఉన్నాడు, నా అభినందనలు తెలపమంటూ బుమ్రా స్పందించడం విశేషం. ఇక ప్రపంచకప్ దృష్ట్యా బుమ్రాకు విశ్రాంతినివ్వాలని బీసీసీఐ భావిస్తున్న నేపథ్యంలో ఆసీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే.

ప్రజా సంకల్ప యాత్ర ముగింపు చిత్ర మాలిక







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.